
సెప్టెంబరు -2026
సంపుటి 22
సంచిక 12
ISSN 2582-2411

# దర్శనమ్®

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

₹ 51/-







శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థానం పీఠాధీశ్వరులు
పరమహంస పరివ్రాజకులు అనంతశ్రీవిభూషితులు
శ్రీమదభినవోద్దండ విద్యాశంకరభారతీస్వామివారి
దివ్యాశీస్సులతో....స్వామివారి చాతుర్మాస్యదీక్ష సందర్భాన

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

సభక్తికంగా నిర్వహిస్తున్న

శతావధాన విద్వన్మరాళ 'కళారత్న' శ్రీ ఆముదాల మురళి గారి సంచాలకత్వంలో

## అవధాన కళా కౌముది.. యువ విద్వన్మూర్తి
## శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల సాహిత్

# తొలి శతావధానం

శ్రీపరాభవనామ సంవత్సర
భాద్రపద శుద్ధ
సప్తమి,అష్టమి, నవమి
**18-09-2026**
**శుక్రవారం నుండి**
**20-09-2026**
**ఆదివారం వరకు**
ప్రతిరోజు ఉ 9గం.ల నుండి మ.1గం.ల వరకు
సా.3 గం.ల నుండి రాత్రి 7గం.ల వరకు



**వేదిక**
**శ్రీ జగద్గురు శంకరాచార్య**
**పుష్పగిరి మహాసంస్థానం**
**బేగంపేట,భాగ్యనగరం**

సాహితీ రసజ్ఞులందరికీ సాదరస్వాగతం

మరుమాముల వెంకటరమణశర్మ,సంపాదకులు,దర్శనమ్,9441015469

# శ్రీ షోడశ గణపతి స్తుతి



శ్రీకరం బాలసూర్యాభం కరస్థకదళీ ఫలం
వందే బాలగణాధీశం విద్యాబుద్ధి ప్రదాయకం 1

దంత పాశాంకుశ ధరం దివ్యాష్ట భుజ సంయుతం
వందే యువగణాధీశం చైతన్యాభ్యుదయ ప్రదం 2

శరచ్చంద్రప్రకాశం తం నివేదిత గుడాన్నకం
వందే భక్త గణాధీశం ప్రశాంతం శాంతిదాయకం 3

ధనుర్బాణ గదా శూలాద్యాయుధం శత్రుభీకరం
వందే వీరగణాధీశం తం షోడశ భుజాన్వితం 4

అరుణారుణవర్ణం తం కార్యశక్తి ప్రదాయకం
వందే శక్తిగణాధీశం పాశాంకుశధరం వరం 5

చతుర్ముఖం సితాకారం పుస్తమాలాది భూషితం
వందే ద్విజగణాధీశం జ్ఞాన విజ్ఞానదాయకం 6

స్వర్ణవర్ణం సుఖాసీనం కరస్థ తిల మోదకం
వందే సిద్ధిగణాధీశం సిద్ధిదం విజయప్రదం 7

నీలవర్ణం తంత్రరూపం నీలోత్పలధరం పరం
తముచ్ఛిష్ట గణాధీశం వందే వీణాకరం వరం 8

శంఖ చక్రాంకుశ సుమబాణాదీంశ్చ భుజాష్టకే
ధరం విఘ్నగణాధీశం వందే విఘ్నహరం వరం 9

రత్నకుంభం కల్పలతాం కరాభ్యాం ధరముజ్జ్వలం
వందే క్షిప్రగణాధీశం సద్యఃఫలవరప్రదం 10

పంచాస్యం దశహస్తం తం వరదాభయముద్రకం
వందే హేరంబగణపం సింహవాహనమంచితం 11

సిద్ధి బుద్ధ్యాఖ్య శక్తిభ్యాం సహితం శుభదర్శనం
లక్ష్మీగణపతిం వందే జ్ఞానైశ్వర్య ప్రదాయకం 12

త్రినేత్రమిందురేఖాఢ్యం దేవం దశభుజాన్వితం
మహాగణపతిం వందే పూర్ణరూపం శుభంకరం 13

సిందూర వర్ణం పరమం వాహనీకృత మూషికం
విజయాఖ్యం గణేశం తం వందే దేవం చతుర్భుజం 14

ఛాయాయాం కల్పవృక్షస్య నృత్యం కుర్వంతమంచితం
వందే నృత్యగణాధీశం నృత్య గాన కళాప్రదం 15

అష్టభుజం హేమవర్ణం పుండ్రేక్షు ధనుషం వరం
దివ్యమూర్ధ్వగణేశానం వందే వందారు చందనం 16

**ఫలశ్రుతిః**

శ్రీ షోడశగణేశానాం స్తుతిం నిత్యం పఠంతి యే
సులభం తే లభంతే హి విజయం చ శ్రియం ధియం.

**రచన: డా. జి.యం. రామశర్మ, శతావధాని**

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

**సెప్టెంబర్ 2026**

సంపుటి-22 విడిప్రతి: రూ. 51/- సంచిక - 12

ISSN 2582-2411 పేజీలు 68

**ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ**

స్ఫూర్తిప్రదాత
**కీ.శే. మరుమాముల రాజమౌళిశర్మ**

గౌరవ సంపాదకులు
**యాయవరం చంద్రశేఖరశర్మ, ఆర్.వి.వి. కృష్ణారావు**
**మరుమాముల దత్తాత్రేయశర్మ**

ప్రధాన సంపాదకులు
**మరుమాముల వెంకటరమణశర్మ**

ప్రచురణకర్త, సంపాదకులు
**మరుమాముల రుక్మిణి**

సంపాదక మండలి
**డా. పూర్ణప్రజ్ఞా భారతి, అష్టకాల రామ్మోహన్**
**ఆకెళ్ల విభీషణ శర్మ, బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**
**మరుమాముల రామచంద్రమూర్తి**
**ఆదరాసుపల్లి శశిధర్, ప్రసాదవర్మ కామఋషి**

ప్రత్యేక ప్రతినిధి
**పి.వి.ఎం. పవన్,** 81253 36958

ఉప సంపాదకులు
**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**

website: darshanam.net

**దర్శనమ్**

ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

**- : ప్రధాన కార్యాలయం : -**

ఇం.నెం. **29-105/4/1,** శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 9441015469

e-mail: darshanameditordesk@gmail.com

మార్కెటింగ్: రైజింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ, 9666680857

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శిన్యపేక్షితమ్ ॥
దర్శనాంతర్ముఖి స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభూస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

**- అష్టకాల నరసింహరామశర్మ**

'దర్శనం దర్శితం యేన దర్శితం సర్వదర్శనమ్
దర్శనం శర్మసంధాతృ దర్శనం దైవదర్శనమ్'

**- అయాచితం నటేశ్వరశర్మ**

## ఈ సంచికలో ...

వినాయక నవరాత్రి వైభవం... ... 7
- మరుమాముల రుక్మిణి

షోడశ గణపతుల విశిష్టత ... 13

భువన మోహనుడు.. భవమోచనుడు ... 15
- కె.బి. రాజేంద్రప్రసాద్

ఆర్ష సంస్కృతి దీప్తి.. ఋషిపంచమి ... 17

విద్వన్మూర్తుల సమాగమం.. విద్వద్ఘోష్ఠుల సమాహారం... 20
- అప్పాల శ్యామప్రణీత్ శర్మ

ప్లవంగ నామ సంవత్సర పండుగలు ... 25

మహాతపస్వి చంద్రశేఖర భారతి ... 28
- చెఱుకుపల్లి జమదగ్ని శర్మ

శ్రీమద్దేవీ భాగవతం - డా. వద్దిపర్తి పద్మాకర్ ... 30

మాధవీయ శంకర విజయం ... 32
- తాడేపల్లి పతంజలి

మహాభారత సారసంగ్రహం ... 36
- కీ.శే. డా. పుల్లెల శ్రీరామచంద్రుడు

తిరుమల చరితామృతం - కీ.శే. పివిఆర్‌కె ప్రసాద్ ... 38

రామాయణం రసరమ్యం ... 40
- వనం జ్వాలా నరసింహారావు

అపూర్వమైన కోదండ జలతరంగిణీ నినాదాలు ... 42
- ఆచార్య తాడేపల్లి పతంజలి

క్షయనామ సంవత్సరం... బార్హస్పత్యమానం ... 46
- డా. శంకరమంచి రామకృష్ణ శాస్త్రి

సనాతన ధర్మం... సాధికారిక గ్రంథం ... 48
- తాడేపల్లి పతంజలి

మహాత్మా అప్పాల విశ్వనాథశర్మ రచనా వైభవం ... 50

శృంగేరి శారదాపీఠ వైభవం ... 52

కంచిస్వామి దివ్యచరిత్ర 'గిని-అద్వైత గని' ... 54
- తూములూరి మోహన్ కుమార్

ఇందులోని వ్యాసాలు, అందులోని భావాలు రచయితలవే. దానికి, దర్శనమ్ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. - సంపాదకుడు

# ఆదాయం పైనే శ్రద్ధ.. కానరాని ధర్మనిష్ఠ

సనాతన భారతీయ సంస్కృతికి సజీవ ప్రతీకలు, భక్తి-విశ్వాసాలకు పవిత్ర నిలయాలు, వేద-ఆగమ పరంపరకు శాశ్వత సంరక్షకాలు, తరతరాల ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రకాశవంతమైన దీపస్తంభాలు మన హైందవ దేవాలయాలు. అవి కేవలం రాతి గోడలతో నిర్మించిన కట్టడాలు కావు; హుండీల్లో కాసులు కురిపించే ఆదాయ కేంద్రాలు అంతకన్నా కావు. కోట్లాది భక్తుల ఆరాధన, ఆచారం, ఆత్మీయత, సంస్కారం కలిసిన మహాపవిత్ర ధర్మక్షేత్రాలు. అలాంటి దేవాలయాలను కేవలం హుండీ ఆదాయం, దర్శన టికెట్లు, వసతి గదులు, వాణిజ్య సముదాయాల లెక్కల్లో బంధించి చూడటం పాలకుల సంకుచిత దృష్టికే కాదు, సనాతన ధర్మస్ఫూర్తిని అర్థం చేసుకోలేని పరిపాలనా దారిద్ర్యానికీ నిదర్శనం. ఆలయ సంపదపై అపారమైన ఆసక్తి చూపే ప్రభుత్వ యంత్రాంగం, ఆలయాల అసలు ఆత్మ అయిన ధర్మరక్షణ-ధర్మప్రచారాల విషయంలో మాత్రం నిర్లిప్తంగా ఉండటం తీవ్రమైన ఆవేదన కలిగించే పరిణామం. హుండీ తెరవడానికి యంత్రాంగం సిద్ధంగా ఉంటుంది. లెక్కింపుకు సిబ్బంది సిద్ధంగా ఉంటారు. ఆదాయ గణాంకాలు ప్రకటించడానికి వ్యవస్థ సిద్ధంగా ఉంటుంది. కానీ పల్లెకు పురాణం తీసుకెళ్లే యోజన ఎక్కడ? యువతకు గీతాబోధ అందించే కార్యాచరణ ఎక్కడ? వేద పాఠశాలలకు దీర్ఘకాలిక రక్షణ ఎక్కడ? ఆగమ పండితులకు గౌరవప్రదమైన స్థానం ఎక్కడ? హరికథా భాగవతులకు వేదిక ఎక్కడ? భజన బృందాలకు ప్రోత్సాహం ఎక్కడ?

హుండీ మీద అధికారం కోరే ప్రభుత్వానికి ధర్మంపై బాధ్యత తప్పదు. ఆదాయం తీసుకుంటే జవాబుదారీతనం కూడా తీసుకోవాలి. దేవాలయ నిధులపై నియంత్రణ కోరుతూ, దేవాలయాల ధార్మిక లక్ష్యాల విషయంలో చేతులు దులుపుకోవడం ఏం న్యాయం? భక్తుల కానుకలను పరిపాలించడం మాత్రమే ప్రభుత్వ కర్తవ్యమైతే, ధర్మరక్షణ బాధ్యత ఎవరిది? భక్తుడు దేవుడికి సమర్పించే రూపాయి ప్రభుత్వ పన్ను కాదు. అది ఓటు రాజకీయాల నిధి కాదు. అది ఏ అధికారికి స్వేచ్ఛా వినియోగ హక్కు ఇచ్చే బడ్జెట్ కాదు. అది భక్తి సమర్పణ. దాని వినియోగంపై ప్రభుత్వానికి అధికారం ఉంటే, దాని పవిత్రతను కాపాడే బాధ్యత మరింత ఎక్కువగా ఉండాలి. ఈ సాధారణ ధర్మసూత్రాన్ని గుర్తించని పరిపాలన ఎంత ఆధునికంగా కనిపించినా, ఆధ్యాత్మికంగా అది దివాళా తీసినట్టే. ఒకప్పుడు గ్రామాల్లో హరికథ వినిపించేది. పురాణ ప్రవచనం కుటుంబాలను కలిపేది. భజనమండళ్లు సమాజానికి నైతిక బలం ఇచ్చేవి. పిల్లలకు రామాయణం, మహాభారతం, భాగవతం, గీతపై అవగాహన కలిగించేవారు. కళాకారుడు జీవించేవాడు; కళ నిలిచేది; ధర్మం ప్రజల్లో ప్రవహించేది. ఇప్పుడు ఆ వేదికలు మూగబోతున్నాయి. కళాకారులు కనుమరుగవుతున్నారు. ధార్మిక విద్య కుటుంబాల నుంచి జారిపోతోంది. దీనిని కేవలం "కాలం మారింది" అని తేలిగ్గా కొట్టిపారేయలేం. వ్యవస్థ వెనక్కి తగ్గిన చోటే శూన్యత పెరిగింది. కోట్ల రూపాయలతో గోపురాలను వెలిగించడం సులభం. కానీ ఒక బాలుడి మనసులో ధర్మదీపం వెలిగించడం కష్టం. ప్రాంగణాన్ని సుందరీకరించడం సులభం. కానీ సమాజాన్ని సంస్కారవంతం చేయడం కష్టం. భారీ ఉత్సవం నిర్వహించడం సులభం. కానీ ఏడాది పొడవునా గ్రామాల్లో ధార్మిక చైతన్యాన్ని కొనసాగించడం కష్టం. ప్రభుత్వాలు సులభమైన పనులనే అభివృద్ధిగా చూపిస్తూ, అసలు బాధ్యతను పక్కన పెట్టకూడదు.

దేవాలయాల పాలనలో ధర్మశాస్త్రం తెలియని అధికార యంత్రాంగానిదే చివరి మాటగా మారితే అది ప్రమాదకరం. ఆగమం తెలిసినవారి మాటకు విలువ లేకుండా, ఫైలు తెలిసినవారి మాటే శాసనంగా మారితే ఆలయ సంప్రదాయాల భవిష్యత్తు ఏమవుతుంది? పరిపాలనా నైపుణ్యం అవసరమే. కానీ ధార్మిక విషయాల్లో ధర్మాచార్యులు, పీఠాధిపతులు, ఆగమపండితులు, వేదవేత్తలు, సంప్రదాయ నిపుణుల సలహా అనివార్యం. ప్రభుత్వం దేవాలయాన్ని పాలించవచ్చు; దేవతత్వాన్ని నిర్వచించలేదు. శాఖ ఆస్తులను నిర్వహించవచ్చు; ఆగమాన్ని మార్చలేదు. అధికారి ఫైలు సంతకం చేయవచ్చు; శాస్త్రసమ్మతతకు ప్రత్యామ్నాయం కాలేడు. ఈ గీత దాటినప్పుడే పరిపాలన అధికారం దుర్వినియోగంగా మారుతుంది. ఇప్పుడు అవసరం మాటలు కాదు- వ్యవస్థాపక మార్పు. ప్రతి ప్రధాన దేవస్థానం తన ఆదాయంలో నిర్దిష్ట భాగాన్ని తప్పనిసరిగా వేద-ఆగమ విద్య, హరికథ, పురాణప్రవచనం, గోసంరక్షణ, దేవాలయ కళలు, గ్రంథ ప్రచురణ, బాల-యువ ధార్మిక శిక్షణకు కేటాయించాలి. ఈ కేటాయింపు కాగితాల్లో కాదు, ప్రజలకు కనిపించే కార్యాచరణలో ఉండాలి. ప్రతి సంవత్సరం ఎంత ఆదాయం వచ్చింది, ధర్మప్రచారానికి ఎంత ఖర్చయింది, ఎన్ని గ్రామాలకు కార్యక్రమాలు చేరాయి, ఎన్ని విద్యాసంస్థల్లో శిక్షణ జరిగింది, ఎన్ని వేదపాఠశాలలకు మద్దతు అందింది? ఇవన్నీ భక్తుల ముందు వెల్లడించాలి. **(మిగతా 39వ పేజీలో)**



# పాఠక దర్శిని

మీ అభిప్రాయాలను darshanameditordesk@gmail.comకు పంపగలరు.



## శ్రావణ శోభతో కనువిందు చేసిన సంచిక

శ్రావణమాస విశిష్టతను తెలియజేసే 'మంగళగౌరి... శుభాల కల్పవల్లి' వ్యాసం చాలా బాగుంది. సమంగళిత్వం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో పాటు సంతాన సౌభాగ్యాన్ని కూడా ప్రసాదించే ఈ మాసంలో నోములు, వ్రతాలను స్త్రీలు ఆచరించడం అనాదిగా వస్తున్నది. అమ్మవారి నామస్మరణతో భక్తుల పాపాలు నశిస్తాయి. సర్వ శుభాలు కలుగుతాయి అని ఎంతో చక్కగా వివరించారు రచయిత. అలాగే అష్టాదశ శక్తిపీఠాలలో విశిష్టమైన కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి గురించి ఇచ్చిన వ్యాసం 'శుభప్రదాయిని... కొల్హాపూర్ మహాలక్ష్మి' ఆకట్టుకుంది. ప్రళయకాలంలో కూడా ఇక్కడ మహాలక్ష్మి, విష్ణువు ఉంటారని, అందుకే దీనిని విముక్త క్షేత్రం అంటారని ఈ వ్యాసం ద్వారా మాకు తెలిసింది.

**- యు. చంద్రకళ, ఒంగోలు**

## మంచి విషయాలను చెప్పిన 'ధర్మజిజ్ఞాస'

హిందూ ధర్మం నేర్పింది సహనం కానీ... పిరికితనం కాదు అని చెబుతూ ఈ ధర్మంపై జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని సూచించే సంపాదకీయం 'సనాతన ధర్మంపై కుట్రల పడగ' మాకు నచ్చింది. పిల్లల మనసులో ఏముందో తెలుసుకుంటూ, వారి ప్రవర్తనను గమనిస్తూ వారిని అర్థం చేసుకుంటూ వారి ఒత్తిడిని తగ్గించేలా మద్దతు నివ్వాలని తెలియజేసే వ్యాసం 'మీరు మంచి తల్లిదండ్రులేనా?' బాగుంది. ఎన్నో విషయాలను తెలియజేసిన ధారావాహిక 'ధర్మజిజ్ఞాస'. అలాగే వేదాల్లో విజ్ఞానాంశాలు కూడా ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

**- ఎస్. లక్ష్మీనారాయణ, విజయవాడ**

## మారీచుడు మాయ లేడి అని తెలిసినా...

తెలంగాణ విద్వత్సభ దశాబ్ది ప్రస్థానాన్ని తెలియజేసే 'తెలంగాణ ధార్మిక చైతన్య ప్రతీక' శీర్షికతో ఇచ్చిన వ్యాసం నచ్చింది. పండుగలు, ముహూర్తాల ఎంపికలో పంచాంగకర్తలు, సిద్ధాంతుల మధ్య సమన్వయం సాధించే లక్ష్యంతో ఏర్పడినది 'తెలంగాణ విద్వత్సభ' అని తెలియజేశారు రచయిత. 'జ్యోతిర్మఠ శంకరాచార్యులపై రాజ్యాధికార దౌర్జన్యం' వివరాలను చాలా విపులంగా తెలియజేశారు రచయిత. దుష్ట రాక్షస సంహారం జరగాలంటే వారికి అవకాశమివ్వాలనే ఆలోచనతోనే 'మారీచుడు మాయ లేడి' అని తెలిసినా రావణుని పన్నాగాన్ని రాముడు ఫలింపజేశాడు అని రచయిత చక్కగా చెప్పారు.

**- బి. సాయి సాత్విక్, హైదరాబాద్**


### 'దర్శనమ్' చందా వివరాలు

| | |
|---|---|
| 3 సంవత్సరాలకు | రూ. 2000 |
| 6 సంవత్సరాలకు | రూ. 4000 |
| 12 సంవత్సరాలకు | రూ. 8000 |
| రాజపోషకులు | రూ. 15000 |
| మహారాజ పోషకులు | రూ. 25000 |
| విశిష్ట మహారాజ పోషకులు | రూ. 100000 |

**A/C NAME : DARSHANAM**
**BANK: CANARA BANK**
**A/C NO. 120001974779**
**IFSC CODE: CNRB0013063**

## చందాదారులకు విజ్ఞప్తి

'దర్శనమ్' ధార్మికోద్యమ మాసపత్రిక సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా వెలువడతున్న ఈ పత్రికకు చందాలు, విరాళాలు అందించవలసిందిగా ప్రార్థన. ఈ నెలతో ముగియనున్న తమ చందాలను వెంటనే పునరుద్ధరించుకోవలసిందిగా మనవి. **ఎడిటర్, దర్శనమ్** పేరుతో చెక్కు/డిడి/మనియార్డరు/ఆన్‌లైన్‌లో చందాలను పంపాల్సిందిగా విజ్ఞప్తి. మీరు ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు చిరునామాలను స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా కోరుతున్నాం. చిరునామా మారితే తక్షణం తెలియజేయండి. **- ఎడిటర్**




**ఓంకార స్వరూపుడు, ఆదిపూజ్యుడు, విఘ్నవినాశకుడు శ్రీగణనాథుడు. జ్ఞానానికి జ్యోతి, బుద్ధికి భూషణం, సిద్ధికి సారథి విఘ్నేశ్వరుడు. వక్రతుండంలో వివేకం, ఏకదంతంలో ఏకాగ్రత, విశాల కర్ణాల్లో వినయశీల శ్రవణం. లంబోదరంలో జగద్వ్యాప్తి, కరుణానయనాల్లో భక్తవాత్సల్యం, వరహస్తంలో అభయం. పాశంతో చంచలత్వాన్ని కట్టి, అంకుశంతో మనస్సును సన్మార్గంలో నడిపే గురుస్వరూపుడు. మోదకంలో ఆత్మానందాన్ని, దూర్వాయుగ్మంలో సరళభక్తిని స్వీకరించే భక్తసులభుడు. మూషికవాహనంపై అధిష్ఠించి, సూక్ష్మమైన కోరికలపై జ్ఞానాధిపత్యాన్ని బోధించే తత్త్వమూర్తి. విద్యారంభం నుంచి వివాహం వరకు, గృహప్రవేశం నుంచి యజ్ఞం వరకు ముందుగా స్మరించబడే మంగళమూర్తి. వ్యక్తిని కుటుంబంతో, కుటుంబాన్ని సమాజంతో, సమాజాన్ని సంస్కృతితో కలిపే సమైక్యదేవత. భాద్రపద శుక్ల చవితినాడు మట్టిలో అవతరించి, మనసులో మేల్కొని, ప్రకృతిలో లీనమయ్యే మహాగణపతి.**

'గణ' అంటే సమూహం, వర్గం, శక్తుల సముదాయం; 'పతి' అంటే అధిపతి. అందువల్ల గణపతి అనే నామం కేవలం శివగణాల నాయకుడనే అర్థానికే పరిమితం కాదు; ఇంద్రియగణాలు, ప్రాణశక్తులు, వాక్కు-మనస్సు-బుద్ధి వంటి అంతఃకరణ సమూహాలను సమన్వయపరచే చైతన్యాధిపత్యాన్ని కూడా సూచిస్తుంది. 'వినాయక' అనే పదానికి విశిష్ట నాయకుడు, స్వతంత్రాధిపతి అనే భావాలు ఉన్నాయి. 'విఘ్నేశ్వరుడు' అంటే ఆటంకాలన్నింటినీ యాంత్రికంగా తొలగించే దేవుడు మాత్రమే కాదు; ఏ కార్యంలో లోపం ఉందో చూపించి, దానిని శుద్ధి చేసి, సమగ్ర సంకల్పంతో ముందుకు నడిపించే అంతరంగ మార్గదర్శి.

గణపత్యథర్వశీర్షం గణేశుని పరబ్రహ్మతత్త్వంతో ఏకీకరిస్తూ 'త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి', 'త్వం సచ్చిదానందాద్వితీయో2సి' అని వర్ణిస్తుంది. అదే పాఠంలో ఆయనను వాంగ్మయుడు, చిన్మయుడు, ఆనందమయుడు, జ్ఞాన--విజ్ఞానమయుడు, మూలాధారస్థితుడు అని ధ్యానిస్తారు. గ్రంథకాల నిర్ణయంపై ఆధునిక పరిశోధకుల అభిప్రాయాలు వేరైనా,

గణపత్యారాధనలో ఈ ఉపనిషత్తుకు అపారమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యం ఉందనేది వివాదరహితం.

పరిశోధన గమనిక: ఋగ్వేదం 2.23.1లోని 'గణానాం త్వా గణపతిం హవామహే' మంత్రం మూల వేదసందర్భంలో బ్రహ్మణస్పతిని సంబోధిస్తుంది. తరువాతి గణపత్య సంప్రదాయంలో అదే మంత్రం గణేశారాధనలో విస్తృతంగా స్థిరపడింది. ఈ రెండు చారిత్రక స్థరాలను గౌరవించడం శాస్త్రీయ దృష్టి.

### నామస్మరణలో తత్త్వబోధ

గణేశుని ప్రతి నామం ఒక సాధనాసూత్రం. 'సుముఖుడు' శుభదృష్టిని, 'ఏకదంతుడు' ఏకాగ్రతను, 'కపిలుడు' జ్ఞానతేజస్సును, 'గజకర్ణుడు' శ్రద్ధగా వినడాన్ని, 'లంబోదరుడు' సమస్త అనుభవాలను సమత్వంతో జీర్ణించుకోవడాన్ని, 'వికటుడు' అంచనాలకు అందని దైవలీలను, 'విఘ్ననాశుడు' అవరోధవిమోచనాన్ని, 'వినాయకుడు' స్వాధీన నాయకత్వాన్ని, 'ధూమ్రకేతువు' అజ్ఞానమబ్బులను ఛేదించే శక్తిని, 'గణాధ్యక్షుడు' సమన్వయాన్ని, 'భాలచంద్రుడు' ప్రశాంతతను, 'గజాననుడు' విశాలబుద్ధిని స్మరింపజేస్తాయి. ద్వాదశనామ స్తోత్రంలో ప్రసిద్ధమైన ఈ నామాల పాఠభేదాలు ప్రాంతానుసారం కనిపించినా, వాటి ధ్యేయం ఒక్కటే---భక్తుడి వ్యక్తిత్వాన్ని మంగళగుణాలతో నిర్మించడం.

గణపత్యథర్వశీర్ష ధ్యానవాక్యంలో ఏకదంతుడు, చతుర్హస్తుడు, పాశాంకుశధారి, వరదహస్తుడు, మూషికధ్వజుడు, రక్తవర్ణుడు, లంబోదరుడు, శూర్పకర్ణుడు అనే రూపవర్ణన వస్తుంది. అందువల్ల గణేశారాధనలో తత్త్వం నిరాకారమై ఉన్నప్పటికీ, ధ్యానానికి రూపం అవసరమనే భారతీయ సమన్వయం స్పష్టమవుతుంది. మూర్తి తత్త్వానికి తలుపు; తత్త్వం మూర్తికి ప్రాణం.

### సాహిత్యం- సంగీతం- కళల్లో గణేశ వైభవం

భారతీయ కళాప్రపంచంలో గణేశుడు మంగళాచరణానికి సజీవ ప్రతీక. ఆదిశంకరాచార్యులకు ఆపాదింపబడే 'గణేశపంచరత్నం', గణపత్యథర్వశీర్ష పారాయణం, ముద్గల-గణేశ పురాణ గాథలు భక్తిసాహిత్యానికి పునాదులు. కర్ణాటక సంగీతంలో ముత్తుస్వామి దీక్షితుల 'వాతాపి గణపతిం భజే' హంసధ్వని రాగకృతి ప్రసిద్ధం. నాట్యంలో గణేశకౌతువం, శిల్పంలో నృత్యగణపతి--హేరంబ--మహాగణపతి రూపాలు భక్తి, సౌందర్యం, నియమం ఒకటేనని చాటుతాయి.

### గజానన రూపం - ప్రతి అవయవం ఒక ఉపనిషత్తు

గణేశ విగ్రహం విరుద్ధాల సమన్వయానికి అద్భుత రూపకం: మహత్తరమైన గజశిరస్సు--చిన్న మూషికవాహనం; విశాల



ఉదరం--సూక్ష్మ దృష్టి; బలమైన దేహం--సున్నితమైన మోదకప్రియత్వం. పురాణం కథగా చెప్పిన దానిని ఆగమం ఆరాధనగా నిలబెడితే, ధ్యానసంప్రదాయం దానిలో అంతరార్థాన్ని దర్శిస్తుంది. క్రింది ప్రతీకార్థాలు ఏకైక శాస్త్రనిర్ణయం కావు; శతాబ్దాలుగా పెరిగిన వ్యాఖ్యాన సంప్రదాయాల సారాంశం.

| రూపలక్షణం | ప్రతీకాత్మక సందేశం |
|---|---|
| గజముఖం | విశాల మేధ, ధైర్యం, స్మరణశక్తి; పరిమిత అహంకారం నుంచి విశాల చైతన్యానికి ప్రయాణం. |
| వక్రతుండం | స్థూల-సూక్ష్మ కార్యాలను సమర్థంగా నిర్వహించే వివేకం, అనుకూలనశక్తి. |
| ఏకదంతం | ద్వంద్వాలను అధిగమించిన ఏకాగ్రత; జ్ఞానసాధనలో త్యాగస్ఫూర్తి. విశాల కర్ణాలు ఎక్కువగా వినడం, తక్కువగా మాట్లాడడం, సారాన్ని గ్రహించడం. |
| పాశం-అంకుశం | ఆసక్తులను నియంత్రించడం; చిత్తాన్ని లక్ష్యదిశగా మళ్లించడం. |
| మోదకం | సాధన అనంతరం లభించే అంతరానందం; |

| | |
|---|---|
| | జ్ఞానఫలం లోపల దాగి ఉంటుందనే సూచన. |
| మూషికం | చీకటిలో పరుగెత్తే చంచల కోరిక లేదా మనస్సు; దానిపై జ్ఞానం అధిష్ఠించాలి. |

## ప్రథమ పూజలు అందుకునే గణనాథుడు

యజ్ఞం, వ్రతం, విద్యారంభం, వివాహం, గృహప్రవేశం, నాట్య--సంగీతారంభం, గ్రంథరచన---ఏ శుభకార్యమైనా 'శ్రీగణేశాయ నమః'తో మొదలవుతుంది. ఇందుకు ప్రసిద్ధమైన పురాణకథలో శివపార్వతుల కుమారులు గణేశ--స్కందులు లోకప్రదక్షిణకు బయలుదేరుతారు. స్కందుడు వేగంగా ప్రయాణిస్తే, గణేశుడు 'తల్లిదండ్రులే సమస్త జగత్తు' అని భావించి వారికి ప్రదక్షిణ చేసి జ్ఞానప్రథమత్వాన్ని పొందుతాడు. ఇది వేగం కంటే వివేకం, బాహ్య విస్తారం కంటే మూలసత్య అవగాహన ప్రధానమని చెబుతుంది.

'విఘ్నం' అనే పదానికి మరో లోతైన అర్థమూ ఉంది. ధర్మవిరుద్ధమైన కార్యానికి కలిగే ఆటంకం దైవకృప కావచ్చు; ధర్మసమ్మతమైన కార్యంలో ఎదురయ్యే అడ్డంకి మనలోని అలసత్వం, అస్పష్ట సంకల్పం, అహంకారం లేదా ప్రణాళికా లోపాన్ని బయటపెట్టవచ్చు. అందుకే గణపతిపూజలో సంకల్పం, శుద్ధి, శ్రద్ధ, బుద్ధి... ఈ నాలుగు అంతర్గత ఉపచారాలు ప్రధానమైనవి. మొదటి పూజ అంటే 'ముందుగా



దేవుణ్ణి ప్రసన్నం చేయడం' మాత్రమే కాదు; ముందుగా మన ఉద్దేశాన్ని సరిచేసుకోవడం.

## భాద్రపద శుక్ల చవితి.. చతుర్థీ తిథి విశిష్టత

భాద్రపద శుక్లపక్ష చతుర్థిని వినాయక చవితి లేదా గణేశ చతుర్థిగా ఆచరిస్తారు. సంప్రదాయ నిర్ణయంలో మధ్యాహ్నవ్యాప్తి కలిగిన చతుర్థీ తిథికి ప్రాధాన్యం ఉంటుంది; ప్రాంతీయ పంచాంగ పద్ధతుల వల్ల తేదీ--పూజాసమయంలో స్వల్ప భేదం రావచ్చు. కాబట్టి స్థానికంగా అనుసరించే ప్రామాణిక పంచాంగం, ఆచార్యుల సూచన తీసుకోవడం ఉత్తమం. చతుర్థి 'నాలుగవ దశ'; జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే మూడు అవస్థలకు అతీతమైన తురీయచైతన్యాన్ని స్మరింపజేసే 'చతుర్థ' భావంతో గణేశతత్త్వాన్ని అనుసంధానించే వేదాంత వ్యాఖ్యానమూ ప్రాచుర్యంలో ఉంది.

## పూజా క్రమం - ఆచారంలో అంతరార్థం

గృహపూజలో శౌచం, స్థలశుద్ధి, సంకల్పం, కలశస్థాపన, గణపతి ఆవాహన, ఆసనం నుంచి నీరాజనం వరకు షోడశోపచారాలు, దూర్వా--పత్రి సమర్పణ, మోదక లేదా ఉండ్రాళ్ల నైవేద్యం, గణేశ మంత్రజపం, కథాశ్రవణం, హారతి, నమస్కారం, చివరలో ఉద్వాసన--నిమజ్జనం ప్రధాన అంగాలుగా ఉంటాయి. కుటుంబ సంప్రదాయం, ఆగమ--స్మార్త పద్ధతి, ప్రాంతం బట్టి మంత్రాలు--ఉపచారాలు మారవచ్చు; అందువల్ల అనుభవజ్ఞుడైన పురోహితుని లేదా విశ్వసనీయ పూజాపద్ధతిని అనుసరించాలి.

దూర్వాయుగ్మం గణపతికి అత్యంత ప్రీతికరమని సంప్రదాయం. ఇరవై ఒక దూర్వలు, ఇరవై ఒక పత్రాలు, ఇరవై ఒక మోదకాలు సమర్పించే ఆచారం అనేక ప్రాంతాల్లో కనిపిస్తుంది. '21'కు ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, ఐదు ప్రాణాలు, ఐదు తన్మాత్రలు, మనస్సు--మొత్తం ఇరవై ఒకటిని దైవార్పణ చేయడమనే ప్రతీకాత్మక వివరణ ప్రాచుర్యంలో ఉంది; అయితే అన్ని ప్రాంతాల పూజాపద్ధతుల్లో ఇదే ఏకైక వివరణ కాదని గుర్తుంచుకోవాలి. తెలంగాణ-- ఆంధ్ర ప్రాంతాల్లో ఉండ్రాళ్లు, కుడుములు, పానకం, వడపప్పు, చలివిడి వంటి నైవేద్యాలు స్థానిక ధాన్యసంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

పూజలో ప్రధాన మంత్రభావం: 'ఓం గం గణపతయే నమః'లో 'గం' గణపతి బీజాక్షరంగా భావించబడుతుంది. మంత్రజపంలో సంఖ్యకన్నా శుద్ధోచ్చారణ, ఏకాగ్రత, భక్తి, ఆచారశౌచం ముఖ్యమైనవి.

## జన్మకథలు -- ఒకే సత్యానికి అనేక పురాణద్వారాలు

శివపురాణంలో ప్రసిద్ధమైన కథ ప్రకారం పార్వతీదేవి తన



దేహానికి పూసుకున్న పసుపు--నలుగు పదార్థంతో బాలుణ్ణి సృష్టించి ద్వారపాలకుడిగా నియమిస్తుంది. శివుని ప్రవేశాన్ని అడ్డుకున్న బాలుడు యుద్ధంలో శిరస్సు కోల్పోతాడు; పార్వతీదేవి ఆగ్రహాన్ని శాంతింపజేయడానికి ఉత్తరదిశగా కనిపించిన గజశిశువు శిరస్సును అమర్చి శివుడు అతనికి ప్రాణం పోసి గణాధిపత్యం, ప్రథమపూజ వరం ప్రసాదిస్తాడు. ఇతర పురాణాల్లో సృష్టి--శిరోధారణ వివరాలు భిన్నంగా ఉంటాయి. ఈ కథను ప్రతీకాత్మకంగా చూస్తే, 'నా ద్వారం--నా అధికారం' అనే పరిమిత అహంభావం శివజ్ఞానస్పర్శతో నశించి విశాలమైన గజచైతన్యంగా పునర్జన్మ పొందడం కనిపిస్తుంది.

ఏకదంతత్వానికీ అనేక కథలు ఉన్నాయి. వ్యాసుడు మహాభారతాన్ని నిరంతరంగా లిఖించమని గణేశుని కోరగా, లేఖని విరిగినప్పుడు తన దంతాన్నే కలంగా చేసుకున్నాడనే కథ జ్ఞానకార్యానికి స్వయంత్యాగాన్ని సూచిస్తుంది. పరశురామునితో జరిగిన సంఘర్షణలో దంతం విరిగిందనే మరో పురాణవివరణ ఉంది. పురాణసంప్రదాయంలో భిన్నకథలు పరస్పర విరోధాలు కాదు; ఒకే రూపలక్షణానికి త్యాగం, ధైర్యం, నియమం వంటి భిన్న ధార్మిక విలువలను ప్రతిష్ఠించే మార్గాలు.

### చంద్రదర్శన కథ - అపవాదుపై ధర్మవిజయం

గణేశుని రూపాన్ని చూసి చంద్రుడు పరిహసించగా, చవితినాడు చంద్రదర్శనం చేసినవారికి అపవాదు కలుగుతుందని గణేశుడు శపించాడనే కథ ప్రాచుర్యంలో ఉంది. తరువాత శాపాన్ని పరిమితం చేసి, అనుకోకుండా చంద్రుణ్ణి చూసినవారు స్యమంతకమణి కథను వినడం, 'సింహః ప్రసేనమవధీత్...' అనే శ్లోకాన్ని స్మరించడం వంటి పరిహారాలు ప్రాంతీయ వ్రతగ్రంథాల్లో చెప్పబడతాయి. కథలోని నైతిక సారం స్పష్టం: రూపాన్ని ఎగతాళి చేయడం అహంకారం; ఆధారంలేని నింద సమాజాన్ని కలుషితం చేస్తుంది; సత్యపరిశీలన అపవాదును తొలగిస్తుంది.

### గృహోత్సవం నుంచి సార్వజనిక జాతీయోత్సవం వరకు

గణేశచతుర్థి గృహ-దేవాలయ సంప్రదాయానికి ప్రాచీన వేర్లు ఉన్నాయి. మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ, పీష్వాల కాలాల్లో గణపతి ఆరాధనకు రాజ-సామాజిక ప్రాధాన్యం కనిపిస్తుంది. 1893లో లోకమాన్య బాలగంగాధర తిలక్ ఈ పండుగను కొత్తగా 'సృష్టించలేదు'; అప్పటికే ఉన్న ఉత్సవాన్ని సార్వజనిక మండపాలు, ఉపన్యాసాలు, సంగీతం, నాటకాలు, వ్యాయామ ప్రదర్శనలు, సామాజిక సమావేశాలతో విస్తృత ప్రజా వేదికగా మలిచాడు. వలసపాలనలో ప్రజలను సంఘటితం చేయడానికి గణేశోత్సవం సాంస్కృతిక-జాతీయ చైతన్యానికి సాధనమైంది. నేడు అదే వారసత్వాన్ని విద్య, సేవ, రక్తదానం, పుస్తకప్రదర్శనలు, వేద-శాస్త్ర సభలు, పర్యావరణ అవగాహనతో కొనసాగించడం నిజమైన నివాళి.

### మహారాష్ట్ర అష్టవినాయక యాత్ర.. ఎనిమిది రూపాలు, ఒకే అనుగ్రహం

పుణే, అహ్మద్‌నగర్, రాయగఢ్ జిల్లాల్లో విస్తరించిన ఎనిమిది స్వయంభూ గణపతి క్షేత్రాలను కలిపి 'అష్టవినాయకులు' అంటారు. సంప్రదాయ యాత్ర మోరగావ్‌లో ప్రారంభమై అదే క్షేత్రంలో పునర్దర్శనంతో ముగుస్తుంది. మహారాష్ట్ర పర్యాటక శాఖ ప్రచురించిన అధికారిక యాత్రాక్రమం: మోరగావ్, సిద్ధటెక్, పాలి, మహడ్, థేయూర్, లేణ్యాద్రి, ఓజర్, రంజన్‌గావ్.

| క్షేత్రం | ఆరాధ్య నామం | ప్రధాన విశేషం |
|---|---|---|
| మోరగావ్ | శ్రీ మయూరేశ్వరుడు | నెమలివాహనుడైన మయూరేశ్వర రూపం; యాత్రకు ఆది-అంత క్షేత్రం. తూర్పుముఖ మూర్తి, ఎడమవైపు తొండం; సిద్ధి-బుద్ధి సమేత దర్శనం. |
| సిద్ధటెక్ | శ్రీ సిద్ధివినాయకుడు | సిద్ధిని ప్రసాదించే క్షేత్రమని విశ్వాసం. |


| | | |
|---|---|---|
| | | కొండను ప్రదక్షిణ చేయడం ఇక్కడి ప్రత్యేక ఆచారంగా ప్రసిద్ధి. |
| పాలి | శ్రీ బల్లాళేశ్వరుడు | బాలభక్తుడు బల్లాళుని పేరుతో ప్రసిద్ధి చెందిన ఏకైక అష్టవినాయక రూపం. ఉదయసూర్య కిరణాలు మూర్తిని తాకే ఆలయ నిర్మాణ విశేషం. |
| మహడ్ | శ్రీ వరదవినాయకుడు | వరప్రదాతగా ఆరాధన; నందాదీపం క్షేత్ర విశేషం. పాత స్వయంభూ రూపం గర్భగృహం వెలుపల సంరక్షితంగా ఉంది. |
| థేయూర్ | శ్రీ చింతామణి | చింతలను తొలగించి శాంతిని ప్రసాదించే రూపం. తూర్పుముఖ మూర్తికి ఎడమవైపు తొండం; ఆలయ ముఖద్వారం ఉత్తరాభిముఖం. |
| లేణ్యాద్రి | శ్రీ గిరిజాత్మజుడు | ‘గిరిజకు జన్మించినవాడు’ అనే నామం. కొండగుహలో ఏకశిలా నిర్మాణం; గుహాశ్రేణిలోని విశిష్ట క్షేత్రం. |
| ఓజర్ | శ్రీ విఘ్నేశ్వరుడు | విఘ్నాసురుని జయించిన గాథతో ప్రసిద్ధి. గణేశుని మూషికవాహన రూపం ఆలయంలో ప్రత్యేకంగా దర్శనమిస్తుంది. |
| రంజన్‌గావ్ | శ్రీ మహాగణపతి | త్రిపురాసుర సంహారానికి ముందు శివుడు గణపతిని ఆరాధించిన క్షేత్రమనే సంప్రదాయం. సూర్యకిరణాలు మూర్తిపై పడే నిర్మాణరీతి. |



## యాత్రలో అంతర్యాత్ర

అష్టవినాయక యాత్రను కేవలం ఎనిమిది ఆలయాల సందర్శనగా కాక, భక్తుని అంతరంగ వికాసక్రమంగా కూడా చదవవచ్చు: మయూరేశ్వరుని వద్ద అహంకారజయం; సిద్ధివినాయకుని వద్ద సాధన; బల్లాళేశ్వరుని వద్ద బాలభక్తి; వరదవినాయకుని వద్ద ధర్మసమ్మత కోరిక; చింతామణి వద్ద మనశ్శాంతి; గిరిజాత్మజుని వద్ద మాతృశక్తి; విఘ్నేశ్వరుని వద్ద ఆటంకజయం; మహాగణపతి వద్ద సంపూర్ణత. ఈ క్రమం అధికారిక స్థలపురాణాల స్థానంలో పెట్టే శాస్త్రనిర్ణయం కాదు; యాత్రికుడి ధ్యానానికి ఉపకరించే భావవ్యాఖ్యానం.

యాత్రాచారం: క్షేత్రాల దర్శన సమయాలు, మార్గాలు, వసతి, పూజాసేవలు కాలానుగుణంగా మారుతాయి. ప్రయాణానికి ముందు ఆయా దేవస్థానాల అధికారిక సమాచారాన్ని పరిశీలించాలి; పవిత్రస్థలాల్లో శబ్దం, ప్లాస్టిక్, ఫొటోగ్రఫీ నియమాలను గౌరవించాలి.



## భారతదేశంలోని మరికొన్ని ప్రముఖ గణపతి క్షేత్రాలు

### కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకుడు.. చిత్తూరు జిల్లా

జలపూరిత బావిలో వెలసిన స్వయంభూ వరసిద్ధి వినాయకుడు తెలుగు భక్తుల అగ్రగణ్య క్షేత్రం. చిత్తూరు జిల్లా అధికారిక వివరాల్లో


మూడు సోదరులు బావి తవ్వుతుండగా మూర్తి బయల్పడిన స్థలగాథ నమోదైంది. సత్యప్రమాణాలకు, సంకల్పసిద్ధికి ఈ క్షేత్రం ప్రసిద్ధి; వినాయక చవితి నుంచి జరిగే బ్రహ్మోత్సవాలు విశేషమైనవి.

**అయినవిల్లి శ్రీ సిద్ధివినాయకుడు.. కోనసీమ**




గోదావరి కోనసీమలోని ప్రాచీన సిద్ధివినాయక క్షేత్రం. దక్షప్రజాపతి యజ్ఞానికి ముందు ఇక్కడ వినాయక పూజ చేశాడనే క్షేత్రపురాణం, వ్యాస మహర్షి ప్రతిష్ఠించాడనే మరో సంప్రదాయం ఉన్నాయి. దక్షిణాభి ముఖ మూర్తి, ద్విగోపుర నిర్మాణం ఈ ఆలయ విశేషాలు.

**బిక్కవోలు శ్రీ లక్ష్మీగణపతి.. తూర్పుగోదావరి**




తూర్పు చాళుక్య శిల్పపారం పర్యంతో అనుసంధానించబడే బిక్క వోలు క్షేత్రంలోని లక్ష్మీగణపతి మహాకాయ, సుందర రూపంతో ప్రసిద్ధి. స్థానిక ఉత్సవసంప్రదాయం, శిల్పకళ, నిరంతర భక్తిప్రవాహం ఈ ఆలయాన్ని ఆంధ్రదేశ గణపతి ఆరాధనలో ప్రత్యేకంగా నిలబెడతాయి.

**సిద్ధివినాయకుడు.. ప్రభాదేవి, ముంబయి**




మహారాష్ట్ర మహానగర భక్తిజీవి తానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి. రాజకీయ, కళా, వ్యాపార రంగాలవారు సహా అనేక మంది కొత్త కార్యారంభానికి ముందు దర్శించుకునే క్షేత్రంగా ఖ్యాతి పొందింది.

**దగడూశేఠ్ హల్వాయి గణపతి- పుణే**



దగడూశేఠ్ హల్వాయి--లక్ష్మీబాయి దంపతుల భక్తిస్మృతితో రూపుదిద్దు కున్న ఈ గణపతి మందిరం, సార్వజనిక గణేశోత్సవం, అథర్వశీర్ష పారాయణం, సాంస్కృతిక కార్య క్రమాలు, సేవా ప్రాజెక్టులతో విశిష్ట సంస్థగా ఎదిగింది.

**పిళ్లయార్పట్టి కర్పగ వినాయకుడు- తమిళనాడు**



శివగంగై జిల్లాలోని ప్రాచీన పాండ్యకాల గుహాలయం. తమిళ నాడు హిందూ ధార్మిక--దాతృత్వ శాఖ వివరాల ప్రకారం ఇక్కడి కర్పగ వినాయకుడు రెండు చేతులు, జటామకుటంతో ధ్యాన ముద్రలో దర్శనమిస్తాడు. శిలలో చెక్కిన గర్భగృహ రూపకల్పన క్షేత్రానికి అపూర్వమైన కళా వైభవం ఇస్తుంది.

ఇవిగాక తిరుచిరాపల్లి రాక్‌ఫోర్ట్ ఉచ్చిపిళ్లయార్, పుదుచ్చేరి మణకుళ వినాయకుడు, బెంగళూరు బసవనగుడి దొడ్డ గణపతి, పుణే కస్బా గణపతి, గోవా-కర్ణాటక ప్రాంతాల మహాగణపతి క్షేత్రాలు భారత గణేశభక్తి యొక్క ప్రాంతీయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి.

**మట్టి గణపతి- తత్త్వానికీ ప్రకృతికీ అనుకూలమైన ఆరాధన**

గణేశమూర్తిని మట్టితో తయారుచేసి పూజించి తిరిగి నీటిలో లీనంచేయడం సృష్టి-స్థితి-లయ చక్రానికి జీవంతమైన బోధ. అందువల్ల సహజమట్టి, నీటిలో కరిగే విషరహిత రంగులు, పూలు--ఆకుల అలంకరణ, చిన్న పరిమాణ మూర్తి, నిర్ణీత లేదా కృత్రిమ నిమజ్జన కుండ, పూజాసామగ్రి వేరు సేకరణ వంటి పద్ధతులు ఆచరణీయమైనవి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సవరించిన మార్గదర్శకాలు సహజ పదార్థాలు, జీవ క్షయ రంగులు, సింగిల్-యూజ్ ప్లాస్టిక్--థర్మాకోల్ నివారణ, నిర్ణీత నిమజ్జన ప్రాంతాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. 'భూమిరాపో2నలో2నిలో నభః'-- పంచభూతాలే గణేశస్వరూప మని పఠిస్తూ వాటినే కలుషితం చేయడం తత్త్వవిరుద్ధం.

**ఉత్సవం మనలో మిగలాల్సింది**

గణపతి వచ్చాడంటే ఇంటికి ఒక విగ్రహం వచ్చినంత మాత్రమేగాదు; మనస్సుకు నియమం, మాటకు సత్యం, పనికి సంపూర్ణత, సమాజానికి సేవ, ప్రకృతికి గౌరవం రావాలి. పూజ ముగిసిన తరువాత మట్టి కరిగిపోవచ్చు; కానీ వివేకం కరగ కూడదు. మండపం తొలగిపోవచ్చు; కానీ సమైక్యత తొలగ కూడదు. మోదకం అయిపోవచ్చు; కానీ పంచుకున్న ఆనందం నిలవాలి. 'గణపతి బప్పా మోరియా' అనే నినాదం బయటి విఘ్నాల తొలగింపుకే కాదు---మనలోని అజ్ఞానం, అసహనం, అసత్యం, అసంయమనం తొలగిపోవాలనే సామూహిక సంకల్పంగా మారినప్పుడే వినాయక చవితి పరిపూర్ణమవుతుంది.

**- మరుమాముల రుక్మిణి**


గణపతికి ప్రసిద్ధమైన ముప్పై రెండు ధ్యానరూపాలలో మొదటి పదహారు రూపాలను సాధారణంగా "షోడశ గణపతులు"గా వ్యవహరిస్తారు. ఒక్కో రూపం గణేశతత్త్వంలోని ప్రత్యేకమైన శక్తిని, గుణాన్ని, అనుగ్రహాన్ని సూచిస్తుంది. వీటి రూపలక్షణాలు ప్రధానంగా గణపతి ధ్యానశ్లోకాలలో వర్ణించబడ్డాయి. ముప్పై రెండు గణపతి రూపాల వివరణ

**1. బాల గణపతి**

బాల్యావస్థలో దర్శనమిచ్చే గణపతి రూపం. అరటిపండు, మామిడిపండు, పనసపండు, చెరకుగడ వంటి ప్రకృతి ప్రసాదాలను ధరించి, ఉదయసూర్యునివలె ఎర్రని కాంతితో ప్రకాశిస్తాడు. ఈ రూపం బాలసహజమైన నిర్మలత్వం, విద్యాబుద్ధులు, నూతన ఆరంభాలకు ప్రతీక.

**2. తరుణ గణపతి**

యౌవనోత్సాహంతో ప్రకాశించే ఎనిమిది చేతుల గణపతి. పాశం, అంకుశం, దంతం, చెరకుగడ, వరికంకులు, వివిధ ఫలాలను ధరించి ఉంటాడు. చైతన్యం, కార్యదీక్ష, అభివృద్ధి, సృజనాత్మక శక్తిని ప్రసాదించే రూపంగా భావిస్తారు.




# షోడశ గణపతుల విశిష్టత

**3. భక్త గణపతి**

శరత్కాల చంద్రునివలె తెల్లని కాంతితో, ప్రశాంతంగా దర్శనమిచ్చే రూపం. కొబ్బరికాయ, మామిడిపండు, అరటిపండు, బెల్లం--పాయసం వంటి నైవేద్యాలను ధరించి ఉంటాడు. భక్తి, వినయం, మనశ్శాంతి, దైవసమర్పణ భావాన్ని పెంపొందించే గణపతి.

**4. వీర గణపతి**

పదహారు చేతులతో అనేక ఆయుధాలను ధరించి ఉగ్రతేజస్సుతో దర్శనమిస్తాడు. ధనుస్సు, బాణం, ఖడ్గం, చక్రం, గద, శూలం, పాశం, అంకుశం మొదలైన ఆయుధాలు ఆయన వీరత్వానికి సూచనలు. శత్రుభయం, ఆపదలు, అంతరంగ బలహీనతలను జయించే ధైర్యాన్ని ప్రసాదిస్తాడు.

**5. శక్తి గణపతి**

తన శక్తిదేవిని ఆలింగనం చేసుకొని దర్శనమిచ్చే ఎర్రని గణపతి రూపం. పాశం, అంకుశం ధరించి అభయముద్రతో భక్తులను కాపాడుతాడు. శివ--శక్తుల సమన్వయం, కుటుంబసౌఖ్యం, కార్యశక్తి, భయనివారణకు ప్రతీక.

**6. ద్విజ గణపతి**

నాలుగు ముఖాలు, నాలుగు చేతులతో తెల్లని కాంతిలో దర్శనమిస్తాడు. పుస్తకం, అక్షమాల, కమండలం, దండం లేదా యజ్ఞస్రుక్కును ధరించి ఉంటాడు. వేదవిద్య, జ్ఞానం, అధ్యయనం, ఆధ్యాత్మిక సంస్కారాలకు అధిదేవతగా భావిస్తారు.

**7. సిద్ధి గణపతి**

బంగారు వర్ణంతో ప్రశాంతంగా ఆసీనుడై ఉండే గణపతి. మామిడిపండు, చెరకుగడ, పుష్పమంజరి, నువ్వుల మోదకం, పరశువు మొదలైనవి ధరించి ఉంటాడు. చేపట్టిన కార్యాలలో సిద్ధి, సంపద, సమృద్ధి, విజయాన్ని ప్రసాదించే రూపం.

**8. ఉచ్ఛిష్ట గణపతి**

నీలవర్ణంతో శక్తిసమేతంగా దర్శనమిచ్చే విశిష్ట తాంత్రిక రూపం. వీణ, దానిమ్మ, నీలకమలం, వరికంకులు, అక్షమాల మొదలైనవి ధరించి ఉంటాడు. వాక్సిద్ధి, సంగీత--సాహిత్య ప్రతిభ, మంత్రవిద్య, అంతర్ముఖ జ్ఞానానికి ప్రతీక. ఈ రూపానికి సంబంధించిన ప్రత్యేక ఉపాసన గురుముఖంగా చేయడం సంప్రదాయం.

**9. విఘ్న గణపతి**

సువర్ణకాంతితో ఎనిమిది చేతుల్లో శంఖం, చక్రం, పాశం, అంకుశం, చెరకువిల్లు, పుష్పబాణాలు, దంతం, పరశువు మొదలైనవి ధరించి ఉంటాడు. విఘ్నాలను నియంత్రించి, కార్యసాఫల్యానికి మార్గాన్ని సుగమం చేసే రూపం.

**10. క్షిప్ర గణపతి**

భక్తుల ప్రార్థనలకు త్వరగా స్పందించే గణపతి రూపం. దంతం, పాశం, అంకుశం, కల్పలతను చేతుల్లో ధరించి, తొండంతో రత్నకలశాన్ని పట్టుకొని ఉంటాడు. తక్షణ సహాయం, కోరికల నెరవేర్పు, ఆకస్మిక ఆపదల నుంచి రక్షణను సూచిస్తాడు.

**11. హేరంబ గణపతి**

ఐదు ముఖాలు, పది చేతులతో సింహవాహనంపై దర్శనమిచ్చే మహిమాన్విత రూపం. అభయ--వరద ముద్రలతో పాటు పాశం, అంకుశం, పరశువు, దంతం, మోదకం మొదలైనవి ధరించి ఉంటాడు. ''హేరంబుడు'' అంటే బలహీనులను, నిస్సహాయులను రక్షించేవాడు అనే భావం. హేరంబ గణపతి రూపం

**12. లక్ష్మీ గణపతి**

సిద్ధి--బుద్ధి శక్తులతో కలిసి దర్శనమిచ్చే శుభప్రద రూపం. దానిమ్మ, కల్పలత, ఖడ్గం, అంకుశం, పాశం, రత్నకలశం మొదలైనవి ధరించి వరదముద్రతో అనుగ్రహిస్తాడు. జ్ఞానంతో కూడిన ఐశ్వర్యం, సౌభాగ్యం, సంపద, సమృద్ధిని సూచిస్తాడు.

**13. మహా గణపతి**

త్రినేత్రుడై, చంద్రకళను ధరించి, శక్తిసమేతంగా ఎర్రని తేజస్సుతో దర్శనమిస్తాడు. పది చేతుల్లో దానిమ్మ, గద, చెరకువిల్లు, చక్రం, పద్మం, పాశం, వరికంకులు, రత్నకలశం మొదలైనవి ఉంటాయి. సర్వశక్తులు సమన్వయమైన గణపతి పరిపూర్ణ స్వరూపమే మహాగణపతి.

**14. విజయ గణపతి**

మూషికవాహనంపై వేగంగా పయనిస్తూ దర్శనమిచ్చే ఎర్రని





గణపతి. నాలుగు చేతుల్లో దంతం, పాశం, అంకుశం, మామిడిపండును ధరించి ఉంటాడు. పోటీలు, వివాదాలు, పరీక్షలు, కార్యప్రయత్నాలలో విజయాన్ని ప్రసాదించే రూపం.

**15. నృత్య గణపతి**

కల్పవృక్షం క్రింద ఆనందంగా నాట్యం చేస్తున్న పసిడి వర్ణ గణపతి. పాశం, అంకుశం, దంతం, పరశువు లేదా మోదకాన్ని ధరించి ఉంటాడు. లలితకళలు, నాట్యం, సంగీతం, సృజనాత్మకత, ఆనందానికి అధిదేవతగా భావిస్తారు.

**16. ఊర్ధ్వ గణపతి**

శక్తిసమేతంగా బంగారు కాంతితో దర్శనమిచ్చే ఎనిమిది చేతుల గణపతి. చెరకువిల్లు, పుష్పబాణం, పద్మం, నీలోత్పలం, వరికంకులు, గద, దంతం మొదలైనవి ధరించి ఉంటాడు. ''ఊర్ధ్వ'' అంటే పైకి ఎదగడం; అందువల్ల ఈ రూపం ఆధ్యాత్మిక ఉన్నతి, చైతన్య వికాసం, జీవశక్తి ఉద్ధరణకు ప్రతీక.

ఈ షోడశ రూపాలు బాల్యం నుంచి పరిపూర్ణత వరకు, భక్తి నుంచి శక్తి వరకు, విద్య నుంచి విజయసిద్ధి వరకు మానవజీవితంలోని సమస్త పార్శ్వాలను ప్రతిబింబిస్తాయి. అందువల్ల గణపతి కేవలం విఘ్ననాశకుడు మాత్రమే కాకుండా- జ్ఞానం, శక్తి, కళ, సంపద, రక్షణ, విజయం, పరమానందాలను ప్రసాదించే సంపూర్ణ దైవస్వరూపుడు. ■




**జగదీశ్వరునకు జన్మిచ్చు తల్లిగా**
**నేమినోము నోచెనీ యశోద**
**పుత్రుడనుచు నతని బోషించు తండ్రిగా**
**నందుడేమిసేసె నందితాత్మ** (భాగవతం)

"యోగివర్యా! జగదీశ్వరుడైన పరమాత్మకే స్తన్యాన్ని ఇచ్చిన తల్లి యశోదాదేవి ఎలాంటి నోములను గత జన్మలలో నోచిందో కదా! అలాగే శ్రియఃపతియైన స్వామిని పుత్రుడుగా పోషించిన తండ్రి నందుడు ఎలాంటి సుకృతియోకదా!" అని పరీక్షిత్తు శుకమహర్షితో అంటూ యశోదానందుల అదృష్టానికి ఆశ్చర్యం, ఆనందాన్ని వ్యక్తం చేశాడు.

నిజంగా ఈ ఆశ్చర్యానికి అర్థం ఉంది. ధర-ద్రోణులు పుణ్య దంపతులు. కాని సంతానం లేదు. శ్రీహరిని గూర్చి తపమాచరించారు. అయినా ఫలితం లేదు. చివరకు అగ్నికుండంలో పడి ప్రాణాలు వదిలారు. అప్పుడు ఆకాశవాణి "మీరు తప్పక గోవిందునకు తల్లిదండ్రులు కాగలరు. మీ పెంపకంలోనే అచ్యుతుడు అమేయ మహిమాన్వితుడు కాగలడు" అని పలికిందట. ఆనాటి తపం, జపం, ధ్యానం, పరితాపాల పరిణతితో స్వామి యశోదానందుల పెంపుడు బిడ్డయైనాడు. ముంగిట ముత్యమైనాడు.

శ్రీహరి భక్తి, నామసంకీర్తన, మంత్రానుష్ఠానం, కథాశ్రవణం మొదలయినవి బహు ఫలప్రదాలు. స్వామి లీలలే అనూహ్యాలు. ఆనంద సుందర తరంగాలు. అయితే అవతార పురుషుడైనా భువికి రావాలంటే అమ్మ గర్భావాసం చేయాల్సిందే. సృష్టి జీవులకు అమ్మే ఒక పరబ్రహ్మ పదార్థం. జీవుల చరిత్రకు చరితకు మార్పు చేర్పులు లేని చిరునామా. అమ్మకు బిడ్డలపై ధ్యాస. నాన్నకు ఆశ. అమ్మది భాష నాన్నది యాస. మొత్తంగా నిజమైన అమ్మ లాలన, నమ్మకమైన నాన్న పాలనల ఫలితంగానే వ్రేలెడంత బిడ్డలు యేనుగంత అవుతారు. అర్భకుడైనా, అచ్యుతుడైనా అమ్మానాన్నల పెంపకానికి, పోషణకు అతీతులు కారు. ప్రతి స్త్రీమూర్తిలో అమ్మతనం రూపంలో ప్రకృతి శక్తియైన ఆదిశక్తి కొలువై ఉంటుందన్న పురాణ వచనం అక్షరసత్యం.

అయితే శ్రీహరి యంతటి దివ్యమూర్తికి తల్లిదండ్రులు కావడానికి ఒక యోగ్యత, భాగ్యత లేదా భాగ్యం పుణ్యమూర్తులైన జీవాత్మలకే చెల్లుతుంది. వారే పృశ్ని-సుతపుడు. ఈ దంపతులు మూడు యుగాలలో మూడు రూపాలలో శ్రీహరికి తల్లిదండ్రులుగా జన్మనిచ్చిన ధన్యజీవులు. వీరి తపో భాగ్య గరిమ, భక్తివిశ్వాసాలు, మహిమా విశేషాలు చూద్దాం.

సత్యయుగంలో స్వాయంభువ మన్వంతరంలో మహాపతివ్రత పృశ్ని. పృశ్ని అంటే అన్నం, వేదం, నీరు, అమృతం అని అర్థాలు. ఈ అన్నింటినీ వహించినవాడే పృశ్నిధరుడు, పృశ్నిగర్భుడు, పృశ్నిభద్రుడు అనబడతారు. ఆయనే అచ్యుతుడు

అవ్యయుడైన శ్రీపతి. పృశ్ని భర్త సుతపుడు. వీరికి సంతానం లేదు. బ్రహ్మగారి ప్రేరణతో ఈ దంపతులు శ్రీహరిని గూర్చి 12000 దివ్య సంవత్సరాలు ఘోర తపమాచరించారు. వీరి తపశ్చర్య కారణంగా, వీరి రూపాలు కాంతివంతమైనాయి. ఆ తరువాత వీరు స్వామి నామ జపాన్ని నిష్ఠగా, నియతితో, శ్రద్ధగా చేశారు. స్వామి దివ్యతత్త్వాన్ని సమీపించారు. ఆ తత్త్వాన్ని స్తుతిస్తోత్రాలతో పూజించి అంజలి ఘటించారు. అప్పుడు స్వామి కరుణించి "తిరమైన వరాలు కోరుకోనండి" అన్నారు. వైష్ణవ దివ్యమాయ వారిని క్రమ్మివేసింది. మోక్షం కావాలని అడగడానికి బదులుగా "స్వామీ! నీలాంటి కొడుకు కావాలి" అన్నారు. స్వామి "నాలాంటి కొడుకు ఎలా? నేనే మీకు బిడ్డగా జన్మిస్తా"నన్నాడు. ఫలితంగా పృశ్నిగర్భుడు అనే పేరుతో స్వామి వారికి బిడ్డగా జన్మించి, బ్రహ్మచర్య వ్రతం-ధర్మాచరణ విధివిధానాలను, ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని, సుజ్ఞానాన్ని లోకాలకు ప్రచారం చేశారు. విశ్వకల్యాణం స్వామి ధ్యేయం కదా!

అనంతరం త్రేతాయుగంలో ఈ పృశ్ని సుతపులే అదితి, కశ్యపులుగా తిరిగి జన్మించారు. అదితి కుమారులే ఆదిత్యులు, దేవతలు. అయితే రాక్షసుల వలన అదితి సంతానం దేవతలకు కష్టాలు వచ్చాయి. అందునా సత్యసంధుడు, ధర్మనిరతుడైన దానవ రాజు బలిచక్రవర్తి రూపంలో దేవతలకు ఇబ్బందులు వచ్చాయి. బలికి జాతి సహజమైన మదం తలకెక్కింది. అహంకారంతో అమరావతిని ఆక్రమించుకొన్నాడు. దేవేంద్రాది దేవతలు చెట్టుకొకరుగా పలాయనం చిత్తగించారు. కన్నకడుపుగాన అదితి దుఃఖ మగ్నురాలయింది. అప్పుడు భర్త కశ్యపుని సలహా మేరకు శ్రీహరిని ప్రార్థిస్తూ "పయోభక్షణ వ్రతం" ఆచరించింది. అదితి భక్తియుక్త వ్రతానికి సంతుష్టుడైన శ్రీహరి ప్రత్యక్షమై "అమ్మా! నేనే నీకు బిడ్డగా జన్మించబోతున్నాను. నీ ఒడిలో బిడ్డగా ఆడుకోవడానికి బహు ముచ్చటపడుతున్నాను. నీ బాధలు తీరతాయి. లోక సంరక్షణ కల్గుతుంది" అని చెప్పి అదృశ్యుడైనాడు.



నిజానికి సాధుసజ్జన రక్షణ, దుష్టదుర్జన శిక్షణ, ధర్మసంస్థాపనే ధ్యేయంగా, విశ్వశ్రేయంగా స్వామి అవతారాలు ధరిస్తాడు. ఫలితంగానే వామనునిగా మరుగుజ్జు రూపంలో, సుజ్ఞానపు దీప్తితో స్వామి అవతరించాడు. పుట్టి నేర్చాడో, పుట్టక నేర్చాడో ఈ పొట్టి వడుగు పొట్టనిండా మాయలే, మహిమలే. మాటల చమత్కారంతో బలిని మూడడుగుల నేలను దానమడిగాడు. చూస్తుండగనే ఇంతవాడంతవాడై, బ్రహ్మాండం అంత పెరిగి, రెండు అడుగులతో భూమ్యాకాశాలను ఆవరించి, మూడవ అడుగు బలి శిరంపై మోపాడు. బలిని సుతల లోకానికి పంపి, ఎక్కిన గర్వాన్ని, మదాన్ని స్వామి అణచాడు. దేవతలకు తిరిగి అమరావతిని ఇచ్చాడు. భక్తితో, సేవతో ఒప్పించాలి. మెప్పించాలి స్వామిని. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అనే చిన్న మంత్రంతో ఏదైనా సాధించవచ్చు. ఇక్కడే స్వామికి మాతృత్వంపై గల మమకార పూజ్యతలు కూడా వ్యక్తమవుతున్నాయి.

వామనుడు బలి చక్రవర్తి యాగశాలకు బుడిబుడి నడకతో వస్తున్నాడు. పెదవులపై చిరునగవులు, ముఖంలో దివ్యమైన కాంతి, చూడ్కులు చురుకుగా ఉన్నాయి. మాటలు ముగ్ధమనోహరం. కలుపుగోలుతనం. స్వామి వైఖరిని బలిచక్రవర్తి కుమార్తె రత్నమాల చూచింది. వైష్ణవ మాయామోహం ఆమెను ముంచేసిందట. అప్పుడామె "ఈ బాలుడు ఎంత బాగున్నాడు. ఎంత ముచ్చటగా ఉన్నాడు. ఎంత మోహనంగా ఉన్నాడు. ఇలాంటి వానికి తల్లినై స్తన్యాన్ని ఇచ్చే భాగ్యం వస్తే అదికదా జన్మధన్యం" అనుకొందట. సర్వాంతర్యామి స్వామి. ఆమె అభిప్రాయానికి, తల్లితనానికి ముగ్ధుడై 'తథాస్తు' అన్నాడట. తరువాత స్వామి త్రివిక్రమ స్ఫూర్తితో బలిని పాతాళానికి పంపించాడు. అది చూచిన రత్నమాలకు కన్నులు ఎరుపెక్కాయి. కోపంతో మనోబుద్ధులు స్వాధీనం తప్పాయి. "ఇలాంటి వానికి విషయుక్తమైన స్తన్యాన్నిచ్చి చంపాలి" అని భావించిందట. స్వామి అందుకు కూడా 'తథాస్తు' అన్నాడు. అదే ద్వాపర యుగంలో స్వామి దేవకీ వసుదేవులకు జన్మించి, యశోదానందుల ఇంట పెరుగుతుంటే రత్నమాల పూతన అనే రాక్షసి రూపంలో వచ్చింది. బాలకృష్ణునకు పాలిస్తూ కసి తీర్చుకొంటున్నట్లు తమకంతో కనులు మూసుకొంది. స్వామి స్తన్యంతో పాటు ఆమె ప్రాణవాయువులను ఆస్వాదించేశాడు. అయినా పార్థివ శరీరం చితిలో కాలుతుంటే సుగంధ పరిమళాన్ని స్వామి సంతరించారు. ఆమెకు వైకుంఠప్రాప్తిని కల్గించారు. ఇది శ్రీహరి నిజతత్త్వం. అమ్మతనానికి ఇచ్చిన గౌరవం. దేవకీ వసుదేవులు కూడా పృశ్ని-సుతపులే. ఇది మూడవ జన్మ. ఈ మూడు జన్మలు పూర్తి కాగానే వారికి కూడా స్వామి సాయుజ్యాన్ని ఇచ్చారు.

భక్తికి మాత్రమే చిక్కేవాడు శ్రీహరి. ఈ కలియుగంలో స్వామి నామ సంకీర్తనలతోనే భవబంధ విముక్తిని పొందవచ్చు. సుతపుడు-పృశ్ని, అదితి-కశ్యపుడు, దేవకి-వసుదేవులు, యశోద-నందులు జన్మలు వేరు. జీవాత్మలు ఒక్కటే. పరమాత్మను విడువని వారు. పరమాత్మను చేరుకొన్నవారు. నారాయణ మంత్రంతో నారదుడు, విష్ణునామ సంకీర్తనతో ప్రహ్లాదుడు, భీష్ముడు, పరీక్షిత్తు తరించారు. మనమూ అదేబాటలో నడుద్దాం.

**- డా. కె.బి. రాజేంద్రప్రసాద్**




**వేదమంత్రాలను దర్శించిన జ్ఞానద్రష్టలు ఋషులు. తపస్సుతో సత్యాన్ని అన్వేషించిన ధర్మమూర్తులు ఋషులు. ప్రకృతి రహస్యాలను ప్రజాహితంగా మలిచిన ఆద్య పరిశోధకులు ఋషులు. గురుశిష్య పరంపరకు జీవం పోసిన జ్ఞానప్రదాతలు ఋషులు. గోత్ర వ్యవస్థకు మూలపురుషులు, సంస్కృతికి మార్గదర్శకులు ఋషులు. మనిషిని మాధవుని వైపు నడిపించిన మంత్రద్రష్టలు ఋషులు. వేదం నుంచి వైద్యం వరకు, యజ్ఞం నుంచి యోగం వరకు వారి ప్రజ్ఞ విస్తరించింది. అటువంటి మహర్షులను కృతజ్ఞతతో స్మరించే పవిత్రమైన తిథి ఋషి పంచమి. ఇది కేవలం ఉపవాసదినం కాదు; ఆత్మపరిశీలన, స్వాధ్యాయం, శుద్ధాచరణల సమన్వయం. మనకు లభించిన జ్ఞానసంపద వెనుకనున్న మహర్షులను నమస్కరించే సంస్కృతీ మహోత్సవం!**

భాద్రపద మాసం శుక్లపక్ష పంచమిని ఋషి పంచమిగా ఆచరిస్తారు. సాధారణంగా వినాయక చవితి మరుసటి రోజు ఈ వ్రతం వస్తుంది. విఘ్నాలను తొలగించే గణపతిని చతుర్థినాడు పూజించిన అనంతరం, మనలో జ్ఞానదీపాన్ని వెలిగించిన ఋషులను పంచమినాడు ఆరాధించడం విశేషమైన ధార్మిక క్రమం.

హైదరాబాద్ ప్రాంతానికి సంబంధించిన 2026 పంచాంగ పట్టిక ప్రకారం ఋషి పంచమి 2026 సెప్టెంబర్ 15, మంగళ వారం వస్తుంది. తిథి... పూజాసమయాలు ప్రాంతానుసారం మారవచ్చు కనుక స్థానిక దృగ్గణిత పంచాంగం లేదా సంప్రదాయ సిద్ధాంతి సూచనను అనుసరించాలి.

**ఋషి అంటే ఎవరు?**

వేదసంప్రదాయంలో ఋషి అంటే కేవలం అడవిలో తపస్సు చేసుకునే ముని కాదు. వేదమంత్రంలోని సత్యాన్ని అంతర్దృష్టితో దర్శించినవాడు ''మంత్రద్రష్ట''. అందుకే వేదమంత్రాలకు ఋషి, ఛందస్సు, దేవతలను పేర్కొనే సంప్రదాయం ఏర్పడింది.

ఋషులు జ్ఞానాన్ని తమ వ్యక్తిగత సంపదగా దాచుకోలేదు. గురుశిష్య పరంపర ద్వారా తరతరాలకు అందించారు. యజ్ఞవిద్య, ధర్మశాస్త్రం, ఖగోళం, గణితం, వైద్యం, యోగం, వ్యాకరణం, సంగీతం, రాజనీతి, పర్యావరణ జీవనం... భారతీయ జ్ఞానవ్యవస్థలోని అనేక శాఖలకు ఋషిపరంపర పునాదిగా నిలిచింది.

మనిషి జన్మతోనే దేవతలకు, పితృదేవతలకు, ఋషులకు

ఋణపడి ఉంటాడని వైదిక భావన. ఋషులు అందించిన జ్ఞానాన్ని అధ్యయనం చేయడం, ఆచరించడం, తరువాతి తరాలకు అందించడం ద్వారా "ఋషి ఋణం" తీర్చుకోవాలని సంప్రదాయం సూచిస్తుంది. అందువల్ల ఋషి పంచమి కేవలం పూజ కాదు... స్వాధ్యాయానికి పునఃసంకల్పం.

### పూజనీయులు సప్తర్షులు

ప్రస్తుత వైవస్వత మన్వంతరానికి సంబంధించిన సప్తర్షులుగా సాధారణంగా ఈ ఏడుగురిని స్మరిస్తారు:

కశ్యపుడు, అత్రి, వసిష్ఠుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, జమదగ్ని, భరద్వాజుడు.

శ్రీమద్భాగవతంలో వీరి పేర్లు ఈ విధంగా పేర్కొనబడ్డాయి:

**కశ్యపో2త్రిర్వసిష్ఠశ్చ విశ్వామిత్రో2థ గౌతమః ।**
**జమదగ్నిర్భరద్వాజ ఇతి సప్తర్షయః స్మృతాః ॥**

(శ్రీమద్భాగవతం 8.13.5 మూలపాఠం)

కశ్యప మహర్షి: సృష్టివిస్తరణకు, జీవవైవిధ్యానికి ప్రతీకగా పురాణాలు కీర్తిస్తాయి.

అత్రి మహర్షి: తపస్సు, సత్యనిష్ఠ, అనసూయాదేవి పాతివ్రత్య మహిమతో ముడిపడిన మహర్షి.

వసిష్ఠ మహర్షి: బ్రహ్మజ్ఞానం, రాజధర్మం, గురుత్వం, సమత్వానికి ప్రతీక.

విశ్వామిత్ర మహర్షి: సంకల్పబలం, తపస్సు, ఆత్మోన్నతికి ఆదర్శం; గాయత్రీ మంత్ర ఋషిపరంపరతో ప్రసిద్ధి.

గౌతమ మహర్షి: ధర్మవిచారణ, నియమబద్ధ జీవనం, తర్క--జ్ఞాన పరంపరలకు ప్రతినిధి.

జమదగ్ని మహర్షి: తపోనిష్ఠకు, ఇంద్రియనిగ్రహానికి, భార్గవ పరంపరకు ప్రతీక.

భరద్వాజ మహర్షి: వేదాధ్యయనం, గురుకుల విద్యావ్యవస్థ, నిరంతర జ్ఞానాన్వేషణకు ప్రతీక.

కొన్ని ప్రాంతీయ పూజాపద్ధతుల్లో సప్తర్షులతో పాటు వసిష్ఠ మహర్షి ధర్మపత్ని అరుంధతీదేవిని కూడా ఆరాధిస్తారు. దాంపత్యనిష్ఠ, ధర్మసహచర్యం, కుటుంబజీవనంలో సమాన బాధ్యతలకు ఆమె ఆదర్శంగా నిలుస్తుంది.

### మన శరీరంలోనే సప్తర్షులు!

బృహదారణ్యక ఉపనిషత్తు సప్తర్షుల గురించి ఒక అద్భుతమైన అంతర్యాగ భావనను అందిస్తుంది. మన రెండు చెవులను గౌతమ-భరద్వాజులుగా, రెండు నేత్రాలను విశ్వామిత్ర-జమదగ్నులుగా, రెండు నాసికారంధ్రాలను వసిష్ఠ... కశ్యపులుగా, వాక్కు లేదా జిహ్వను అత్రిగా ప్రతీకీకరిస్తుంది.

ఈ ఉపనిషత్తు దృష్టిలో ఋషులు ఆకాశంలోనో, గతకాలంలోనో మాత్రమే లేరు. మన శ్రవణంలో, దర్శనంలో, శ్వాసలో,



వాక్కులో వారి ప్రజ్ఞ ప్రతిష్ఠితమై ఉంది. చెవులతో మంచిని వినడం, కళ్లతో సత్యాన్ని దర్శించడం, శ్వాసను నియంత్రించడం, నాలుకతో హితవాక్యాన్ని పలకడం... ఇదే అంతరంగ ఋషిపూజ.

### ఋషి పంచమి వ్రతకథ

ప్రచారంలో ఉన్న వ్రతకథను హేమాద్రి సంకలనంలో బ్రహ్మాండ పురాణోక్త కథగా ఉటంకిస్తారు. కథా రూపాంతరాలు ప్రాంతానుసారం కొంత భిన్నంగా కనిపిస్తాయి.

విదర్భ దేశంలో ఉత్తంగుడు అనే వేదవేత్త తన భార్య సుశీల, కుమారుడు, కుమార్తెతో నివసించేవాడు. వివాహమైన కొంత కాలానికే కుమార్తెకు వైధవ్యం సంభవిస్తుంది. ఆమె తల్లిదండ్రుల వద్దకు వచ్చి సేవానిరతమైన జీవితం గడుపుతుంది. ఒకరోజు ఆమెకు తీవ్రమైన శారీరక బాధ కలుగుతుంది. ఉత్తంగుడు ధ్యానదృష్టితో కారణాన్ని పరిశీలించగా, పూర్వ జన్మలో తెలియక చేసిన ఆచారలంఘనాలు, ఋషి పంచమి వ్రతాన్ని నిరాదరించడం ఇందుకు కారణమని కథ వివరిస్తుంది.

ఆమెకు సప్తర్షి పూజ, ఉపవాసం, కథాశ్రవణం, నియమాచరణలను ఉపదేశిస్తాడు. భక్తితో వ్రతాన్ని ఆచరించిన తరువాత ఆమె బాధల నుంచి విముక్తి పొందిందని వ్రతకథ ముగుస్తుంది. కథలోని శిక్షలు, పునర్జన్మ వర్ణనలు అక్షరార్థ తీర్పులుగా కాకుండా అజ్ఞానం, అశ్రద్ధ, అపరిశుభ్రత వల్ల కలిగే బాధలను తెలియజేసే పూర్వకాల ధార్మిక ప్రతీకలుగా గ్రహించాలి. ఋషి పంచమి వ్రతకథ

### రజస్వలత్వం... సంప్రదాయం, సమకాలీన అవగాహన

పురాతన వ్రతకథలు ఋషి పంచమిని ప్రధానంగా రజస్వల సమయంలో తెలియక జరిగిన ఆచారలోపాలకు ప్రాయశ్చిత్తంగా వివరిస్తాయి. అయితే ఋతుక్రమం స్త్రీ శరీరంలో జరిగే సహజమైన జీవప్రక్రియ. అది పాపం కాదు; స్త్రీ అపవిత్రురాలు కాదు. ఆమెను అవమానించడం, భయపెట్టడం లేదా సామాజికంగా దూరం చేయడం ఈ పర్వదినపు ఆధ్యాత్మిక లక్ష్యంగా భావించరాదు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ సంస్థలు కూడా రుతుక్రమాన్ని గౌరవం, పరిశుభ్రత, ఆరోగ్యం, సరైన సమాచారం అనే దృష్టితో చూడాలని; దానిపై ముద్రలు, అపోహలు, వివక్ష తొలగాలని స్పష్టం చేస్తున్నాయి.

అందువల్ల ఋషి పంచమి వ్రతంలోని "శుద్ధి"ని శరీరంపై నిందగా కాకుండా మనస్సు, మాట, ప్రవర్తన, పరిసరాలు, ఆహారం, ఆలోచనలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే విస్తృత సందేశంగా స్వీకరించాలి.

### సరళమైన పూజావిధానం

సంప్రదాయాలు ప్రాంతానుసారం మారుతాయి. కుటుంబ పురోహితులు లేదా ఆచార్యుల సూచనకు ప్రాధాన్యం ఇవ్వాలి. సాధారణంగా ఈ క్రమాన్ని అనుసరించవచ్చు:

ఉదయం స్నానం చేసి శుభ్రమైన వస్త్రాలు ధరించాలి. పూజాస్థలాన్ని శుభ్రపరచి ముగ్గు వేసి దీపం వెలిగించాలి. ముందుగా పసుపు గణపతిని లేదా గణపతి విగ్రహాన్ని పూజించాలి. కలశాన్ని ప్రతిష్ఠించి గంగ, యమునాది పుణ్యనదులను ఆవాహన చేయాలి. ఏడు తమలపాకులు లేదా ఏడు బియ్యపు రాశులపై సప్తర్షులను ఆవాహన చేయవచ్చు. ప్రాంతీయ సంప్రదాయం ఉంటే అరుంధతీదేవికి ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేయాలి. గంధం, అక్షతలు, పుష్పాలు, ధూపం, దీపం, ఫలాలు, నైవేద్యంతో పూజించాలి.

ప్రతి మహర్షి పేరుతో "ఓం కశ్యపాయ నమః", "ఓం అత్రయే నమః" మొదలైన నామమంత్రాలను సమర్పించాలి. సమష్టిగా "ఓం సప్తర్షిభ్యో నమః" అని జపించాలి. ఋషి పంచమి వ్రతకథను చదవాలి లేదా వినాలి. స్వాధ్యాయం, గురువందనం, అన్నదానం లేదా విద్యార్థులకు పుస్తకదానం చేయాలి. పూజా సామగ్రిని జలాశయాల్లో వేయకుండా పర్యావరణహితంగా తొలగించాలి.

ఉపవాసాన్ని ఆరోగ్యస్థితిని బట్టి నిరాహారంగా, ఫలాహారంగా లేదా సాత్త్విక ఏకభుక్తంగా ఆచరించవచ్చు. గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కఠిన ఉపవాసానికి బదులు నామస్మరణ--స్వాధ్యాయాలకు ప్రాధాన్యం ఇవ్వడం శ్రేయస్కరం.



### పంచమి తిథిలోని అంతరార్థం

పంచమి సంఖ్య పంచభూతాలను, పంచజ్ఞానేంద్రియాలను, పంచకర్మేంద్రియాలను గుర్తుచేస్తుంది. శరీరం పంచభూతాలతో నిర్మితమైంది; ప్రపంచాన్ని మనం పంచజ్ఞానేంద్రియాల ద్వారా గ్రహిస్తాం. ఈ ఇంద్రియాలు నియమాన్ని కోల్పోతే అశాంతి; జ్ఞానంతో నడిస్తే ఋషిత్వం.

అందుకే ఋషి పంచమి మనకు ఐదు సంకల్పాలను అందిస్తుంది:

శ్రవణశుద్ధి: అపవాదులు కాకుండా సత్యాన్ని వినాలి.

దృష్టిశుద్ధి: దోషదర్శనం కాకుండా దైవత్వాన్ని దర్శించాలి.

వాక్శుద్ధి: కఠినతకు బదులు హితవాక్యాన్ని పలకాలి.

ఆహారశుద్ధి: మితమైన, సాత్త్వికమైన ఆహారాన్ని స్వీకరించాలి.

ఆచరణశుద్ధి: తెలిసీ తెలియక చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి.

### నేటి తరానికి ఋషి పంచమి సందేశం

ఋషులను పూజించడం అంటే వారి చిత్రాలకు పూలు సమర్పించడం మాత్రమే కాదు. వారు చూపిన జ్ఞానమార్గాన్ని కొనసాగించడమే నిజమైన పూజ. ప్రతిరోజూ కొంత శాస్త్రాధ్యయనం చేయడం, గురువులను గౌరవించడం, గ్రంథాలను పరిరక్షించడం, పిల్లలకు సంస్కృతిని నేర్పడం, ప్రకృతిని కాపాడటం---ఇవన్నీ ఆధునిక ఋషి వందనాలే.

ఋషులు అరణ్యాన్ని ఆశ్రమంగా, ప్రకృతిని పాఠశాలగా, జీవితాన్ని యజ్ఞంగా చూశారు. నదులను కలుషితం చేయకుండా, వృక్షాలను విచక్షణారహితంగా నరకకుండా, జీవజాలాన్ని హింసించకుండా ఉండటం కూడా వారి వారసత్వానికి మనం చూపే గౌరవమే.

ఋషి పంచమి మనలోని అజ్ఞానాన్ని కడిగివేసి జ్ఞానాన్ని వెలిగించే రోజు. తెలిసీ తెలియక చేసిన తప్పులను అంగీకరించి, వాటిని పునరావృతం చేయకుండా జీవనాన్ని సంస్కరించుకునే అవకాశం. ఇది స్త్రీని నిందించే పర్వం కాదు, స్త్రీతో సహా ప్రతి మనిషి గౌరవాన్ని కాపాడుతూ శుద్ధమైన, నియమబద్ధమైన, జ్ఞానపూర్వకమైన జీవనాన్ని స్వీకరించే సంకల్పదినం.

ఋషులను స్మరించడం అంటే గతాన్ని మాత్రమే పూజించడం కాదు; వారు ప్రసాదించిన జ్ఞానాన్ని వర్తమానంలో జీవించి, భావితరాలకు అందించడం.

స్వాధ్యాయమే ఋషిపూజ... సద్బుద్ధియే ఋషిప్రసాదం... జ్ఞానపరంపర పరిరక్షణమే నిజమైన ఋషి ఋణ విమోచనం!

ఓం సప్తర్షిభ్యో నమః।




# విద్వన్మూర్తుల సమాగమం...విద్వద్గోష్ఠుల సమాహారం



**అది రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన రవీంద్రభారతీ ప్రాంగణం... తెలంగాణ నలుమూలల నుంచి విచ్చేసిన వేద పండితులు, సిద్ధాంతులు, పంచాంగకర్తలతో ఆ ప్రాంగణమంతా ఒక ఆధ్యాత్మిక కాంతులీనే దివ్య వేదికను తలపిస్తోంది. రాబోయే ప్లవంగ నామసంవత్సరంలో 'దసరా ఏ రోజున జరుపుకోవాలి?', 'దీపావళి లక్ష్మీపూజకు ప్రదోషకాల ముహూర్తం ఏది?', 'శ్రీరామనవమి ఎప్పుడు?' -- ఇలా రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలతో ప్రత్యక్ష సంబంధమున్న ఎన్నో అంశాలను చర్చిందేకు సిద్ధమవుతున్న ఒక చారిత్రాత్మక ఘట్టానికి ఆ ప్రాంగణం సాక్ష్యంగా నిలిచింది! రెండురోజులపాటు జరిగిన సభలో తెలంగాణ ఆధ్యాత్మిక, ధార్మిక, శాస్త్ర, సాంస్కృతిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఒక చరిత్రాత్మక అధ్యాయం ఆవిష్కృతమైంది. వేదం, జ్యోతిషం, సిద్ధాంతం, ఆగమం, ధర్మశాస్త్రంతోపాటు, సంస్కృతాంధ్ర సాహిత్యాలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ 'తెలంగాణ విద్వత్సభ దశాబ్ది మహోత్సవాలు' అంగరంగ వైభవంగా జరిగాయి.**



**అప్పాల శ్యామప్రణీత్ శర్మ**

ఆగస్టు 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లోని ప్రతిష్మాత్మక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఈ కార్యక్రమాలు సాగాయి. కాల పరిమితిలో ఇవి రెండు రోజులే అయినప్పటికీ, నిర్వహించిన నాలుగు ప్రధాన శాస్త్రసదస్సులు, రెండు విడతల విద్వత్సమ్మేళనాలు, విశిష్ట గ్రంథావిష్కరణలు, పురస్కార ప్రదానాలతో ఈ ఉత్సవం ఒక మహాయజ్ఞాన్ని తలపించింది. గతపదేళ్ళుగా విద్వత్సభ అందించిన సేవలకు ఇది పట్టాభిషేకంగా నిలిచింది.

### సభ ప్రధాన లక్ష్యాలు, ఉద్దేశాలు

తెలంగాణ విద్వత్సభ ఆవిర్భావం వెనుక ఒక ఉన్నతమైన ధార్మిక సంకల్పం ఉంది. తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి ఉన్న సిద్ధాంతులు, పంచాంగకర్తలు, వేద పండితులు, స్మార్త-ఆగమ, ధర్మశాస్త్రవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, శాస్త్ర చర్చలకు, సమన్వయానికి అవకాశం కల్పించడం.

తిథులు, నక్షత్రాలు, గ్రహణాలు, మాస పరిమాణాలు, పండుగల ఆచరణలో సిద్ధాంతులు 'ధర్మసింధు', 'నిర్మాణ సింధు' ఇత్యాది గ్రంథాల ప్రాతిపదికన ఏకగ్రీవంగా కాల నిర్ణయం చేయడం.

పండుగల సెలవులు, ముహూర్తాలు, విశేష పర్వదినాల తేదీలపై ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ ఎటువంటి సందిగ్ధత, గందరగోళం కలగకుండా శాస్త్రీయ ప్రమాణాలతో కూడిన స్పష్టతనివ్వడం.

**దశాబ్ద కాలంలో సాధించిన విశిష్ట విజయాలు**

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే అన్ని ప్రధాన పండుగలు (ఉగాది, దసరా, దీపావళి, సంక్రాంతి మొదలైనవి), పర్వదినాల తేదీలను విద్వత్సభ తన సమావేశాలలో చర్చించి ఖరారు చేస్తోంది. దేవాదాయ-ధర్మాదాయ శాఖ మరియు ప్రభుత్వ యంత్రాంగం ఈ నిర్ణయాలనే ప్రామాణికంగా తీసుకుని అధికారిక క్యాలెండర్లు, సెలవులను ప్రకటిస్తున్నాయి. వివిధ శాఖలతో నిరంతరం సమన్వయం సాధిస్తూ, ధార్మిక విషయాల్లో ప్రభుత్వానికి అత్యున్నత సలహాదారుగా రూపుదిద్దుకుంది. వివిధ రంగాలు, శాస్త్రాల్లో విశేష సేవలందించిన పండితులను గుర్తించి పురస్కారాలతో గౌరవించింది.

**'విద్వత్సభ సంహిత.. దశాబ్ది దీపిక' ఆవిష్కరణ**

దశాబ్ది మహోత్సవాల సభ తొలిరోజున పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామివారి కరకమలాల మీదుగా జ్యోతిప్రకాశనంతో ప్రారంభమైంది. తెలంగాణ విద్వత్సభ అధ్యక్షులు శ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి అధ్యక్షతన ప్రారంభ సభ కొనసాగింది. ఈ సందర్భంగా పదేళ్ల విద్వత్సభ ప్రస్థానాన్ని క్రోడీకరిస్తూ రూపొందించిన 'విద్వత్సభ సంహిత--దశాబ్ది దీపిక' విశిష్ట సంచికను ఆవిష్కరించారు. ఇంకా ఈ సభలో పాల్గొన్న ప్రముఖులలో ఎండోమెంట్ కమీషనర్, శ్రీహనుమంతరావు, తెలంగాణ బ్రాహ్మణపరిషత్ ఛైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**జ్యోతిషశాస్త్ర సదస్సు**

మొదటి రోజు ఉదయం డాక్టర్ సాగి కమలాకరశర్మ గారి అధ్యక్షతన సాగిన జ్యోతిషశాస్త్ర సదస్సులో నలుగురు వక్తలు పాల్గొన్నారు.

కొడవటిగంటి శ్రీనాథశర్మ - కొడవటిగంటి మహాదేవశర్మ (సంస్కృత సోదరులు): 'ప్రవాస భారతంలో ధర్మ సంస్థాపన -



సాంస్కృతిక ముద్ర' అనే అంశంపై ప్రసంగిస్తూ, అమెరికా తదితర విదేశాలలో స్థిరపడిన భారతీయ కుటుంబాలు సంస్కృతాభ్యాసం, భగవద్గీతా పారాయణం, అవధానాలు మరియు పండుగల నిర్వహణ ద్వారా సనాతన ధర్మ మూలాలను కాపాడుకుంటున్న తీరును వివరించారు.

డాక్టర్ వై.వి. రాజ్యలక్ష్మి (నాగపూర్): 'జ్యోతిర్వైద్యం ప్రాముఖ్యత'పై మాట్లాడుతూ, జ్యోతిర్వైద్యం ఆధునిక వైద్యానికి పోటీ కాదని, వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితిపై ముందస్తు జాగ్రత్త వహించడానికి సహాయక పరిజ్ఞానంగా తోడ్పడుతుందని తెలిపారు.

శ్రీమతి ఎన్. ప్రతిభ: 'జ్యోతిషం: ఫలితాలు -- శాస్త్రోక్త పరిహారాలు - పండితుల పాత్ర' అనే అంశంపై మాట్లాడారు. పరిహారాలు ఆడంబరరహితంగా, భయాన్ని పోగొట్టేలా ఉండాలని నొక్కిచెప్పారు.

శ్రీ జ్వాలా సోమనాథశర్మ: 'ఆధునిక కాలంలో జ్యోతిష ప్రాధాన్యత - సామాజిక ప్రభావం' గురించి వివరించారు.

**ఆగమశాస్త్ర సదస్సు**

మొదటిరోజు మధ్యాహ్నం చెప్పెల హరినాథశర్మ సభాధ్యక్షతన జరిగిన ఆగమశాస్త్ర సదస్సులో ముగ్గురు వక్తలు ఆగమాల గురించి వివరించారు.

డాక్టర్ చిలకపాటి విజయరాఘవాచార్యులు: 'ఆలయాలు -- ఆగమాలు' అనే అంశంపై మాట్లాడుతూ, దేవాలయాలు








వాస్తు, శిల్పం, మంత్రం, సంగీతం, సామాజిక విజ్ఞానాల సమ్మేళనంతో నిర్మితమైన పవిత్ర వ్యవస్థలని వర్ణించారు.

శ్రీ కాకునూరు సూర్యనారాయణమూర్తి: 'ఆలయాలు -- ధర్మరక్షణ' అనే అంశంపై ప్రసంగిస్తూ, ప్రాచీన కాలం నుండి గ్రామీణ వ్యవస్థల్లో ధర్మరక్షణకు ఆలయాలు ఎలా నిలబడ్డాయో వివరించారు.

శ్రీ అప్పాల శ్యామ్ ప్రణీత్ శర్మ: 'గ్రామ దేవతలు -- పుట్టుపూర్వోత్తరాలు' అనే అంశంపై ప్రసంగిస్తూ గ్రామదేవతల ఆవిర్భావం, పురాణ, ఆగమ, తంత్రాదులలో గ్రామదేవతల ప్రస్తావనలు, ఉత్సవాలు, గ్రామదేవతల ఆరాధనల వెనుక ఉన్న సామాజిక రక్షణ భావనను, సనాతనధర్మంలో గ్రామదేవతల పాత్రను విశ్లేషించారు.

### సిద్ధాంతుల సమావేశం

సాయంత్రం జరిగిన సమావేశంలో సిద్ధాంతులు మరియు పంచాంగకర్తలు రాబోయే శ్రీ ప్లవంగ నామ సంవత్సరంలోని పండుగల తేదీలను ధర్మసింధు, నిర్ణయసింధు ప్రమాణాల ఆధారంగా చర్చించి నిర్ణయించారు. ఖగోళ విజ్ఞానాన్ని, గ్రహసంచారాలను సంగీత వ్యాఖ్యానాలు, ప్రదర్శనల ద్వారా కళాత్మకంగా ప్రజలకు అందించిన 'జ్యోతిస్సంధ్య' కార్యక్రమంతో తొలిరోజు ముగిసింది.

### రెండోరోజు కార్యక్రమాలు

డాక్టర్ శంకరమంచి రామకృష్ణశాస్త్రి సిద్ధాంతి ఆధ్వర్యంలో సుమారు ముప్పై మంది సిద్ధాంతులు ఏకకంఠంతో చేసిన శ్రీ సూర్యసిద్ధాంత పారాయణం ఆ రోజటి కార్యక్రమాలకు నాందిగా నిలిచింది.

### జ్యోతిష సిద్ధాంత సదస్సు

శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి సభాధ్యక్షతన జ్యోతిష సిద్ధాంత సదస్సు జరుగగా, ఆత్మీయ అతిథిగా శ్రీ చికిలి వెంకటేశ్వరశాస్త్రి సిద్ధాంతి హాజరయ్యారు.

డాక్టర్ శంకరమంచి రామకృష్ణశాస్త్రి సిద్ధాంతి: 'ఖగోళ గణనల్లో సూర్యసిద్ధాంత ప్రామాణికత' గురించి లోతుగా వివరించారు.

శ్రీమాన్ సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి: 'సిద్ధాంత -- పురోహిత సమాజ సమన్వయం' పై మాట్లాడుతూ, కాలనిర్ణయం చేసే సిద్ధాంతులకు, దానిని ఆచరణలోకి తెచ్చే పురోహితులకు మధ్య సమన్వయం అవసరమని తెలిపారు.

డాక్టర్ శంకరమంచి శివశర్మ సిద్ధాంతి: 'ఆధునిక సాంకేతికత -- పంచాంగ నిర్మాణం' అనే అంశంపై స్పందిస్తూ, ఖగోళ సాఫ్ట్‌వేర్‌లు సహాయక సాధనాలు మాత్రమేనని, మూలగ్రంథ ప్రమాణమే ముఖ్యమని స్పష్టం చేశారు.

శ్రీ తూండ్ల కమలాకరశర్మ సిద్ధాంతి: 'పంచాంగ ముద్రణ -- దోషరాహిత్యం' యొక్క ప్రాధాన్యతను వివరించారు.

శ్రీ గుడి ఉమామహేశ్వర సిద్ధాంతి: 'వేదాంగ జ్యోతిషం -- విశిష్టత'ను విశ్లేషిస్తూ జ్యోతిషం వేదపురుషుని నేత్రమని వర్ణించారు.

### ధర్మశాస్త్ర సదస్సు

మధ్యాహ్న భోజన విరామానంతరం బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ సభాధ్యక్షత వహించగా ధర్మశాస్త్ర సదస్సు జరిగింది. మహామహోపాధ్యాయ డాక్టర్ దోర్బల ప్రభాకరశర్మ అతిథి ప్రసంగం చేశారు. పంచాంగ కర్తలకు ఉండవలసిన సంస్కృత పరిజ్ఞానం గురించి వివరించారు.

డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి: 'అర్చక -- పురోహితుల నిష్ఠ - నియమావళి' అనే అంశంపై నిష్ఠ, సమయపాలనల ఆవశ్యకతను ఉద్ఘాటించారు.

శ్రీ మాడుగుల శశిభూషణశర్మ సోమయాజి: 'వేదపాఠశాలలు -- సంస్కార కేంద్రాలు' పై ప్రసంగిస్తూ, వేదపాఠశాలలను

సంస్కార ప్రదాతలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

### సిద్ధాంతుల సమావేశం

సభకు హాజరైన సిద్ధాంతులందరూ రెండవవిడత శ్రీ ఆకెళ్ల జయకృష్ణశర్మ సిద్ధాంతి అధ్యక్షతన, శ్రీ ఈదురుగంటి మనోహరశర్మ సిద్ధాంతి సమన్వయంలో ప్లవంగ నామ సంవత్సరంలోని పండుగలు ఉత్సవాల తేదీలను శాస్త్రీయంగా సమీక్షించి ఖరారు చేశారు.

### విద్వత్సత్కారాలు

రాష్ట్రవ్యాప్తంగా ఆయా రంగాలలో ప్రతిభచూపిన విద్వన్మూర్తులను సన్మానించి తన ప్రత్యేకతను నిరూపించుకుంది విద్వత్ సభ. సత్కార గ్రహీతలకు వేదమంత్రాల ఘోష మధ్య నగదు, శాలువా, ప్రశంసాపత్రంతో పాటుగా 'గో ప్రతిమలను' అందజేశారు.

జీవనసాఫల్య పురస్కారం: సుప్రసిద్ధ విద్వాంసులు బ్రహ్మశ్రీ రుక్కాభట్ల నరసింహస్వామి.

విశిష్ట ప్రతిభా పురస్కారాలు:

వేదం: బ్రహ్మశ్రీ గట్టు నరహరిశర్మ అవధాని

స్మార్తాగమం: బ్రహ్మశ్రీ రాంపల్లి నారాయణశర్మ అవధాని, బ్రహ్మశ్రీ యల్లంభట్ల సీతారామశాస్త్రి,

పంచాంగం: బ్రహ్మశ్రీ ఆకెళ్ల జయకృష్ణశర్మ సిద్ధాంతి, బ్రహ్మశ్రీ బోర్పట్ల రాఘవేంద్రాచార్య సిద్ధాంతి, బ్రహ్మశ్రీ శాస్త్రుల కృష్ణమూర్తిశర్మ సిద్ధాంతి

సాహిత్యం: శ్రీమాన్ పెరంబుదూరు డాక్టర్ శ్రీరంగాచార్య, బ్రహ్మశ్రీ గౌరీభట్ల సత్యనారాయణశర్మ

ఆగమం: శ్రీమాన్ కోదండరామాచార్యులు

శాస్త్రం: బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ

ధర్మప్రచారం: బ్రహ్మశ్రీ మదునూరి వెంకటరమణశర్మ, బ్రహ్మశ్రీ బోర్పట్ల హనుమంతాచార్య

### మహోత్సవాల్లో ఆవిష్కృతమైన విశిష్ట గ్రంథాలు





రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ విద్వత్ సభలో ఐదు గ్రంథాలను లోకార్పణం చేశారు.

1. 'విద్వత్సభ సంహిత--దశాబ్ది దీపిక': పదేళ్ల విద్వత్సభ చరిత్ర, పరిశోధనాత్మక వ్యాసాల సమాహారం.
2. 'సూర్యసిద్ధాంతం': భారతీయ ఖగోళ శాస్త్రం, గ్రహగణితం, గ్రహణ కాలనిర్ణయాలకు మూలమైన మహాగ్రంథం.
3. 'సర్వతోభద్ర చక్రం': నక్షత్ర, రాశి, వర్ణ, తిథి సమన్వయంతో కాలబలాన్ని గణించే ప్రాచీన జ్యోతిష చక్ర పద్ధతి గ్రంథం.
4. 'త్రిభాషా సంధ్యావందనం': సంస్కృతం, తెలుగు, ఆంగ్ల భాషల్లో అర్థవంతంగా రూపకల్పన చేసిన గ్రంథం.
5. 'మనోన్మనః -- ఆనందం వైపు అడుగులు': శ్రీ వడిగిచెర్ల వెంకటరమణశర్మ సిద్ధాంతి రచించిన ఆధ్యాత్మిక వికాస గ్రంథం.

అంగరంగ వైభవంగా జరగిన విద్వత్సభ దశాబ్ది ఉత్సవాలకు కర్త, కర్మ, క్రియ అంతా దర్శనం మాసపత్రిక సంపాదకులైన మరమాముల వెంకటరమణ శర్మ గారే! పీఠాధిపతులు మొదలుకొని రాష్ట్రవ్యాప్తంగా అనేక దేవాలయాల నుంచి వేద పండితులు, సిద్ధాంతులు, ప్రభుత్వ ఉన్నతాధికారులను ఒకే తాటిపైకి తెచ్చి, రెండు రోజుల పాటు ఐదు ప్రధాన సదస్సులు, పండుగల నిర్ణయం, గ్రంథావిష్కరణలు, సన్మానాలు, 'పురస్కారాల' ప్రదానం వంటి బహుముఖ కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించడం సామాన్యమైన విషయం కాదు. దీని వెనుక 'దర్శనం' ఆధ్యాత్మిక వార్తా పత్రిక సంపాదకులైన వెంకటరమణ శర్మ గారి దార్శనికత, నిర్వహణా సామర్థ్యం కొట్టొచ్చినట్లు కనిపించాయి.

విశిష్ట సమన్వయం: వివిధ సంప్రదాయాలు, భిన్న పంచాంగ లెక్కింపులు ఉండే సిద్ధాంతులను, పండితులను ఒకే వేదికపైకి తెచ్చి, వారి మధ్య ఆరోగ్యకరమైన శాస్త్ర చర్చలు జరిగి ఏకాభిప్రాయం కుదిరేలా సమర్థవంతమైన ప్రణాళిక ప్రదర్శించారు.

క్రమశిక్షణ- సమయపాలన: ప్రతి కార్యక్రమం ముందే అనుకున్న ప్రణాళిక ప్రకారం, ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలనతో సాగేలా పర్యవేక్షించారు. వీరి ప్రణాళికకు




వక్తలు కూడా సహకరించారు.

ఆత్మీయ ఆతిథ్యం : సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పండితులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా వసతి, భోజన వసతులు కల్పించడంతో పాటు, ప్రతి పండితుడికి సంప్రదాయబద్ధంగా నగదు, శాలువా, దశాబ్ది సంచిక అందజేసి గౌరవించారు.

ప్రభుత్వ యంత్రాంగంతో వారధి: సభ పూర్తయ్యాక ఈ సభలో ఆమోదించిన నిర్ణయాలను ప్రభుత్వ పెద్దలకు, దేవాదాయ-ధర్మాదాయ శాఖ అధికారులకు అందించి, ప్రభుత్వం- విద్వత్ సమాజం మధ్య ఒక వారధిగా నిలిచి, ఈ సభ నిర్ణయాలు అధికారికంగా అమలయ్యేలా కార్యదక్షతను నిరూపించుకున్నారు.

**తెలంగాణ విద్వత్సభ ప్రభావం**

తెలంగాణ విద్వత్సభ ఆధ్వర్యంలో ప్రముఖ సిద్ధాంతులు, పంచాంగకర్తలు మరియు వేద పండితులు ఒకే వేదికపైకి వచ్చిధర్మశాస్త్ర ప్రమాణాలకు, శాస్త్రీయ గణనలకు అనుగుణంగా విద్వత్సభ తీసుకున్న పండుగలు, తిథుల నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా ధార్మిక, సామాజిక, పరిపాలనా రంగాలపై అత్యంత కీలకమైన ప్రభావాన్ని చూపుతాయి.



1. దేవాదాయ శాఖ ప్రకటనలు: విద్వత్సభ ఏకాభిప్రాయంతో రూపొందించిన పండుగల జాబితాను తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రామాణికంగా తీసుకుంటుంది.

2. ప్రభుత్వ అధికారిక సెలవులు: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే సాధారణ, ఐచ్ఛిక సెలవుల జీవో జారీకి విద్వత్సభ నిర్ణయాలు మూలాధారంగా నిలుస్తాయి.

3. ప్రధాన పుణ్యక్షేత్రాల్లో ఉత్సవాల ఏకరూపత:- యాదగిరిగుట్ట, వేములవాడ, భద్రాచలం, జోగులాంబ ఆలంపురం, కొండగట్టు వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో వార్షిక బ్రహ్మోత్సవాలు, పండుగల ప్రారంభ/సమాప్తి తేదీలను ఏకరూపంగా నిర్ణయించడంలో ఈ సభ ముఖ్యపాత్ర వహిస్తుంది. అంతేకాకుండా రాష్ట్రంలోని చిన్న, పెద్ద ఆలయాలన్నింటిలో ఒకే రోజున అధికారికంగా వేడుకలు జరగడానికి ఈ నిర్ణయాలు దోహదం చేస్తాయి.

'దర్శనమ్' ఆధ్యాత్మిక పత్రిక సంపాదకుల సమర్థవంతమైన నాయకత్వంలో, అసాధారణమైన నిర్వహణా చాతుర్యంతో సాగిన ఈ తెలంగాణ విద్వత్సభ దశాబ్ది మహోత్సవాలు పండితులకు పట్టాభిషేకం చేసిన వేడుకగా, రాష్ట్ర ప్రజల పండుగల ఆచరణకు దిశానిర్దేశం చేసిన అత్యున్నత ధార్మిక వేదికగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది! ■





# శ్రీ ప్లవంగ నామ సంవత్సర పండుగలు

## చైత్రం

| | | |
|---|---|---|
| 07-4-2027 | బుధ | సంవత్సరాదిః (ఉగాది), వసంత నవరాత్రోత్సవారంభము |
| 09-4-2027 | శుక్ర | డోలా గౌరీవ్రతం |
| 11-4-2027 | ఆది | లక్ష్మీపంచమి |
| 15-4-2027 | గురు | సర్వేషాం శ్రీరామనవమి |
| 17-4-2027 | శని | సర్వేషామేకాదశి |
| 20-4-2027 | మంగళ | హనుమద్విజయోత్సవః |
| 24-4-2027 | శని | సంకష్టహర చతుర్థి |
| 02-5-2027 | ఆది | సర్వేషామేకాదశి, శ్రీ మదనానందస్వామి జయంతి |
| 04-5-2027 | మంగళ | మాస శివరాత్రి |
| 05-5-2027 | బుధ | వాస్తు (డొల్లు) కర్తరీ ప్రారంభః |

## వైశాఖం

| | | |
|---|---|---|
| 08-5-2027 | శని | పరశురామజయంతి |
| 09-5-2027 | ఆది | అక్ష తృతీయ, డోలా గౌరీవ్రతం |
| 10-5-2027 | సోమ | రామానుజ జయంతి |
| 11-5-2027 | మంగళ | శ్రీశంకరాచార్యజయంతి, అగ్నికర్తరీప్రారంభః |
| 15-5-2027 | శని | వృషభ సంక్రమణం, వాసవీ జయంతి, బ్రహ్మం గారి ఆరాధన |
| 16-5-2027 | ఆది | సర్వేషామేకాదశి |
| 18-5-2027 | మంగళ | స్మార్తానాం నృసింహజయంతి |
| 19-5-2027 | బుధ | వైష్ణవానాం నృసింహజయంతి |
| 20-5-2027 | గురు | వ్యాస పౌర్ణమి |
| 23-5-2027 | ఆది | సంకష్టహర చతుర్థి |
| 25-5-2027 | మంగళ | అగ్ని కర్తరీ త్యాగః |
| 29-5-2027 | శని | వాస్తు (డొల్లు) కర్తరీ త్యాగః |
| 30-5-2027 | ఆది | హనుమజ్జయంతి |
| 31-5-2027 | సోమ | స్మార్తానామేకాదశి |
| 01-6-2027 | మంగళ | మాధ్వ, శ్రీ వైష్ణవానామేకాదశి |
| 03-6-2027 | గురు | మాసశివరాత్రిః |

## జ్యేష్ఠం

| | | |
|---|---|---|
| 06-5-2027 | ఆది | బౌద్ధ, కల్కి జయంతీలు |
| 14-6-2027 | సోమ | స్మార్తానామేకాదశి |
| 15-6-2027 | మంగళ | మాధ్వ, శ్రీవైష్ణవానామేకాదశి, మిధున సంక్రమణం |
| 18-6-2027 | శుక్ర | ఏరొక్క పూర్ణిమ, వట సావిత్రీ వ్రతం |
| 22-6-2027 | మంగళ | సంకష్టహర చతుర్థి |
| 30-6-2027 | బుధ | సర్వేషామేకాదశి, శ్రీ కృష్ణానందస్వామి జయంతి |
| 02-7-2027 | శుక్ర | మాస శివరాత్రిః |
| 03-7-2027 | శని | కేచిత్వటసావిత్రీ వ్రతం |

## ఆషాఢం

| | | |
|---|---|---|
| 05-7-2027 | సోమ | జగన్నాథస్వామి రథయాత్ర |
| 14-7-2027 | బుధ | సర్వేషామేకాదశి, తొలైకాదశి, చాతుర్మాస్య వ్రతారంభః |
| 17-7-2027 | శని | దక్షిణాయన విషువత్పుణ్యకాల, కటక సంక్రమణం |
| 18-7-2027 | ఆది | వ్యాస (గురు) పౌర్ణమి |
| 22-7-2027 | గురు | సంకష్టహర చతుర్థి |
| 29-7-2027 | గురు | సర్వేషామేకాదశి |
| 31-7-2027 | శని | మాస శివరాత్రి, శనిత్రయోదశి |
| 02-8-2027 | సోమ | చుక్కలమావాస్య |

## శ్రావణం

| | | |
|---|---|---|
| 05-8-2027 | గురు | నాగచతుర్థి |
| 06-8-2027 | శుక్ర | గరుడ, నాగపంచమీలు |
| 12-8-2027 | గురు | సర్వేషామేకాదశి |
| 13-8-2027 | శుక్ర | వరలక్ష్మీ వ్రతం |
| 14-8-2027 | శని | శనిత్రయోదశి |



16-8-2027 సోమ ఆశ్వలాయనోపాకర్మ
17-8-2027 మంగళ ఆపస్తంబోపాకర్మ, రాఖీ పౌర్ణమి సింహ సంక్రమణం
20-8-2027 శుక్ర సంకష్టహర చతుర్థి
24-8-2027 మంగళ స్మార్తానాం శ్రీకృష్ణాష్టమి
26-8-2027 గురు వైష్ణవానాం గోకులాష్టమి
28-8-2027 శని సర్వేషామేకాదశి
30-8-2027 సోమ మాస శివరాత్రి
31-8-2027 మంగళ పోలాలమావాస్య, పిఠోరివ్రతం

## భాద్రపదం

03-09-2027 శుక్ర షోడశోమా, హరితాళికావ్రతములు, సామోపాకర్మ
04-09-2027 శని వినాయక చతుర్థి
05-09-2027 ఆది ఋషి పంచమీ వ్రతం
08-09-2027 బుధ జ్యేష్ఠాష్టమీ
11-09-2027 శని సర్వేషామేకాదశి
14-09-2027 మంగళ అనంత వ్రతం
15-09-2027 బుధ ఉమామహేశ్వర వ్రతం
16-09-2027 గురు మహాలయ పక్షారంభః
17-09-2027 శుక్ర కన్యా సంక్రమణం
19-09-2027 ఆది సంకష్టహర చతుర్థి
26-09-2027 ఆది సర్వేషామేకాదశి
28-09-2027 మంగళ మాసశివరాత్రిః
29-09-2027 బుధ మహాలయామావాస్య(పితరమావాస్య)
30-09-2027 గురు బతుకమ్మ పండుగ ప్రారంభం

## ఆశ్వీయుజం

01-10-2027 శుక్ర దేవీ శరన్నవరాత్రారంభము
04-10-2027 సోమ ఉపాంగ లలితాగౌరి వ్రతం
06-10-2027 బుధ (మూలా) సరస్వతీ పూజ, త్రిరాత్ర కలశస్థాపన







07-10-2027 గురు దుర్గాష్టమి, బతుకమ్మ పండుగ (ఇతరత్రా ప్రాంతీయాచారం ప్రకారం ఏ ప్రాంత పురోహితులు, పండితులు, సిద్ధాంతులు వారి ప్రాంతంలో బతుకమ్మ పండుగ నిర్ణయించుకోగలరు.)
08-10-2027 శుక్ర మహర్నవమి, సువాసినీ పూజ
09-10-2027 శని విజయ దశమి (దసరా పండుగ), శమీపూజ
10-10-2027 ఆది రాజ్ఞాంపట్టాభిషేకః
11-10-2027 సోమ సర్వేషామేకాదశి
14-10-2027 గురు కోజాగర వ్రతం
15-10-2027 శుక్ర శరత్పూర్ణిమ
18-10-2027 సోమ సంకష్టహర చతుర్థి, తులాసంక్రమణం
25-10-2027 సోమ స్మారానామేకాదశి
26-10-2027 మంగళ మాధ్వ, శ్రీవైష్ణవానామేకాదశి
27-10-2027 బుధ నరక చతుర్దశీ స్నానం (తెల్లవారితే గురువారమనగా)
28-10-2027 గురు దీపావళి పండుగ, మాస శివరాత్రి
29-10-2027 శుక్ర దీపావళీ ప్రయుక్త ధనలక్ష్మీ పూజ, కేదారవ్రతం

## కార్తీకం

30-10-2027 శని బలి పాఢ్యమి, ఆకాశదీప వ్రతారంభః
31-10-2027 ఆది భగినీహస్త భోజనం
02-11-2027 మంగళ నాగచతుర్థి
10-11-2027 బుధ సర్వేషామేకాదశి
11-11-2027 గురు చిల్కుద్వాదశి, తులసీవ్రతారంభః, చాతుర్మాస్య వ్రత సమాప్తి
12-11-2027 శుక్ర వైకుంఠ చతుర్దశి
13-11-2027 శని జ్వాలాతోరణం
14-11-2027 ఆది వ్యాసపౌర్ణమి




| | | |
|---|---|---|
| 17-11-2027 | బుధ | సంకష్టహర చతుర్థి, వృశ్చిక సంక్రమణం |
| 24-11-2027 | బుధ | సర్వేషామేకాదశి, శ్రీ మదనానందస్వామి ఆరాధన |
| 26-11-2027 | శుక్ర | మాస శివరాత్రి |

### మార్గశిరం

| | | |
|---|---|---|
| 04-12-2027 | శని | సుబ్రహ్మణ్య షష్ఠి |
| 09-12-2027 | గురు | సర్వేషామేకాదశి, గీతాజయంతి |
| 11-12-2027 | శని | హనుమద్వ్రతం, శని త్రయోదశి |
| 13-12-2027 | సోమ | దత్తాత్రేయ జయంతి |
| 16-12-2027 | గురు | సంకష్టహర చతుర్థి, ధనుస్సంక్రమణం |
| 17-12-2027 | శుక్ర | ధనుర్మాస వ్రతారంభం |
| 20-12-2027 | సోమ | కాలభైరవాష్టమి |
| 23-12-2027 | గురు | సర్వేషామేకాదశి |
| 25-12-2027 | శని | శని త్రయోదశి |
| 26-12-2027 | ఆది | మాస శివరాత్రి, శ్రీ కృష్ణానందస్వామి ఆరాధన |



### పుష్యం

| | | |
|---|---|---|
| 08-01-2028 | శని | సర్వేషాం వైకుంఠైకాదశి |
| 11-01-2028 | మంగళ | ఆర్ద్రాదర్శనోత్సవః |
| 14-01-2028 | శుక్ర | భోగి పండుగ |
| 15-01-2028 | శని | సంక్రాంతి పండుగ, ఉత్తరాయణ పుణ్యకాలం, సంకష్టహర చతుర్థి |
| 16-01-2028 | ఆది | కనుము పండుగ |
| 22-01-2028 | శని | సర్వేషామేకాదశి |
| 24-01-2028 | సోమ | మాస శివరాత్రిః |

### మాఘం

| | | |
|---|---|---|
| 31-01-2028 | సోమ | వసంత పంచమి (శ్రీ పంచమి) |
| 03-02-2028 | గురు | రథ సప్తమి |
| 05-02-2028 | శని | మధ్వనవమి |
| 06-02-2028 | ఆది | స్మార్తానామేకాదశి |
| 07-02-2028 | సోమ | మధ్వ, శ్రీ వైష్ణవానామేకాదశి |
| 10-02-2028 | గురు | వ్యాస పౌర్ణమి |
| 13-02-2028 | ఆది | సంకష్టహర చతుర్థి, కుంభ సంక్రమణం |
| 21-02-2028 | సోమ | సర్వేషామేకాదశి |
| 23-02-2028 | బుధ | మహా శివరాత్రిః |

### ఫాల్గుణం

| | | |
|---|---|---|
| 07-03-2028 | మంగళ | సర్వేషామేకాదశి |
| 09-03-2028 | గురు | దాక్షిణాత్యానాంకామదహనం |
| 11-03-2028 | శని | హోళికోత్సవం |
| 14-03-2028 | మంగళ | సంకష్టహర చతుర్థి, మీన సంక్రమణం |
| 21-03-2028 | మంగళ | సర్వేషామేకాదశి |
| 24-03-2028 | శుక్ర | మాస శివరాత్రిః |
| 27-03-2028 | సోమ | శ్రీ కీలకనామ సంవత్సర ఉగాది ■ |




(గత సంచిక తరువాయి)

ఈ సందర్భమును బట్టియు, ఇతర విద్యమాన నిదర్శనము లనుబట్టియు శ్రీ నృసింహశాస్త్రి గారిని తప్ప వేరొకరిని తమ ఉత్తరాధికారిగా నొనర్పుటకు గురువర్యుల కిష్టము లేదనియు, ఈశ్వరేచ్ఛయు లేదనియు శాస్త్రిగారికి మనోనిశ్చయ మేర్పడి, వారి విచారము నుండి విరమించుకొనిరి.

మొదటి నుండియు గురువుల అనుగ్రహమునకును, కృపకును పాత్రులై యున్న నరసింహశాస్త్రి గారిని గురువులు తమ ఉత్తరాధికారి శిష్యునిగా స్వీకరింతురని చాలమంది నమ్మలేదు. అతడు మేధావియు, కుశాగ్రబుద్ధియు, సూక్ష్మ గ్రాహియు, విద్యాభ్యాసమున నత్యంత కుశలుడయి యుండు టచే గురువు లాతనియందు విశేష విశ్వాసముంచి ఆసక్తిని చూపినారని నమ్మిరే కాని అతనినే తమ ఉత్తరాధికారిగా నియమించు నభిప్రాయము కలిగియున్నారని భావింపలేదు.

ఈవిధముగా మొదటినుండియు గురుదైవానుగ్రహములకు పాత్రులై యున్న శ్రీ నరసింహ శాస్త్రిగారు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహభారతీ స్వామివారి నుంచి దక్షిణామ్నాయ పీఠమునకు ఆచార్యులుగా నియమింపబడు మహాపుణ్యమును గూడ పొందిరి. ఈ వార్త పుష్పసౌరభము వలె నెల్లడలకు వ్యాపించెను.

## 12

శృంగేరి నుంచి పంపబడిన వార్తాహరులు సరాసరి, శ్రీ రామశాస్త్రిగారి దగ్గరకు వచ్చి, శ్రీకంఠశాస్త్రి గారు వ్రాసిన జాబును వారికిచ్చి శృంగేరియందలి పరిస్థితుల నన్నింటినీ వివరించిరి. శ్రీ గురువర్యుల దేహారోగ్యము దినే దినే క్షీణించు చుండుట విని రామశాస్త్రిగారికి అత్యంత దుఃఖమయ్యెను. వారు కన్నీరు కార్చిరి. శరీరము కంపించెను. అయినను నది చింతించుచు, దుఃఖించుచు కూరుచుండు సమయము కాదు గదా! శాస్త్రిగారెట్లో మనస్సును దిటవు పరచుకొని గుర్వాజ్ఞను శిరసావహించి కర్తవ్యమును నిర్వహించుటకు సన్నద్ధులైరి.

రామశాస్త్రిగారు వెంటనే బయలుదేరి గోపాలశాస్త్రి గారి యింటికి వెళ్లిరి. అనిరీక్షితముగా వచ్చిన రామశాస్త్రి గారిని చూచి గోపాలశాస్త్రిగారి కాశ్చర్యమయ్యెను. ఎన్నడు తమ ఇంటికి రానివారు ఇప్పుడు తమంతట తామే వచ్చుట గాంభీర్యముతో, ఠీవితో విద్యవైభవముతో శోభించుచుండెడి వారి ముఖము ఇప్పు తేజోవిహీనమై యుండుట గోపాలశాస్త్రి గారికి విస్మయాం దోళనములు కలిగించినవి. యోగక్షేమములు విచారించి రామశాస్త్రి గారు గురువర్యులు అస్వస్థులుగా ఉన్న విషయ మును విశదపరచిరి. అందుకై గోపాలశాస్త్రిగారు భార్యతో కుమారునితో బయలుదేరి తమ వెంబడినే శృంగేరికి రావలెననియు తెలియజేసిరి. వారందరు రావలెనని గురువులు వాంఛించుచున్నారని స్పష్టపరిచిరి. గురువుల అనారోగ్యవార్త విన్న గోపాలశాస్త్రిగారికి మనసు వికలమైనది. నోటి నుంచి మాటయే రాలేదు. తామెల్లరు శృంగేరికి బయలుదేరి పోవలెనని రామశాస్త్రి గారు చెప్పినది కూడ వారు వినిపించుకొననేలేదు. మౌనులై తలవాల్చి నేలవంక చూచుచు నుండిపోయిన గోపాలశాస్త్రి గారి మనసంతయు శృంగేరి యందలి శ్రీ గురువర్యుల సన్నిధియందేయుండినది.

కొలది సమయమైన పిమ్మట గోపాలశాస్త్రిగారికి బాహ్యస్మృతి కలిగినది. రామశాస్త్రి గారు విషయ మందుకొనుచు "శాస్త్రిగారూ! మీరు మీ భార్యతోను, మీ పుత్రునితోను శృంగేరికి రావలెనని ఎందుకు కబురు పెట్టుచున్నారా యని మీకు సందేహముండ వచ్చును. మీరు అత్యంత పుణ్యాత్ములు. శ్రీ నృసింహభారతీ స్వామివారి నుంచి సన్యాస దీక్షను స్వీకరించి దక్షిణామ్నాయ పీఠమునకు ఆచార్యులు కాబోవుచున్న మహాపురుషునకు పితృదేవులైన మీరు ధన్యులు. మీ ధర్మపత్ని లక్ష్మమ్మగారు ధన్యురాలు. శ్రీ నృసింహశాస్త్రిగారు ఈ మహత్తర కార్యమునకు జన్మమెత్తినవారు. అని సగౌరవముగా గురువర్యుల ఆదేశమును వివరించిరి. రామశాస్త్రిగారి మాటలను విని గోపాల శాస్త్రిగారు క్షణకాలము స్తంభీభూతులైనారు. 'తమ ఏక మాత్రపుత్రుడు సర్వసంగపరిత్యాగియై సన్న్యాసి కావలయునా? అయ్యో! ఇదియు గుర్వాజ్ఞయా!' అని లక్ష్మమ్మ పిడుగుపడినట్లయి కుప్పకూలిపోయినది. ఉన్న ఒక్క కొడుకు సన్న్యాసి అయినచో తమ గతి యేమి? తమ ఆధారము, తమ ఆకాంక్షలు, తమ సర్వస్వము శిథిలమైనట్లే కదా! పదముగ్గురు బిడ్డలను కోల్పోయి చివరకు దక్కిన నరసింహుని యందే తమ సమస్తమైన ఆశావిశ్వాసములను కేంద్రీక రించు కొనియున్న ఆ తల్లికి నిరాశయే వచ్చి పడినది.

గోపాలశాస్త్రి గారు అత్యంత కష్టముతో తమ దుఃఖము నణచుకొనిరి. ఈ కుమారుడు బ్రదికి బట్టకట్టినచో శ్రీ శారదాదేవి సేవకై వాని నర్పించెదనని వారు వాని చిన్నతనము ననే మనసా సంకల్పించియున్నారు గదా! శ్రీ శారదాదేవియే ఇప్పుడు గురువర్యుల రూపమున నా కర్పించిన కుమారుని నా కిచ్చివేయమని అడుగుచున్నది. వాని నిన్నాళ్లును తాము ఆ దేవికి చెందిన నిధి యన్నట్లే రక్షించుటయైనది. ఇప్పుడామె తన వస్తువును తనకే తిరిగి యీయవలెనని అపేక్షించుచున్నది. ఈయకుండ నుండుటకు తనకేమి హక్కున్నది? దాదివలె బిడ్డను లాలించుటయు పాలిచుటయు నైనది. ఇప్పుడు వానిని తల్లికిచ్చుటయే గదా చేయవలసినది. ఇతరుల బిడ్డను దాది తన బిడ్డ యన్నచో చెల్లునా? ఇట్లు శాస్త్రిగారు తమ మనస్సును సమాధాన పరచుకొనిరి.

లక్ష్మమ్మగారికి మాత్రము దుఃఖము ముంచుకొని వచ్చినది. గోపాలశాస్త్రి గారు ఎన్ని విధముల చెప్పినను ఆ తల్లి తన కుమారుని విడిచి పెట్టుటకు ఒప్పుకొనలేదు. ఆమెకు తన బిడ్డలందరి చావునోవులు కనులముందు కట్టినట్లేయున్నవి. ఈ కుమారుడు పుట్టిన నాటి నుంచి వీని లాలన పాలనలలో తన పూర్వదుఃఖమునంతయు మరచిపోయినది. ఇప్పుడు వానిని గూడ దైవము తనకు కాకుండా చేయుచున్నది కదా! శ్రీ ఆదిశంకరులు పూర్వము సన్న్యాస స్వీకార మొనర్చుటకు ముందు ఆ తల్లి ఆర్యాంబిక పొందిన దుఃఖమున కవధి లేక పోయినది. అట్లే ఇప్పుడీ లక్ష్మమ్మ పొందు దుఃఖమునకును మితి లేదు. కని పెంచిన దుఃఖ మనుభవించిన వారికే తెలియును. శాస్త్రిగారును, రామాశాస్త్రి గారును ఆమెను సమాధానపరచుటకు ఎన్నెన్ని విధముల చెప్పినను ఏ ప్రయోజనమును కలుగలేదు. మొదటినుండియు గురు వర్యులు ఈ ప్రయోజనము నాశించియే ఆ బాలకు నందంతటి విశేషమైన అభిమానాసక్తులను ప్రీత్యాదరము లను ప్రకటించి యున్నారని చెప్పినప్పటికినీ ఆ తల్లి ఒప్పుకొనుట కిష్టపడలేదు.

(సశేషం)

**- చెఱుకుపల్లి జమదగ్ని శర్మ**

## రామాయణ సమ్మాన్ -2026



శ్రీమద్రామాయణం, రామచరిత మానస్ పరంపరను పరిరక్షించేందుకు, వాటిలోని ప్రామాణిక జ్ఞానాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని, మానవీయ విలువలను ప్రచారం చేయడం, తద్వారా ద్వారా ప్రజలకు, ముఖ్యంగా నూతన తరానికి, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అందించడం, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, సంస్కృత భాషను పరిరక్షించడం ప్రధాన లక్ష్యంగా 2020లో రామాయణ రిసెర్చ్ కౌన్సిల్ ప్రారంభమయింది. రామాయణ పరిశోధన-ప్రవచనం-సంగీతం, బాలరామాయణి, సామాజిక సేవ-రామాయణం, శ్రీ సీతారామ పథిక్ రంగాలలో విశిష్టమైన కృషిచేసిన వారిని సన్మానించడానికి తొలిసారిగా రామాయణ రిసెర్చ్ కౌన్సిల్ జాతీయ స్థాయిలో 'రామయణి సమ్మాన్-2026'ను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 250కు పైగా నామినేషన్లు అందాయి. నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా ఎంపిక కమిటీ వాటిని పరిశీలించి వివిధ రాష్ట్రాలకు చెందిన 28 మంది విజేతలను ఎంపిక చేసింది. ఆగస్టు 19న తులసీదాసు జయంతి సందర్భంగా వారణాసిలోని 'బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం'లో రామాయణ రిసెర్చ్ కౌన్సిల్, భారత అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను సత్కరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఆచార్య (శ్రీమతి) మాడ్గుల ప్రఫుల్ల (రామాయణ సాహిత్య విభాగంలో) ఈ పురస్కారాన్ని అందుకున్నారు.




(గత సంచిక తరువాయి)



జనుని చేత జనులను సృష్టించి, ఆ జనులను జనుల చేతనే పెంచి, చివరకు జనులను జనులవల్లనే మరణించేలా చేసే దైవాన్ని నీవు సేవించు. గాలి శీఘ్రంగా వీచడానికీ, సూర్యుడు ప్రకాశించడానికీ, ఇంద్రుడు సరియైన సమయానికి వర్షం కురిపించడానికీ, మృత్యువు జంతువులను సంహరించడానికీ, అగ్ని దాహిక శక్తి కల్గి ఉండడానికీ, చంద్రుడు చల్లని వెన్నెల అందించడానికి మూలకారకుడైన పరమాత్మను నీవు శరణు కోరుకో. ఆ దైవం మృత్యువునకు మృత్యువు. కాలానికి కాలుడు. యముడికి యముడు. బ్రహ్మకే బ్రహ్మ. రక్షకుడికే రక్షకుడు. సంహర్తల పాలి సంహర్త. సర్వబంధుడు. ఆయనను మించిన బంధుడు మనకింకెవ్వరున్నారు? నీవెవ్వరవు? నేనెవడను? విధి మనలను కలిపింది. మన కర్మ మనలను కలుపుతోంది. మన లను విడదీస్తోంది. అజ్ఞాని ఆపద వచ్చినప్పుడు పిరికివాడై శోకిస్తాడు. పండితుడు శోకించడు. కాలచక్రం తిరుగుతూ ఉండడం వల్ల సుఖదుఃఖాలు కల్గుతూ ఉంటాయి. పూర్వం నీవు బదరి యందు నారాయణుని గూర్చి తపస్సు చేసావు. నేను బ్రహ్మకోసం తపస్సు చేసి వరాలు పొందాను. ఆ వరప్రభావం వల్ల నీవు లభించావు. హరి కోసం తపస్సు చేసిన నీవు బృందా వనంలో గోవిందుణ్ణి తిరిగి పొందుతావు. నేను గోలోక బృందా వనం చేరుతాను. అక్కడ మనిద్దరం తిరిగి కలుసుకొందాం. రాధా శాపం వల్ల నేను ఇక్కడకు వచ్చిన విషయం నాకు తెలుసు. ఇలా పలికి శంఖచూడుడు ఒకప్పుడు భాండీర వృక్షం క్రింద కృష్ణుడు తనకు ఉపదేశించిన జ్ఞానాన్ని ఆమెకు ఉపదేశించాడు. దాని వల్ల సర్వశోకాలు నశిస్తాయి. తులసికి దుఃఖం పోయి ప్రసన్నత్వం కలిగింది. అనంతరం శంఖ చూడుడు ఉదయమే నిద్రలేచాడు. నిత్యకృత్యాలు పూర్తిచేసి మంగళద్రవ్యాలైన పెరుగు, నెయ్యి, తేనె, పేలాలు దర్శించాడు.

# శ్రీమద్దేవీభాగవతం

## నవమ స్కంధం



డా॥ వద్దిపర్తి పద్మాకర్

బ్రాహ్మణులకు రత్నాలు, మణులు, బంగారం, వస్త్రాలు దానంగా ఇచ్చాడు. దరిద్రులైన బ్రాహ్మణులకు అనేక దానాలు చేసాడు. తన కొడుకును దానవ రాజుగా చేసి, తన భార్యను అతనికి అప్పగించాడు. అతని సేనాధిపతి మహావీరుడు. అతనిని వెంటబెట్టుకొని ముప్పది అక్షౌహిణుల సైన్యంతో పుష్పభద్రానదీ తీరంలో ఉన్న సిద్ధాశ్రమానికి చేరాడు. అక్కడ ఒక అక్షయ వట వృక్షం ఉంది. భారతదేశంలో ఈ పుణ్యక్షేత్రం కపిలుడు తపస్సు చేసిన ప్రదేశం. ఇది పశ్చిమ సముద్రానికి తూర్పు దిక్కులో, మలయపర్వతానికి పడమరగా, శ్రీశైలానికి ఉత్తరంగా, గంధమాదన పర్వతానికి దక్షిణంగా ఉంది. అయిదు యోజనాల వెడల్పు, 500 యోజనాల పొడవు ఉంది. పుష్పభద్రానదీ జలాలు శుద్ధ స్ఫటికంగా తెల్లగా, స్వచ్ఛంగా ఉన్నాయి.

భారతదేశంలో గల పుణ్యప్రదయైన నది పుష్పభద్ర. అందమైనది. నిండుగా మంచినీటితో ప్రవహించేనది. సముద్రునకు ప్రియురాలు. సకల సౌభాగ్యాలతో కూడినది. హిమాలయం నుండి పుట్టి, సరస్వతీనదిని ఆశ్రయించుకొన్న నది.

శ్లో ॥ గోమతీం వామతః కృత్వా ప్రవిష్టాపశ్చిమోదధౌః ।
తత్ర గత్వా శంఖచూడో దదర్శ చంద్ర శేఖరమ్ ॥

(శ్రీ.దే.భా.న.స్కం.అ-21.శ్లో.21)

పుష్పభద్రానది గోమతీనదికి ఎడమవైపుగా ఉంది. అది పశ్చిమ సముద్రంలో కలుస్తుంది. అక్కడకు వెళ్ళిన

శంఖచూడుడు చంద్రశేఖరుడిని దర్శించుకున్నాడు. శివుడు నుదుట మూడవ కన్నుతో, శిరస్సున చంద్ర రేఖతో, కోటిసూర్యుల కాంతితో వెలుగుతున్నాడు, వటవృక్షచ్ఛాయలో కూర్చున్న పరమశివుడు యోగాసనం వేసుకొని కూర్చున్నాడు. చిఱునవ్వుతో, మహాతేజస్సుతో ఉన్నాడు. త్రిశూలధారి, వ్యాఘ్ర చర్మాంబరుడు, మృత్యుంజయుడు, భక్తులను అనుగ్రహించే వాడు, విశ్వనాథుడు. విశ్వమునకు మూల కారకుడు, విశ్వరూపుడు. విశ్వమంతానిండి ఎక్కడ నుండైనా రాగలవాడు. విశ్వకరుడు. విశ్వసంహారకుడు. కారణాలకు కారణమైనవాడు. నరక సముద్రం దాటించువాడు. జ్ఞానమును ఇచ్చువాడు. జ్ఞానానికి బీజమైనవాడు. జ్ఞానానంద స్వరూపుడు. సనాతనుడు. అటువంటి శివుని చూచి శంఖచూడుడు భక్తితో నమస్కరించాడు. ఆ సమయంలో శివునికి ఎడమవైపు భద్రకాళి, ఎదురుగా కుమారుడు ఉన్నారు. ఆ ముగ్గురూ శంఖచూడుడిని దీవించారు. శంఖచూడుని చూచి నందీశ్వరాదులు లేచి నిలబడ్డారు. తమలో తాము చర్చించుకొన్నారు. అప్పుడు మహాదేవుడు శంఖచూడునితో ఇలా అన్నాడు -- ధర్మదేవతకు తండ్రి అయిన బ్రహ్మ జగత్కర్త. బ్రహ్మ కొడుకు మరీచి, మరీచి కొడుకు కశ్యపుడు. కశ్యపుడు దక్షపుత్రికలను పదముగ్గురను పెళ్ళి చేసుకొన్నాడు. వారిలో దనువు అనబడే భార్య ద్వారా నలభై మంది వీరులు, తేజస్వులు పుట్టారు. దనువు పుత్రులు కనుక వారికి దానవులు అని పేరు వచ్చింది. దానవులలో విప్రచిత్తి అనబడేవాడు మహాపరాక్రమవంతుడు. అతని కొడుకు దంభుడు, ధర్మాత్ముడు, విష్ణుభక్తుడు. శుక్రాచార్యుని గురువుగా చేసుకొని శ్రీకృష్ణ మంత్రమును ఉపదేశంగా పొంది, పుష్కరక్షేత్రంలో లక్షసంవత్సరాలు జపం చేసాడు. అందువల్ల కృష్ణభక్తుడవైన నీవు అతనికి కొడుకుగా పుట్టావు.

నీవు పూర్వజన్మలో కృష్ణానుచరుడైన గోపాలకుడవు. రాధా శాపం వల్ల భారతదేశంలో దానవ రాజుగా పుట్టావు. గడ్డి మొదలుకొని బ్రహ్మ వరకు ఉన్న పదార్థాలన్నింటిని తుచ్ఛంగా భావించే విష్ణు భక్తుడివి. నీకు దేవతల అధికారంపై వ్యామోహం తగదు. వారి రాజ్యం వారికిచ్చి, నీ రాజ్యాన్ని నీవు పాలించుకో. మీరంతా జ్ఞాతులు.

(సశేషం)



# శ్రీ సాందీపని గురుకుల సేవాట్రస్ట్

Founded By:Maharanyam Sri Sri MuraliDhara Swamiji (Chennai)

Sri Hari



మన సనాతన ధర్మంలో మన జీవన ఆధారం వేదం, వేదం మన హిందూ ధర్మానికి భారతదేశానికి హృదయం వంటిది. ఎటువంటి సౌకర్యాలు లేని ప్రాచీన కాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని మహాత్ములు,ఋషులు చాలా కష్టపడి వేదాన్ని సంరక్షించి ఇప్పుడు మన తరానికి అందించారు. వాళ్ళు అందించిన వేదాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది.

హైదరాబాద్ నగరంలో ECIL సాకేత్, కాప్రా నందు శ్రీ ప్రేమిక వేదాశ్రమం అను పేరుతో శ్రీకృష్ణ యజుర్వేద పాఠశాల నిర్వహింపబడుతున్నది, కావున ఆస్తిక జనులందరూ ఈ వేద పాఠశాలకు ధన, వస్తు రూపేణ సహాయ సహకారములు అందించి ఆ వేదమాత యొక్క అనుగ్రహమునకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము.


ఈ వేద పాఠశాల యందు బ్రాహ్మణ సమారాధన తమ తమ గోత్ర నామములతో చేయించుకున్న వారికి ప్రసాదముగా కుంకుమ, మంత్రాక్షతలు తగు రసీదు పంపడం జరుగుతుంది.

ఆ వేదమాత యొక్క అనుగ్రహం అందరికి లభించుగాక

Donation Type:One Day Samaradhana-Rs.5000/- One Vidhyarthi Expenses/Month-Rs.8000/- One Day Patasala Expenses-Rs.14000/-
Donations can be made by cheques favoring '' SRI SANDEEPANI GURUKULA SEVA TRUST (A.P.)"
donation can be made by online fund transfer : IFSC Code : SBINOO12739
Account Number : 34134951509 Name : SRI SANDEEPANI GURUKULA SEVA TRUST (A.P.),
Branch : SAKETH (HYDERABAD) UPI:ssgsthyd@icici

**Donations are eligible for exemption U/S 80G of Income - Tax Act**

Admin & Patasala Address : Door no.1-1-31/399A, Lane - 26,Phase-1 Saket nagar,Saket, Kapra, Hyderabad-62. cell:9440875114 - 8667000419




**(గత సంచిక తరువాయి)**

3. పద వివరణ:

◆ తూరుష్కః: మేదినీ కోశం ప్రకారం 'తూరుష్క' అంటే సింహళ లేదా మ్లేచ్ఛ జాతికి చెందినవారు (దయలేని వారు) అని అర్థం.

◆ నవకాళిదాసస్య: 'నవకాళిదాసు' అనే బిరుదు కలిగిన తనయొక్క ఈ వాక్కును, దుష్ట కవుల గుంపు తమ కఠినత్వంతో మార్చివేసే ప్రమాదం ఉందని మాధవ విద్యారణ్య స్వామివారుహెచ్చరిస్తున్నారు.

సామోద్రైః (సత్పురుషుల ఆనందం):

◆ అల్పాక్షరాలతో చెప్పాలంటే, అంతటా ఆనందంతో కూడిన సత్పురుషుల చేత ఈ కావ్యం కొనియాడబడింది. దీని ద్వారా ఈ కావ్యం చదివిన వారికి నిరుపమానమైన ఆనందం కలుగుతుందని సూచించబడింది.

అమృగమద్రైః (అహింస మరియు పవిత్రత):

◆ కవితా పరంగా: 'మృగము' అంటే మాంసము అనే అర్థం కూడా ఉంది. మాంస భక్షణ వల్ల కలిగే మదం లేనివారు, అంటే మాంసాహారం ముట్టని పవిత్రులైన బ్రాహ్మణోత్తముల చేత ఇది ఆమోదించబడిందనిమరొకఅర్థం.

అచందనైః (వైరాగ్యం):

◆ 'చందనము' అనేది ఇక్కడ ప్రాపంచిక సుఖాలకు, అంటే స్త్రీలు, విలాస వస్తువులకు గుర్తు. అటువంటి ఐహిక సుఖాల పట్ల విముఖత కలిగిన విరాగులైన పండితుల చేత ఈ కావ్యం ఆనందంతో స్వీకరించబడింది.అంటే ఈ శంకరవిజయకావ్యం కేవలం విషయలోలుర కోసం కాక, విరక్తులైన జ్ఞానుల కోసం ఉద్దేశించబడిందనిభావం..

మందార్రైః (పరమాత్మ బోధ):

◆ 'అ' కారము అంటే విష్ణువు (వాసుదేవుడు) అని కోశం చెబుతోంది. మందబుద్ధులైన వారికి కూడా భగవత్ తత్త్వాన్ని అందజేసే పరమ పవిత్రులైన ముముక్షువుల (మోక్షాన్ని కోరేవారు) చేత ఈ వాక్కు అభినందించబడింది.

కాశ్మీరజైః (విద్వత్తు):

◆ సాధారణ అర్థం:కాశ్మీరజములు అంటే కుంకుమపువ్వు వంటి సుగంధ ద్రవ్యాలు, ఇవి తిలకం లేదా లేపనం ద్వారా ముఖానికి అందాన్ని, ఆనందాన్ని ఇస్తాయి.

◆ కావ్య పరంగా:కాశ్మీర దేశానికి చెందిన (శారదా పీఠం వంటి విద్యా కేంద్రాల) గొప్ప విద్వాంసుల చేత, వారి మధురమైన మాటలతో ఈ కావ్యం శ్లాఘించబడింది.

6. ఉపమానం (ఆవు మరియు వాక్కు):


◆ చివరగా, దయలేని వారు ఆవును హింసించినట్లుగా, దుష్ట కవులు నా వాక్కును వికృతం చేస్తారని విద్యారణ్య స్వామివారుబాధపడ్డారు. దీని ద్వారా ఆ దుష్ట కవుల నీచత్వం, కవి వాక్కు యొక్క పవిత్రత (ఆవుతో సమానమైనది) వెల్లడవుతోంది. వేదాలలోని'వాక్కును ఆవుగా ఉపాసించాలి' (వాచం ధేనుముపాసీత) అనే వాక్యం ఇక్కడ గుర్తు చేసుకోవాలి.

**యద్వా దీనదయాలవః సహృదయాః సౌజన్యకల్లోలినీ-**
**దోలాందోలనఖేలనైకరసికస్వాంతాః సమంతాదమీ ।**

**సంతః సంతి పరోక్తిమౌక్తికజుషః కిం చింతయా2నంతయా**
**యద్వా తుష్యతి శంకరః పరగురుః కారుణ్యరత్నాకరః ॥ 11॥**

తాత్పర్యం : బలహీనుల పట్ల దయ చూపే వారు, ఇతరుల కష్టాన్ని గుర్తించి అభినందించే వారు, అందరికీ మేలు చేయాలని తపించే వారు అన్ని చోట్లా ఉంటారు. ఇతరులు చెప్పే మంచి మాటలను తమ మెడలోని హారాల వలె (హృదయంలో) భద్రపరుచుకునే అంకితభావం గల వ్యక్తులు లోకంలో ఎప్పుడూ ఉంటారు. కాబట్టి, నా రచనను ఎవరు మెచ్చుకుంటారు, ఎవరు విమర్శిస్తారు అనే విషయం గురించి నేను ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు.అన్నింటికంటే ముఖ్యంగా, కరుణామయుడైన జగద్గురు శ్రీ శంకరాచార్యుల వారు నా భక్తికి తప్పక ప్రసన్నమవుతారు. ఆయన అనుగ్రహం ఉంటే చాలు, నా ఈ ప్రయత్నం ఏనాటికీ వృథా పోదు.

వ్యాఖ్య : ఈ శ్లోకం, కావ్యం రాసే టప్పుడు కలిగే ఆందోళనలను (చింతను) కవి ఎలా పోగొట్టుకుంటున్నారో వివరిస్తుంది.




1. కావ్యం పట్ల ఆందోళనను తొలగించుకోవడం:

కావ్యం రచించేటప్పుడు తలెత్తే అంతులేని చింతలను, ఆటంకాలను తొలగిస్తూ కవి ఈ విధంగా చెబుతున్నారు. లోకంలో దుష్ట కవులు ఉన్నప్పటికీ, వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు.

2. సత్పురుషుల స్వభావం (సౌజన్య కల్లోలినీ):

◆ దీనదయాలవః: సత్పురుషులు దీనుల పట్ల ఎంతో దయ కలిగిన వారు. ఇతరుల శ్రమను, గొప్పదనాన్ని గుర్తించగల హృదయం ఉన్నవారు.

◆ సౌజన్య కల్లోలినీ: వారి మనస్సు 'సౌజన్యం' (మంచి తనం) అనే నదిలో అలల మీద ఊగుతున్న ఉయ్యాల వంటిది. ఇతరుల మాటలలో చిన్నపాటి పొరపాట్లు (స్ఖలనం) ఉన్నా, వాటిని పట్టించుకోకుండా కేవలం అందలి రసాన్ని ఆస్వాదించే రసిక హృదయులు వారు.

◆ పరోక్తి మౌక్తికజుషః: ఇతరుల మాటలను ముత్యాల్లా భావించి గౌరవించే సత్పురుషులు అంతటా ఉన్నారు.

3. పరమ గురువుపై విశ్వాసం: ఒకవేళ అటువంటి సత్పురుషులు లభించడం కష్టమని అనుకున్నా, మనకు ఒకే ఒక దారి ఉంది. అదేమిటంటే:

◆ యద్వా కారుణ్యరత్నాకరః: కరుణకు సముద్రం వంటివారైన పరమ గురువు శ్రీ శంకరాచార్యుల వారు ఈ కావ్యం పట్ల సంతోషిస్తే చాలు.

◆ ఆయనను సంతోష పెట్టడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రయత్నించాలి. అందువల్ల, అనవసరమైన చింతలు చెందడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు.

4. సాహిత్య విశేషం (ఆక్షేప అలంకారం):

◆ ఇందులో 'ఆక్షేప అలంకారం' ఉంది. ముందు శ్లోకంలో (10వ శ్లోకం) దుష్ట కవుల వల్ల కలిగే బాధను (చింతను) వ్యక్తం చేసిన విద్యారణ్య స్వామి, ఈ శ్లోకంలో 'యద్వా' (లేదా) అంటూ ఆ చింతను ఆక్షేపించి (ప్రతిషేధించి) నివృత్తి చేసుకున్నారు.

◆ సత్పురుషులు ఇతరుల మాటలను ముత్యాల వలె స్వీకరిస్తారనే గుణం ఇక్కడ ప్రధానంగా చెప్పబడింది.

**ఉపక్రమ్య స్తోతుం కతిచన గుణాఞ్ఛఙ్కరగురోః**
**ప్రభగ్నాః శ్లోకార్ధే కతిచన తదర్ధార్ధరచనే ।**
**అహం తుష్టుషస్తానహహ కలయే శీతకిరణం**
**కరాభ్యామాహర్తుం వ్యవసితమతేః సాహసికతామ్ ॥ 12**

తాత్పర్యం

◆ శ్రీ శంకరుల దివ్య గుణాలను వర్ణించడానికి గతంలో ఎందరో ప్రయత్నించారు. కానీ ఆ మహానుభావుడి గొప్పతనం ముందు వారు సగం శ్లోకం కూడా పూర్తి చేయలేక పోయారు. మరికొందరు ఒక పాదం (శ్లోకంలో నాల్గవ వంతు) కూడా రాయలేక వెనుదిరిగారు.

◆ చందమామ కోసం పాకులాట: "అంతటి మేధావులకే సాధ్యం కాని పనిని నేను చేయబూనడం ఎలా ఉందంటే.. ఆకాశంలో ఎక్కడో ఉన్న చందమామను తన రెండు చేతులతో పట్టుకోవాలని చూసే మొండివాని ప్రయత్నంలా ఉంది."

1. కవి సాహసం - పూర్వపక్షం:

శ్రీ శంకరాచార్యుల గుణాలను వర్ణించడంలో ఎందరో మహానుభావులు ప్రయత్నించి విఫలమయ్యారు. అటువంటప్పుడు నీవు ఈ ప్రయత్నానికి పూనుకోవడం కేవలం సాహసమే అవుతుంది కదా? అని ఎవరైనా ప్రశ్నిస్తే.. దానికి సమాధానంగా కవి ఈ శ్లోకాన్ని చెబుతున్నారు.

2. పద వివరణ:

◆ ప్రభగ్నాః: శంకరాచార్యుల గుణాలను స్తుతించడం మొదలుపెట్టి కొందరు శ్లోకంలోని మొదటి సగభాగంలోనే ఆగిపోయారు. మరికొందరు శ్లోకంలోని పాదము (నాల్గవ వంతు) కూడా పూర్తి చేయలేక విఫలమయ్యారు. (సశేషం)



# దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

## దర్శనమ్ శ్రేయోభిలాషులకు నమస్కారం... సవినయ విన్నపం

సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా 21 సంవత్సరాలుగా 'దర్శనమ్' ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక ధర్మనిష్ఠతో కృషిచేస్తోంది.. చతురామ్నాయ పీఠాల జగద్గురువులు సహా ధర్మాచార్యులకు, పీఠాధీశ్వరులకు గురువందనమ్, ధార్మికవేత్తలు, మహాత్ములకు గురుసత్కారం కార్యక్రమాలను సభక్తికంగా నిర్వహిస్తోంది. వేద, శ్రౌత, శాస్త్ర, ఆర్ష ధర్మాన్ని పునరుజ్జీవింపజేసే ఎన్నో ధార్మిక కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తోంది. సంస్కృత, తెలుగు భాషా వికాస కార్యక్రమాలను, అవధానాలను విరివిగా నిర్వహిస్తోంది. జీర్ణదేవాలయాల పునరుద్ధరణ, గోసంరక్షణ, లోక కళ్యాణం కోసం ఎన్నో యాగాలు, ధార్మిక కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తోంది. దర్శనమ్ పత్రిక ప్రతి నెల 25వ తేదీన మార్కెట్లోకి, 1వ తేదీన పాఠకుల ముంగిట్లోకి అందేలా క్రమశిక్షణ, సమయపాలన, నిబద్ధతతో కృషిచేస్తోంది. ఒక సామాన్యుడి ధార్మికోద్యమ అక్షరాయుధం 'దర్శనమ్' ఆర్షధర్మ పరిరక్షణ, సంస్కార సమాజం కోసం అహరహం ధర్మనిష్ఠతో పనిచేస్తోంది. ఈ ధార్మికోద్యమానికి మీరు అనేక సందర్భాల్లో అందించిన చేయూత.. వదాన్యత అమోఘం.. మీ సహకారం నాలో ఆత్మస్థైర్యాన్ని మరింత పెంచుతోంది. ప్రస్తుతం ఎన్నో క్లిష్టపరిస్థితులను, అవరోధాలను అధిగమించి ముందుకు సాగుతూ 22వ వసంతంలోకి పత్రిక అడుగిడింది. ఈ ధార్మికోద్యమ పత్రిక ఎల్లకాలం ముందుకు సాగాలని, తెలుగునాట పాఠకదేవుళ్లకు ఆత్మీయ నేస్తంగా ధర్మప్రబోధం అందించాలని నా ఆకాంక్ష... ఇందుకోసం పత్రిక మూలనిధి(ధర్మనిధి)ని ఏర్పాటు చేయాలని నిశ్చయించాను. మీరు మీకు తోచినంత ఈ మూలనిధికి భాగస్వామ్యం అందించి సాయపడాలని, ఈ ధార్మికోద్యమంలో భాగస్వాములు కావాలని మనఃస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

**- మరుమాముల వెంకటరమణ శర్మ**

## 'దర్శనమ్' చందా వివరములు

| | | |
|---|---|---|
| మూడు సంవత్సరాలకు | రూ. | 2000 |
| ఆరు సంవత్సరాలకు | రూ. | 4000 |
| జీవిత చందా (12 సం॥లు) | రూ. | 8000 |
| రాజపోషకులు | రూ. | 15000 |
| మహారాజ పోషకులు | రూ. | 25000 |
| విశిష్ట మహారాజ పోషకులు | రూ. | 100000 |

**విదేశీయులకు...**


| | | |
|---|---|---|
| మూడు సంవత్సరాలకు | రూ. | 12000 |
| ఆరు సంవత్సరాలకు | రూ. | 24000 |
| జీవిత చందా (12 సం॥లు) | రూ. | 48000 |
| విశిష్ట చందాదారులు | రూ. | 60000 |
| రాజపోషకులు | రూ. | 80000 |
| మహారాజ పోషకులు | రూ. | 100000 |





**దర్శనమ్** ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

ఇ.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం,
న్యూ విద్యానగర్ కాలనీ, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్ - 500 056.
సెల్ : 94410 15469
darshanameditordesk@gmail.com

A/C NAME : DARSHANAM
BANK: CANARA BANK
ACCOUNT NO : 120001974779
IFSC CODE : CNRB0013063
MICR : 500015150
BRANCH CODE : 13063
SWIFT CODE: CNRBINBBBFD


పరమహంస పరివ్రాజకాచార్యవర్య
శ్రీ శంకరాచార్య పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ శ్రీ కంచికామకోటి పీఠాధీశ్వరులు
శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి
దివ్యానుగ్రహముతో...
శ్రీ మహాభారతంలో శ్రీకృష్ణ గాథ
నవాహ్నిక జ్ఞానయజ్ఞ మహోత్సవము
తేది : 24-10-2026 నుండి 01-11-2026 వరకు
స్థలం : గీతాజ్ఞాన సంస్థాన్, కె.డి.బి. రోడ్, కురుక్షేత్రం
ప్రవచన కర్త :
విద్యావాచస్పతి, ధార్మిక వరేణ్య
ఆర్షధర్మ విద్వన్మణి, వాగ్దేవి వరపుత్ర
బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు
కీ।।శే।। బ్రహ్మశ్రీ గుంటూరు వాసుదేవ మూర్తి గారు
కీ।।శే।। శ్రీ జి.వి.ఆర్.జి. మూర్తి - సుబ్బమ్మ
వేదపండితులు :
స్వాధ్యాయరత్న, వేదనిధి, ఘనరత్న,
వేదభాష్యరక్షామణి, భారతాత్మ పురస్కార గ్రహీత
బ్రహ్మశ్రీ వేదమూర్తులు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ ఘనపాఠీ గారు
(టి.టి.డి. ఈ.సి. మెంబర్)
పారాయణము :
బ్రహ్మశ్రీ సామవేదం సత్యనారాయణ శాస్త్రి గారు
డా।। ఇనుగంటి ఉమారామారావు గారు,
Sanskrit M.A. PhD.
కార్యక్రమ వివరములు
ది. 24-10-2026న ఉ।। అంకురారోపణ ప్రవచనం ప్రారంభం
ది. 02-11-2026న పూర్ణాహుతి అవభృథ స్నానం
ప్రతిరోజు ఉ।। 10:00 గం।।ల నుండి మ।। 12:00 గం।।ల వరకు
సా।। 4:00 గం।।ల నుండి రా।। 6 గం।।ల వరకు
శ్రీమహాభారతంలో శ్రీకృష్ణ గాథలు ప్రవచనము జరుగును
ప్రతిరోజు ఈ కార్యక్రమమునకు అంగముగా
వేదపారాయణ మొదలగు కార్యక్రమములు జరుగును.




# మహాభారతసారసంగ్రహము

156


కీ.శే. ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

(గత సంచిక తరువాయి)

పాండవులు, వారి పక్షానికి చెందిన దృష్టద్యుమ్నాదులూ విజృంభిస్తే ఎవరు ఎదుర్కొనగలరు? కర్ణుడూ, నీ సోదరుడైన దుఃశాసనుడూ కోపస్వభావం కలవారు. వీళ్లు నీ కేమీ సాహాయ్యం చేయజాలరు.

ఇంక భీష్మ - ద్రోణ - కృపాదులు సమస్తశక్తినీ వినియోగించి నీ కోసం యుద్ధం చేస్తారని నీవనుకొంటూండవచ్చు. వాళ్లు జ్ఞానవంతులు. వాళ్ల దృష్టిలో ఈ రాజ్యమూ, నువ్వూ పాండవులూ అందరూ సమానులే. పాండవులలో ధర్మం అధికంగా ఉంది అని కూడ వాళ్లకి తెలుసు. నీ ఉప్పు తింటూన్నందుకు వాళ్లు యుద్ధంలో ప్రాణాలు విడిచిపెడితే విడిచిపెట్టవచ్చు కాని ధర్మరాజు ముఖంలోనికి కళ్లతో చూడజాలరు.

అందుచేత దురాశ విడిచి శాంతి మార్గాన్ని సేవించు.

తల్లి మాటలు కూడా పెడచెవిన పెట్టి దుర్యోధనుడు కర్ణ-శకుని-దుఃశాసనులతో మంతనాలు ప్రారంభించాడు. “క్షిప్రకారి యైన (అనుకొన్న పని వెంటనే చేసే స్వభావం గల) కృష్ణుడు భీష్మధృతరాష్ట్రులతో కుమ్మక్కై మనల్ని బంధించడానికి ముందు మనం కృష్ణుణ్ణి బంధిద్దాం. ఇతనిని బంధించగానే పాండవులు కోరలు పీకిన పాము వలె ఉత్సాహ విహీనులౌతారు. అప్పుడు మనం వాళ్లని అనాయాసంగా జయించ వచ్చు. ధృతరాష్ట్రుడు అరిచినా సరే, మనం వీనిని వెంటనే బంధించి యుద్ధానికి వెళ్లాలి” అని నిశ్చయించుకొన్నారు.

ఇంగితజ్ఞుడైన (ఇతరుల ముఖవర్ణ చేష్టాదులను పట్టి వాళ్ల అభిప్రాయం గ్రహించే శక్తిగల మహాబుద్ధి శాలి యైన సాత్యకి వీళ్ల ఆలోచనలను కనిపెట్టి కృతవర్మతో - “వెంటనే సైన్యం సన్నద్ధం చేసి నువ్వు యుద్ధ సన్నద్ధుడవై, సభాద్వారం దగ్గర ఉండు. నేను లోపలికి వెళ్లి కృష్ణుని కీ విషయం చెపుతాను” అని ఆతనిని హెచ్చరించి లోనికి వెళ్లి ఆ విషయం ముందుగా కృష్ణునికీ, తరువాత ధృతరాష్ట్రునికీ, విదురునికీ తెలిపాడు - “కణకణలాడుతూన్న నిప్పును మూఢులైన బాలలు బట్టలో మూటకడదాం అనుకొన్నట్లు, ఈ దుర్బుద్ధులు కృష్ణుణ్ణి బంధించాలనుకొంటున్నారు.”

**ఇమం హి పుణ్డరీకాక్షం జిఘృక్షన్త్యల్పచేతసః**
**పటేనాగ్నిం ప్రజ్వలితం యథా బాలా యథా జడాః.**

(ఉద్యోగపర్వం 130.17)

విదురుడు ధృతరాష్ట్రునితో -"నీ పుత్రులకు కాలం మూడింది. కృష్ణుణ్ణి బంధించాలనుకొంటున్నారట. వీళ్లందరినీ అత డొక్కడే సంహరించగలడు. అతనిని ఏమి చేసినా వీళ్లు అగ్నిలో పడ్డ మిడతలైపోతారు. అయితే ధర్మాత్ముడైన కృష్ణుడు ఇప్పుడు, ఇక్కడ ఆ పని చెయ్యడు" అన్నాడు.

కృష్ణుడు ధృతరాష్ట్రుణ్ణి ఉద్దేశిస్తూ, అక్కడ ఉన్నవాళ్లందరూ వింటూండగా, ఇలా అన్నాడు - "రాజా! మీవాళ్లు చాలా కోపంతో ఉన్నారట. వాళ్లు నన్ను బంధిస్తారో, నేను వాళ్లను బంధిస్తానో - ముందుగా నీ అనుమతి కోరుతున్నాను. వీళ్లు పాండవుల సంపదలను ఆశిస్తూ తమ సంపదలే పోగొట్టుకోనున్నారు. వీళ్లనందరినీ నేనొక్కడనే సంహరించగలను. అదే వీళ్ల అభిమత మైతే పాండవులు కృతకృత్యులైనట్లే. వీళ్లనీ, వీళ్ల సహాయులందరినీ నేను పాండవులకు అప్పగిస్తే తప్పేమీ లేదు. అయితే- మహారాజా! నీ సన్నిధిలో అలాంటి చెడ్డ పని చెయ్యను. నీ కుమారులు ఏమి చేయదలచుకొన్నారో అది చేయమనుము. నీ కుమారులందరికీ కూడ అనుమతి ఇస్తునాను."

ఈ మాట విన్న ధృతరాష్ట్రుడు విదురునితో - "వెంటనే వాళ్ల నందరినీ లోపలికి తీసుకొనిరా" అన్నాడు. ఇష్టం లేకపోయినా అందరూ మళ్లీ సభలోనికి వచ్చారు.

ధృతరాష్ట్రుడు తీవ్రంగా కుమారులను నిందించాడు. విదురుడు దుర్యోధనునికి, కృష్ణుని చేతిలో మరణించిన మహావీరుల పేర్లు చెపుతూ - "కృష్ణునికి ఏ మాత్రం కీడు తలపెట్టినా నీవు సమూలంగా నశించిపోతావు" అన్నాడు.

### కృష్ణుడు విశ్వరూపము చూపుట

కృష్ణుడు దుర్యోధనునితో - "ఓ దుర్బుద్ధీ! నే నొక్కడనే ఉన్నాననుకొన్నావు కాబోలు, నన్ను బంధించాలనుకొంటున్నావు. పాండవులు, యాదవులు, ఆదిత్యులు, రుద్రులు, వసువులు, మహర్షులు ఇంకా ఎంతో మంది ఇక్కడనే ఉన్నారు- చూడు" అని అంటూ అట్టహాసం చేశాడు.

కృష్ణుని శరీరంలో మెరుపుల వలే లోకపాలకులు, సమస్త దేవతలు, సిద్ధులు, సాధ్యులు, యక్షరాక్షసోరగులు, పాండవులు, యాదవులు కనబడ్డారు. నేత్రాల నుంచి, నాసికా రంధ్రాల నుంచి, చెవుల నుంచి అగ్నిజ్వాలలు బయలుదేరాయి. భయంకరమైన ఆ రూపం చూడగానే ద్రోణ- భీష్మ- విదుర - సంజయులూ, ఋషులూ తప్ప మిగిలిన సభ్యులందరూ కళ్లు మూసుకొన్నారు. జనార్దనుడు దివ్యదృష్టి ఇవ్వడం చేత అక్కడి వా ళ్లందరూ ఆ విశ్వరూపం చూడగలిగారు.

ధృతరాష్ట్రుడు - "పుండరీకాక్షా! జగత్తుకు హితం చేసేవాడవు నీవే; నీవే అనుగ్రహించాలి" అని ప్రార్థిస్తూ "కృష్ణా! నాకు నిన్ను



మాత్రమే చూడాలని ఉంది మరెవరినీ చూడడం నా కిష్టం లేదు. నా చూపును ఉపసంహరించు" అన్నాడు.

**భగవన్ మమ నేత్రాణామన్తర్ధానం వృణే పునః**
**భవన్తం ద్రష్టుమిచ్ఛామి నాన్యం ద్రష్టుమిహోత్సహే**

(ఉద్యోగపర్వం 131.18)

తరువాత కృష్ణుడు తన విశ్వరూపాన్ని ఉపసంహరించి ఋషుల అనుజ్ఞ పొంది సాత్యకి- కృతవర్మల భుజాల మీద చేతులు వేసి నడుస్తూ, బైటకు వచ్చాడు.

కృష్ణుడు రథం దగ్గర ఉండగా ధృతరాష్ట్రుడు - "జనార్దనా! నాకు పుత్రుల విషయంలో ఏమాత్రం అధికారం ఉన్నదో చూచావు కద! కురువంశీయుల మధ్య శాంతిని కోరుతూన్న నేనున్న ఈ పరిస్థితి నీకు తెలిసినదే గాన నా విషయంలో ఏమాత్రము శంకించకుము. పాండవుల విషయంలో నా కేమాత్రమూ పాపబుద్ధి లేదు" అన్నాడు.

కృష్ణుడు ద్రోణ-భీష్మ-విదుర-శకుని-కృపాచార్యులతో - "కౌరవ సభలో ఏమి జరిగిందో మీ రందరు ప్రత్యక్షంగా చూచారు కదా? ఆ మూఢుడు, శిష్టత్వం లేకుండా కోపంతో ఎగిరిపడుతున్నాడు. రాజైన ధృతరాష్ట్రుడు నే నేమీ చేయలేని స్థితిలో ఉన్నానంటున్నాడు. నేను యుధిష్ఠిరుని దగ్గరికి వెడతాను" అని అంటూ బయలుదేరాడు. అతని వెనుక భీష్మాదులు కూడా వెళ్లారు.

### కృష్ణుని ద్వారా కుంతి పాండవులకు పంపిన సందేశం

కృష్ణుడు తిన్నగా మేనత్త యైన కుంతిని చూడడానికి వెళ్లి, ఆమెకు పాదాభివందనం చేసి కౌరవసభలో జరిగిన దంతా ఆమెకు నివేదించాడు.

"ఇంక నేను పాండవుల దగ్గరికి వెడుతున్నాను. వాళ్లతో ఏమి చెప్పమంటావో చెప్పు" అన్నాడు.

"కేశవా! యుధిష్ఠిరునితో నా మాటగా ఇలా చెప్పు- పుత్రా! నీ స్వధర్మం చాలా దెబ్బతింటూన్నది. కాలం వ్యర్థం చెయ్యకు."

(సశేషం)



# తిరుమల చరితామృతం

151

(గత సంచిక తరువాయి)

స్వాధ్యాయం చేసి, వేద పారాయణం (క్రమాంతం) ఆ తర్వాత ఘనాపాఠులవడం ఒక ఎత్తు... అంటే వారి వారి వేదశాఖలు, ప్రాచీన కాలం నుంచి వచ్చే సంప్రదాయానుసారం, గురువుల వద్ద నుంచి ముఖతః రొట్టు వేసి వల్లించి నేర్చుకోవడం ఒక పరంపరగా వేల సంవత్సరాల నుంచి వస్తోంది. ఈ వేదాలకు వ్రాతప్రతులుండేవి కావు. స్వరం దెబ్బతినకుండా, తప్పులు లేకుండా సంహితను క్రమపద్ధతిలో ఘన పద్ధతిలో వల్లె వేసే ప్రక్రియ, సంహితలో తప్పులు రాకుండా ఉండడానికి, మన ప్రాచీనులు అవలంబించిన విధానం నడుస్తోంది. ఇలా 8 సంవత్సరాలు కష్టపడి క్రమం, 12 సంవత్సరాలు నేర్చుకుని ఘనపాఠులు అయినా వేదం వల్లె వేయడం వస్తుందే కాని, వారికి వేదార్థం తెలియదు. ఈ మధ్యకాలం వరకూ, ఈ వేద పండితులకు వేదమంతా కంఠస్థమయినా చాలామందికి చదవడం, వ్రాయడం వచ్చేవి కాదు. వేదార్థం తెలియాలంటే షడంగాలు అధ్యయనం చేయాలి. న్యాయం, వ్యాకరణం, మీమాంస, తర్కం ఇలా శాస్త్ర అధ్యయనం చేసిన వారికే వేదార్థం తెలుస్తుంది. అదీ ఏ ఒక్క శాస్త్రమో చదివినా అర్థం చేసుకొనే అవకాశం లేదు.

శ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రి నాకు చెప్పినది - తాను 48 సంవత్సరాలు వేదం/శాస్త్ర అధ్యయనం చేస్తూనే గడిపితే గాని వేదార్థం తెలిసే అవకాశం రాలేదన్నారు. అలాంటి అవకాశం ఎంతమందికి దొరుకుతుంది. వారి కుటుంబంలో, వారి సహోదరులు లౌకిక ఉద్యోగాలలో న్యాయమూర్తులుగా, ఇతర ఉద్యోగాలకు వెళ్తే, ఈయనకు వారి తల్లిదండ్రులు ప్రోత్సాహం చేసి, 48 సంవత్సరాలు అధ్యయనానికి ఆర్థిక సహాయం అందించి పోషించారు కనుక ఆయనకు అవకాశం కల్గింది. అలాంటి అవకాశం పూర్వకాలంలో రాజులూ, జమీందారులూ పండితులకు కల్గించి, పోషించి, మడులు, మాన్యాలూ ఇచ్చి, ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా అధ్యయనం పైనే ధ్యాస ఉండేట్లు ఏర్పాట్లు చేసేవారు. దానికి ముఖ్య కారణం ఈ వేద/శాస్త్ర పండితులు, ఆధ్యాత్మిక చింతనతో, తమ బాగోగులు పట్టించుకోక, సమాజశ్రేయస్సు కోసం యజ్ఞయాగాదులు చేస్తూ, జప తపాలతో 'సర్వేజనాః సుఖినోభవంతు' అన్న అకామ్యకర్మ చేస్తూ, దేశం సుభిక్షంగా ఉండాలన్న ఏకైక దీక్షతో జీవితకాలం దేవతలను, భగవంతుని ప్రార్థిస్తూ, కాలం గడిపేవారు.



కీ.శే. పివిఆర్కె ప్రసాద్

వారి లౌకిక అవసరాలు తీర్చడం సమాజం బాధ్యత... వేదాలలో ఎన్నో ప్రక్రియలు... సమాజ శ్రేయస్సుకు, రాజు క్షేమానికి, దేశం సుభిక్షంగా ఉండడానికి, అకాలవర్షాలు లేకుండా సకాల వర్షాలతో దేశం సస్యశ్యామలంగా ఉండడానికి ఉన్నాయి. ఇవి కాక, మానవుని ఏ కోరిక తీరాలన్నా వేదాలలో విధానాలు ఉన్నాయి. శాస్త్రం చెప్పిన రీతిలో యోగ్యులైనవారు నిష్ఠతో కర్మ చేసినట్లయితే ఫలితం నిశ్చయం... కామ్యకర్మలు-

అంటే శత్రునాశనానికో, సంతానప్రాప్తికో, ధనధాన్యాదులకో, ఆరోగ్యం కోసమో, రాజ్యకాంక్షతోనో పదవీకాంక్షలోనో, ఇంకేదైనా సరే కోరిక తీర్చుకోవడానికి శాస్త్రంలో విధివిధానాలు సూచించారు... అలా సమాజానికి, సామాన్య ప్రజానీకానికి సుఖశాంతులు కలగజేయడానికి, కోరికలు తీర్చడానికి మన ఋషిమునులు మంత్రద్రష్టలై వేదాల నుంచి అ ప్రక్రియలు చేసే విధానాలను నిర్దుష్టంగా ఏర్పాటు చేసి, వాటిని సక్రమంగా జరిపే బాధ్యత, ఈ శాస్త్ర, వేద పండితులకు అప్పగించారు. ఇతర ధ్యాస లేకుండా, సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు చేయడమే ఈ పండితుల ప్రథమ కర్తవ్యం.

◆◆◆

ఈ రోజుల్లో సామాన్యంగా వేదాలు ఎందుకున్నాయని ప్రశ్నిస్తే, సామాన్యులు చెప్పేది- సభలలోనూ, పుణ్యకార్యక్రమాలలోనూ వేద ఆశీర్వాదం చేయడానికని, లేదా ఆలయాల్లో వేద పండితులు వారి భుక్తి కోసం, తిరుమల తిరుపతి దేవస్థానాల ఆర్థిక సహాయంతో కొన్ని గంటలు వేద పారాయణం చేయడానికనీ... ఈ వేదాలన్నీ వేద పండితుల



(బ్రాహ్మణుల) బ్రతుకుతెరువు కోసమన్న అభిప్రాయం చాలామందిలో ఉంది... కొన్ని జిల్లాలలో, ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల్లో, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సంవత్సరానికి ఒకసారి వేదాభిమానులు వేదసభలు చేసి, వేద పండితులకు సత్కారం చేసే సంప్రదాయం ఉంది. (సశేషం)

(తిరుమల చరితామృతం పుస్తకం నుంచి)

---

(5వ పేజీ తరువాయి... సంపాదకీయం...)

ధార్మిక పరిషత్ ఉంటే అది అలంకార కమిటీగా ఉండకూడదు. దానికి స్పష్టమైన అధికారాలు ఉండాలి. పీఠాధిపతులు, ధర్మాచార్యులు, వేద-ఆగమ పండితులు, భక్త సమాజ ప్రతినిధులు అందులో నిజమైన భాగస్వాములుగా ఉండాలి. పేర్లు ప్రకటించి, సమావేశాలు పెట్టకుండా, నిర్ణయాధికారం ఇవ్వకుండా, ఫొటోలు తీసి వ్యవస్థ నడుస్తోందని చెప్పడం భక్తులను మభ్యపెట్టడమే. ప్రతి పెద్ద దేవస్థానం తన చుట్టుపక్కల గ్రామాలను ధార్మిక సేవా పరిధిగా స్వీకరించాలి. ప్రతి జిల్లాలో ధర్మప్రచార కేంద్రాలు ఉండాలి. పాఠశాలలు, కళాశాలలు, గిరిజన ప్రాంతాలు, పట్టణ బస్తీల్లో సాంస్కృతిక-ధార్మిక అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలి. సనాతన ధర్మం అంటే కేవలం పూజావిధానం కాదని-నైతిక జీవనం, కుటుంబ విలువలు, సేవ, దానం, ప్రకృతి పట్ల గౌరవం, సమాజ బాధ్యత అని కొత్త తరానికి అర్థమయ్యేలా కార్యక్రమాలు రూపొందించాలి.

ముఖ్యంగా, ఆలయ ఆదాయంపై రాజకీయ దృష్టి తగ్గాలి. దేవాలయాలపై నియామకాలు అధికార అనుగ్రహాలుగా మారకూడదు. దేవాలయ పాలక మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా కనిపించకూడదు. ధార్మిక సంస్థలపై పదవులు సేవాభావంతో, నిష్పక్షపాతంగా, అర్హత ఆధారంగా ఇవ్వాలి. ఆలయాన్ని ఎవరి రాజకీయ ప్రయోజనానికి ఉపయోగించినా అది భక్తుల విశ్వాసాన్ని అవమానించినట్టే. ప్రభుత్వం గుర్తుంచుకోవాల్సిన గుణపాఠం స్పష్టంగా ఉంది. భక్తి నిధిపై అధికారం అంటే భక్తి వ్యవస్థపై బాధ్యత. ఆదాయాన్ని నియంత్రించాలంటే ధర్మాన్ని పరిరక్షించాలి. హుండీ లెక్కించాలంటే ధర్మప్రచార ఫలితాలను కూడా లెక్కించాలి. ఆస్తులపై పట్టు ఉంటే ఆచారాలపై గౌరవం ఉండాలి. దేవాలయాల నుంచి ఆదాయం ఆశించే ప్రభుత్వం, దేవాలయాల ద్వారా ధర్మం సమాజానికి చేరేలా చేయాల్సిందే.

భక్తుల మౌనం బలహీనత కాదు. వారి సహనం శాశ్వతం కాదు. దేవాలయాల పవిత్రత, సంప్రదాయాలు, ధార్మిక ప్రయోజనాలు పదేపదే నిర్లక్ష్యానికి గురైతే ప్రశ్నించడం సహజం. ఆ ప్రశ్నలను విరోధంగా చూడకుండా హెచ్చరికగా చూడాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం యజమాని కాదు, జవాబుదారి. ఆలయ సంపద భక్తుల విశ్వాస నిధి. దేవాలయ పరిపాలన ఒక పవిత్ర బాధ్యత. దేవాదాయ శాఖ ఆదాయ లెక్కల కార్యాలయం కాదు; ధర్మసంపద పరిరక్షక వ్యవస్థగా మారాలి. ఇదే మార్పు రావాలి. ఇదే సమాజం కోరుతున్న జవాబుదారీతనం.

'ధర్మో రక్షతి రక్షితః' అనే వాక్యం గోడపై రాసే సూక్తి కాదు. పాలనలో ఆచరించాల్సిన ధర్మసూత్రం. ధర్మాన్ని కాపాడే వ్యవస్థలను బలపరచిన ప్రభుత్వమే చరిత్రలో గౌరవం పొందుతుంది. ఆలయాలను కేవలం ఆదాయ కేంద్రాలుగా మార్చిన పాలన మాత్రం ఎంత ప్రచారం చేసుకున్నా కాలపరీక్షలో నిలబడదు. ■

అరణ్య కాండ




'ఆంధ్ర వాల్మీకి'

**వాసుదాసస్వామి**

(వావిలికొలను సుబ్బారావు)

**విరచిత**

# 'మందర-మకరందం'




(గత సంచిక తరువాయి)

నన్ను ఆశ్రయించేదాకా ఎవరే పాపాలు చేసినా వారి పాపఫలం వాళ్లే అనుభవిస్తారని, వారిని నేను రక్షించే ప్రయత్నం చేయను. ఒకసారి నన్ను ఆశ్రయిస్తే, నేనే దిక్కని వారి రక్షాభారం నామీద వేస్తే, పాపకార్యాలు చేయకుండా వుండే దిక్కులేని వారిని రక్షించడమే నాపని. దానికి నేను కట్టుబడి వున్నాను. అలాంటి వారిని, నా రక్షణలో వున్నవారిని, నా ఆశ్రితులను, రాక్షసులు చంపుతున్నారు. నా భక్తులు నాప్రాణంతో సమానం. నా భక్తులను బాధించడమంటే నన్ను బాధించడమే. కాబట్టి పగకు దీనికి మించిన కారణం ఏం కావాలి? దీనికి జవాబు చెప్తే, సుమతీ, నువ్వు చెప్పినట్లే చేస్తా. ఇక నా మనోనిశ్చయం విను. సత్యాన్ని రక్షించేందుకు ప్రాణాలైన విడుస్తాను. ప్రాణాల కంటే ఇష్టమైన నిన్నైనా విడుస్తాను. నీ కంటే ప్రియమైన తమ్ముడినైనా విడుస్తాను. కాని సామాన్య విషయమైన ప్రతిజ్ఞ విడువను. అందునా, ముఖ్యంగా, బ్రాహ్మణులకు ఇచ్చిన మాట తప్పను".

శ్రీరాముడు సీతతో ఇంకా ఇలా అన్నాడు: "ఆశ్రిత రక్షా భారాన్ని వహించిన నేను ఆ ఆశ్రితులై, నా పరతంత్రులై, వుండే మునుల కార్యాన్ని రక్షించడం నా విధి. ఒక్క సారి వాళ్లు నాతో మేము నీ ఆశ్రితులం అని చెప్తే చాలదా? గడియ-గడియకు చెప్పాలా? నేనంత మరిచేవాడినా? వారి యోగక్షేమాలు నేను విచారించాల్సినవాడిని. అలాంటిది, వారు వచ్చి, నేను చేయాల్సిన పనిని గుర్తుచేసిన తరువాత, వారికి ప్రతిజ్ఞ చేసికూడా ఎలా నెరవేర్చకుండా వుంటాను? నువ్వు జనకరాజు కూతురువు కదా! ఇది నీకు తెలియని విషయమా? అప్పు తీసుకున్న వాడు మళ్లీ-మళ్లీ అడిగించుకోవచ్చా? అడిగించుకుని ఇవ్వడం శ్లాఘ్యమా? ఇవ్వకపోవడం శ్లాఘ్యమా? రెండూ కావు. నన్ను నమ్మి, నన్ను స్మరించి, నన్ను ధ్యానించి, అర్చించి, జపించి, సేవించి, వర్ణించి, కీర్తించి నాపై ఋణమెక్కించిన వారి ఋణం నేను తీర్చుకోవద్దా? నా భక్తుడిని నేను స్మరిస్తాను. నేను చెప్పిన మాట నెరవేర్చడం ఆలశ్యమైందని నేను విచారపడుతుండగా వారి కార్యం నెరవేర్చకుండా ఎలా వుండగలను? నాకు నీమీద, నీకు నామీద, స్నేహం-మోహం వున్న కారణాన, నువ్వు మంచి మనసున్నదానివైనందున, ఇదంతా చెప్పాను. రక్షోవధకు పూనుకున్నప్పుడు నాకు నీమీద, నీకు నామీద కల స్నేహానికి-మోహానికి విఘ్నం కలుగొచ్చునేమో అన్న నీ అనుమానం గ్రహించాను. అది సహించైనా కార్యం నెరవేర్చాలి. నువ్వు ఉత్తమ స్త్రీవికాబట్టి, నీకిలాంటి మంచి మాటలు చెప్పగలిగాను. స్నేహం-మోహం భర్తకు తమ మీద లేకపోయినా, భర్తలమీద తమకు లేకపోయినా చెప్పగలరా? చెప్పరు. కాబట్టి నువ్వు ఉత్తమగుణ సంపన్నవనీ, నిష్కపట వ్యాపారవనీ మెచ్చాను. నిర్దోషురాలా! కమలహస్తా! నువ్వు పుట్టిన జనక వంశానికి, నీ శీలానికి తగినవిధంగా చెప్పాను. ఇందేం



అనువక్త-వాచవి
**వనం జ్వాలా నరసింహారావు**

దోషం వుంది? నువ్వు సహధర్మచారిణివి. ప్రాణాలకంటే ఎక్కువ ప్రియమైన దానివి''. అని చెప్పి లక్ష్మణుడు, సీత తోడురాగా శ్రీరాముడు విల్లు ధరించాడు.

## సర్గ-11

## విల్లంబులు ధరించి బయల్దేరిన శ్రీరాముడు

ముందు శ్రీరామచంద్రమూర్తి పోతున్నాడు. ఆయన వెనుక రామలక్ష్మణులకు మధ్యలో సీత పోతున్నది. ఆమె వెనుక దనుర్ధరుడై లక్ష్మణుడు ప్రేమతో నడుస్తున్నాడు.

(ఇలా జరగడంలో ప్రణవస్వరూపం, ప్రణవార్థం వుందని వ్యాఖ్యాతలంటారు.''ఓం''అనే అక్షరానికి ప్రణవమని పేరుంది. ఈ ఓం అనేది కేవలం ఒక అక్షరం మాత్రమే కాదు. దాంట్లో అకార, ఉకార, మకారాల మూడక్షరాలున్నాయి. ''అంఉ''= సంధి కలిసి ''ఓ'' అయింది. దానికి ''మ్'' చేరగా ''ఓమ్'' అయింది. ఇందులో అకారం, ఉకారం, రెండూ అచ్చులు కావడంతో సజాతీయాలు ఒక విజాతీయంతో కలిసి ఒక్కటై నందున దాన్ని ఏకాక్షరమంటారు. ఇక ప్రణవానికి అర్థమేంటో తెలుసుకోవాలి. ఈ జగత్తు విష్ణువు వల్ల పుట్టింది. ఆయనలోనే వుంది. ఈ ప్రపంచానికి స్థితి సంయమకర్త ఆయనే...ఆయనే జగత్తు. జగత్సృష్టి, స్థితి, సంహారాలు చేసేవాడు విష్ణువే. ఆయనే అకారవాచ్యుడంటారు. అకార, మకారాల మధ్యన వుండే ఉకారం లక్ష్మీదేవిని గురించి చెప్తున్నది. సర్వదేవేశ్వరుడైన విష్ణువును అకారంతో చెప్పడం జరిగింది. విష్ణువుతోఉద్భూతైన లక్ష్మీదేవిని ఉకారంతో చెప్పడం జరిగింది. విష్ణువే శ్రీరామచంద్ర మూర్తి. లక్ష్మే సీత. శేషుడే లక్ష్మణుడు. ఈ తత్వాన్ని బోధిస్తూ వాళ్లు ఈ వరుసలో నడచారు. ఇందులో విష్ణువు, సర్వదా లక్ష్మీ విశిష్టుడై వుంటాడుకాబట్టి విడిచి వుండడు.

ఇక ఉకారం లక్ష్మిని తెలుపుతుంది కదా! ఆ కారణాన జీవుడు ఈమెను దాటికాని భగవంతుడిని చూడలేడు. ఈమెకే మాయ అని పేరుంది. ఈ మాయను దాటనివాడికి భగవత్ప్రాప్తి లేదు. కాబట్టి జీవుడు ఆమెను అనుసరించి పోవాలి. జీవుడిని భగవంతుడికి కలపడమే ఆమె కృత్యం. దీన్నే పురుషకారం అంటారు. కాబట్టు ఉకారం జీవాత్మ-పరమాత్మలకు నిత్య సంబంధాన్ని చెప్తున్నది. ఈమె ఇరువురి మధ్యన వుండడం వల్ల భగవదనుగ్రహం ఆమె వల్లే రావాలి. మూర్తీభవించిన భగవం తుడి కరుణే లక్ష్మీదేవి. భగవంతుడి ప్రాప్తి లక్ష్మీదేవి వల్లే కలగాలికదా! మూర్తీభవించిన భగవంతుడి కరుణే లక్ష్మీదేవి. భగవంతుడి ప్రాప్తి భగవంతుడి కరుణవల్లే కలగాలికదా! భగవంతుడు కూడా కరుణవల్లే కదా జీవుడిని అనుగ్రహించాలి. విష్ణువు వక్షస్థలంలో కదా లక్ష్మీదేవి వుండేది! తన హృదయానికి తెలియకుండా ఎవరైనా ఏపనైనా ఎలా చేయగలరు? కాబట్టి



శిరస్సు విష్ణువనీ, కంఠం కింది మధ్యభాగం లక్ష్మీదేవి అనీ, భగవత్ సంకల్పం ప్రకారమే లక్ష్మీదేవి చేస్తున్నదనీ అర్థం. ఇక లక్ష్మణుడు శ్రీరాముడికి దాసుడుకానీ ఇతరులకు కాదుకదా! శ్రీరాముడు ముందుపోవడం వల్ల ఆయనను అనుసరించి సీత, ఆమె వెనుక లక్ష్మణుడు పోవడమంటే, ఈ ఇరువురికీ రక్షకుడు రాముడైనట్లు, ప్రకృతికి-జీవుడికి ధారణ-పోషణకర్త భగవంతుడే అని స్పష్టమవుతున్నది. లక్ష్మణుడు ఇరువురికీ వెనుకపోవడం వల్ల అయనకు సీతారాములిద్దరూ సేవ్యులే అని అనుకోవాలి.

ఇదంతా సత్యమేకాని దీనివల్ల మనం తెలుసుకోవాల్సింది ఏంటి? సీతారామలక్ష్మణులు మొదట అరణ్యంలో ప్రవేశించి నప్పుడు, లక్ష్మణుడు దారి చూపిస్తూ ముందు పోతుండేవాడు. దండకలో ప్రవేశించి ఋషులతో స్నేహం అయినతరువాత రామచంద్రమూర్తి ముందు పోసాగాడు. ఈ మార్పుకు కారణమేంటి? శ్రీరామావతారం అనుష్టాన అవతారమనీ, శ్రీకృష్ణావతారం ఆచార్యావతారమనీ చెప్పడం జరిగింది. తన నడవడితో లోకులందరినీ సందేహం లేనివారిగా చేసి ధర్మాన్ని గ్రహించేట్లు చేసినవాడు శ్రీరామచంద్రుడు. శ్రీరాముడు ఋషిమయమైన దండాకారణ్యం ప్రవేశించగానే ఆయన వెంట వారు రాసాగారు. వారందరూ భగవత్ ధర్మ కర్మనిష్టపరు లైనప్పటికీ అంతా ఒక రకం వారు కాదు. కాబట్టి తత్త్వ విచారంలో సందేహాలున్నాయి వారికి. శ్రీరామాదులు అలా పోవడం వల్ల ఋషుల సందేహాలు ఎలా తీరాయంటే... ఎల్లప్పుడూ ఋషులు బ్రహ్మవిచారంలోనే వుంటారు కాబట్టి ఈ ముగ్గురి స్థితి వాళ్లకు ప్రణవాన్ని జ్ఞాపకానికి తెస్తుంది. ప్రణవానికి మూడక్షరాలున్నప్పటికీ, ఏకాక్షరమని చెప్తారు. అలాగే, ప్రకృతి పురుష విశిష్టుడైనా బ్రహ్మానికి అవి శరీరమని చెప్పడం వల్ల, శరీరం-శరీరి ఒక్కటిగా లెక్కించినట్లే, బ్రహ్మం ఒక్కటే అని ఋషులు గ్రహించారు. శ్రీరాముడు అరణ్యవాసం చేశాడంటే, సీతాలక్ష్మణులతో చేసెననేకదా అర్థం? (సశేషం)

# అపూర్వమయిన "కోదండ జలతరంగిణీ" నినాదాలు

(గత సంచిక తరువాయి)

### ఏడవ తరంగము

ఇంట్లో నిత్యం చేసుకునే విధులలో (పూజలు, నిత్యకృత్యాలు) మరియు వ్యవసాయ రంగంలో నీటి యొక్క వినియోగం, దాని ప్రాముఖ్యత ఈ ఏడవ తరంగములో వర్ణించబడ్డాయి.

ఈ ఏడవ తరంగం పురాణేతిహాసాల ఆధారంగా జలం యొక్క పరమాద్భుతమైన రెండు గుణాలను వివరిస్తోంది: ఒకటి జలపానం ప్రాణాలను రక్షిస్తూనే వ్రతఫలాన్ని ఎలా ఇస్తుంది - (అంబరీషుని కథ), రెండు ఆకలి దప్పులతో అలమటించే వారికి జలదానం చేయడం ఎంతటి కీర్తిని, పుణ్యాన్ని ఇస్తుంది - (రంతిదేవుని కథ).

పురాణాల ప్రకారం జలం కేవలం ప్రాణదాత మాత్రమే కాదు, అంబరీషుని విషయంలో ధర్మ రక్షకుడిగా, రంతిదేవుని విషయంలో పరమాత్మ సాక్షాత్కారానికి హేతువుగా నిలిచింది. ఏకాదశి వ్రతాన్ని ముగించి ద్వాదశి ఘడియలు దాటకముందే పారణ చేయవలసిన తరుణంలో దూర్వాస మహర్షి రాక ఆలస్యమైనప్పుడు, అంబరీషుడు కేవలం నీటిని మాత్రమే స్వీకరించి వ్రత నియమాన్ని కాపాడుకున్నాడు. శాస్త్రాల ప్రకారం కేవలం నీరు తాగడం అనేది ఒక రకంగా భోజనం చేసినట్లే (ఆకలి దప్పికలు శాంతిస్తాయి కాబట్టి), మరో రకంగా ఉపవాసం ఉన్నట్లే (అన్నం తినలేదు కాబట్టి ఉపవాస భంగం కాదు).

అదేవిధంగా కరవుతో వరుసగా నలభై ఎనిమిది రోజులు ఉపవాసం ఉండి కృశించిపోయిన రంతిదేవ మహారాజు, దాహంతో ప్రాణాలు విడువబోతున్న ఒక సామాన్య యాచకునికి తనకు లభించిన కొద్దిపాటి జలాన్ని దానం చేశాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న పరాయి జీవికి నీటిని అందించడం వల్ల తనలోని ఆకలి, దప్పిక, శారీరక శ్రమ మరియు శోకమంతా ఒక్కసారిగా తొలగిపోయాయని ప్రకటించి, రంతిదేవుడు జలదానం ద్వారా విశ్వవ్యాప్త కీర్తిని సాధించాడు . పురాణ కథలలోని ఆంతర్యాన్ని ఈ తరంగం చక్కగా తెలియ చేస్తుంది.

### ఎనిమిదవ తరంగము

ఈ ఎనిమిదవ తరంగంలో అనావృష్టి (వర్షాలు పడక పోవడం) మరియు జలక్షామం (నీటి కొరత) ఏర్పడటానికి గల కారణాలు రచయితచెప్పారు. .

ఈ ఎనిమిదవ తరంగం అనావృష్టిని (కరవును) దూరం చేసి, సమృద్ధిగా వర్షాలు కురవడం కోసం మన సంస్కృతిలో, జానపద ఆచారాలలో ప్రజలు చేసే వివిధ రకాల పూజలు, నమ్మకాలు మరియు పారాయణాల విశిష్టతను ఎంతో చక్కగా వివరిస్తోంది.

దేశంలో వర్షాలు పడక కరవు ఏర్పడినప్పుడు వర్షాలు కురవడం కోసం మన సంస్కృతిలో విభిన్న పూజలు, ఆచారాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. పాండవులు ఎక్కడ ఉంటే అక్కడ సుభిక్షం ఉంటుందనే నమ్మకంతో నియమ నిష్ఠలతో మహాభారతంలోని విరాటపర్వాన్ని పారాయణం చేయిస్తారు. పారాయణ ముగింపు రోజున "వరదపాశం" అనే పద్ధతిలో పిల్లలను పిలిచి పాత్రలలో పోసిన పాయసాన్ని చేతులు వాడకుండా కేవలం నాలుకతో ఆస్వాదించమని చెబుతారు.

గ్రామీణ ప్రాంతాలలో కరవును పారద్రోలడానికి పెద్ద కప్పను రోకలికి కట్టి ఊయలలా వేలాడదీస్తూ, ఇంటింటికీ తిరుగుతూ వానల కోసం పాడే "కప్పతల్లి" జానపద పాటలు ప్రకృతిపై జానపదులకు గల నమ్మకాలను ప్రతిబింబిస్తాయి. అదేవిధంగా గోదాదేవి రచించిన తిరుప్పావై లోని "ఆళి మళై క్కణ్ణా" అనే ఆరవ పాశురాన్ని భక్తితో పారాయణం చేస్తే వరుణదేవుని అనుగ్రహం కలిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వైష్ణవుల విశ్వాసం. వివిధ నమ్మకాలనే పూలను ఒక హారంగా ఈ తరంగం మనకు అందిస్తుంది.

### తొమ్మిదవ తరంగము


అతివృష్టిని (అధిక వర్షాలను) తగ్గించడం కోసం "శ్రీమన్నారాయణ సంహిత", "షడ్వింశ బ్రాహ్మణం" మొదలైన గ్రంథాలలో పేర్కొన్న పూజా విధానాలు, పరిహార క్రియలుఈ తొమ్మిదవ తరంగంలో వివరించబడ్డాయి.

ఈ తొమ్మిదవ తరంగం (నవమః తరంగః/సర్గః) జలానికి సంబంధించిన అద్భుతమైన వైదిక శాస్త్ర పరిహారాలను మరియు ఆధునిక పర్యావరణ శాస్త్రవేత్తల (పరిశోధకుల) హెచ్చరికలను సమన్వయం చేస్తూ, విశ్వశాంతికి 'శుభ సంకల్పం' ఎంత అవసరమో ప్రబోధిస్తోంది.

ప్రకృతిలో అనుకోని వైపరీత్యాలు, కొండచరియలు విరిగిపడటం, పెద్ద వృక్షాలు కూలిపోవడం లేదా రాళ్లు నీటిపై

తేలడం వంటి వింతలు జరిగినప్పుడు కీడును నివారించడానికి సాక్షాత్ సూర్యుడిని ప్రార్థిస్తూ సామవేద మంత్రాలను పఠించేవారు. ఇలాంటి దుశ్శకునాల నివారణ గురించి షడ్వింశ బ్రాహ్మణంలోని ఆరవ అధ్యాయంలో విస్తృతంగా వివరించబడింది.

ప్రాచీన శాస్త్రాలతో పాటు నేటి ఆధునిక పర్యావరణ శాస్త్రవేత్తలు కాలుష్యం వల్ల వచ్చే ముప్పుల గురించి తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. వాతావరణ కాలుష్యం కారణంగా అంటార్కిటికా ఖండంలో మంచు కరిగి సముద్రంలో చేరడం వల్ల జలగండం పొంచి ఉందని చెప్తున్నారు. సూర్యగోళంలో ప్రతి పదకొండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే మార్పులు మరియు సూర్య మచ్చల వల్ల భూమిపై అతివృష్టి కురుస్తుందని బ్రిటన్ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఉష్ణాధిక్యం పెరగడం వల్ల సముద్ర జలాలు వ్యాకోచించి (Thermal Expansion) తీర ప్రాంతాలు మునిగిపోతాయని జోసెఫ్, జార్జ్, కేంద్రీ పోల్లాక్, జి.బి. పంత్ వంటి అంతర్జాతీయ, జాతీయ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తుల నుండి భూమిని రక్షించు కోవడానికి కాలుష్య నివారణ దిశగా మానవాళి శ్రమించడం తక్షణ కర్తవ్యం. నేటి మానవాళి కర్తవ్యాన్ని ఈ తరంగంలో రచయిత చక్కగా నిర్దేశించారు.




### పదవ తరంగము

సుశ్రుత సంహిత, బృహత్సంహితలలో చెప్పబడిన పద్ధతులను అనుసరించి నీటిని శుద్ధి చేసే (జల శుద్ధి) విధానాలు ఈ పదవ తరంగంలో పేర్కొనబడ్డాయి.

ఈ పదవ తరంగం సుశ్రుత సంహిత (45వ అధ్యాయం) ఆధారంగా జలాన్ని పరీక్షించే అద్భుతమైన ఆయుర్వేద పద్ధతులను, అలాగే తొలి వాన నీటిని ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తోంది.

సమస్త వస్తువులను శుద్ధి చేయడానికి ఉపయోగపడే జలానికి కూడా ఇతర ద్రవ్యాల సహాయంతో శుద్ధి అవసరమవుతుందని సుశ్రుత సంహిత పేర్కొంది. ఆశ్వయుజ మాసంలో కురిసే వర్షపు జలాన్ని పరీక్షించడానికి ఒక విలక్షణమైన పద్ధతిని సుశ్రుత మహర్షి సూచించారు. వండిన తెల్లటి అన్నం ముద్దను ఒక వెండి పాత్రలో ఉంచి కురుస్తున్న వర్షంలో కొంత సమయం ఉంచాలి. ఆ అన్నం రంగు మారకుండా ఉంటే అది అత్యంత స్వచ్ఛమైన గాంగ జలమని, ఒకవేళ అన్నం రంగు మారి పాడైపోతే అది సాముద్ర జలమని గ్రహించాలి.

అదేవిధంగా వర్షాకాలంలో కురిసే తొలి వాన నీటిని లేదా నదులలోకి కొత్తగా వచ్చే వరద నీటిని (నవజలం) త్రాగడం గానీ, అందులో మునిగి స్నానం చేయడం గానీ చేయకూడదని సుశ్రుతుడు హెచ్చరించారు. వాతావరణంలోని కాలుష్యం, నేలపై ఉన్న దుమ్ము-ధూళి కొత్త నీటిలో కలవడం వల్ల అది చర్మ వ్యాధులను, జీర్ణకోశ వ్యాధులను కలిగిస్తుందని ఆయుర్వేదం స్పష్టం చేస్తోంది. వర్షాకాలంలో వచ్చే కొత్త నీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఈ అధ్యాయం హెచ్చరిస్తోంది.

### పదకొండవ తరంగము

జలచరాల (నీటిలో నివసించే ప్రాణుల) రకాలు, తాబేళ్ల రకాలు మరియు నావికులు (పడవ నడిపేవారు), చేపలు అమ్మేవారి జీవన విధానం పదకొండవ తరంగములో వర్ణించబడింది.

ఈ పదకొండవ తరంగం వేదాలు మరియు వరాహమిహిరుని బృహత్సంహిత ఆధారంగా జలచరాలు (నీటిలో నివసించే జీవులు) జలాశయాల శుద్ధీకరణకు, పర్యావరణ సమతుల్యతకు మరియు మానవ శ్రేయస్సుకు ఎలా దోహదపడతాయో ఎంతో అద్భుతంగా వివరిస్తోంది.


వేద వాఙ్మయంలోని కృష్ణయజుర్వేదం, శుక్లయజుర్వేదం మరియు అథర్వవేదాలలో జలాశయాలను ఆశ్రయించి జీవించే అనేక జలచర జీవుల ప్రస్తావన ఉంది. చేపలు, మొసళ్ళు, నీటి పక్షులు, కొంగలు, హంసలు మరియు తాబేళ్లు నీటిలోనే జన్మించి జీవిస్తాయి. చెరువులు, సరస్సులలో తిరిగే ఈ జలచరాలు నీటిలో ఉండే హానికరమైన పురుగులు, దోమల లార్వాలు మరియు సూక్ష్మ కీటకాలను భక్షించి సహజ సిద్ధంగా నీటిని శుద్ధి చేస్తాయి. అందుకే యజ్ఞయాగాదులకు మూలమైన వాజసనేయ సంహితలో తాబేలును "జలాశయ అధిపతి" అని కొనియాడారు.

నేలపై తిరిగే చీమలు కూడా భూమి లోపల ఉండే జలధారలను గుర్తించగలవు. ఎక్కడైతే చీమల సంచారం ఎక్కువగా ఉంటుందో అక్కడ భూగర్భంలో కచ్చితంగా నీటి

ఊటలు ఉంటాయని ప్రాచీన జలశాస్త్రం చెబుతోంది. వరాహమిహిరుడు తన బృహత్సంహితలోని దకార్గళ అధ్యాయంలో స్ఫటికం, వెండి, నీలమణి వంటి కాంతులు కలిగిన తాబేళ్లను జలాశయాలలో పెంచడం వల్ల ఆ ప్రాంతపు పాలకుల కీర్తి ప్రతిష్టలు వృద్ధి చెందుతాయని వివరించారు. నీటిని కాపాడటంలో ప్రతి జీవికి ఒక పాత్ర ఉందని మన మహర్షులు గుర్తించడం వారి పర్యావరణ స్పృహకు నిదర్శనం.

నీటిలో ఉండే ప్రతి చిన్న జీవి- చేపల నుండి తాబేళ్ల వరకు, నేలపై ఉండే చీమల నుండి ఆకాశంలో తిరిగే జలపక్షుల వరకు?ప్రకృతిని, నీటిని కాపాడటంలో తమవంతు పాత్రను పోషిస్తున్నాయని, వాటిని రక్షించడం మానవాళి బాధ్యతని ఈ అధ్యాయం మనకు గుర్తుచేస్తోంది.

### పన్నెండవ తరంగము



జలానికి సంబంధించిన అలంకారాలు, న్యాయాలు (సామెతలు/లోకోక్తులు), జాతీయాలు పన్నెండవ తరంగంలో ఉన్నాయి.

ఈ పన్నెండవ తరంగంలో మహాకవి కాళిదాసు విరచిత రఘువంశ మహాకావ్యం (ప్రథమ, ద్వితీయ సర్గల) నుండి గ్రహించిన అద్భుతమైన శ్లోకాల ఆధారంగా జల, వాయు తత్వాలను, వశిష్ఠాశ్రమ వైభవాన్ని మరియు ఆశ్రయ బలాన్ని ఎంతో చక్కగా వివరిస్తోంది.

మహాకవి కాళిదాసు తన రఘువంశ మహాకావ్యంలో జల, వాయు తత్వాలను వర్ణిస్తూ వశిష్ఠాశ్రమ వైభవాన్ని పేర్కొన్నారు. ఆశ్రమంలో జరిగే యజ్ఞకుండాల నుండి వచ్చే నెయ్యి సువాసనలతో కూడిన ధూమమే మేఘాలుగా మారి వర్షాలను ప్రసాదిస్తుందని చెప్పబడింది.

దిలీప మహారాజు తన బాధను విన్నవించినప్పుడు వశిష్ఠ మహర్షి క్షణకాలం పాటు ధ్యానంలో ఉండిపోవడాన్ని, కదలిక లేని స్వచ్ఛమైన సరస్సుతో (సుప్తమీన హ్రదం) కాళిదాసు అద్భుతంగా పోల్చారు. మనసును నీటిలా నిర్మలంగా ఉంచుకోవడమే నిజమైన యోగి లక్షణమని దీని భావం. అలాగే, మహా వృక్షాలను కూల్చగలిగే చండమారుతం కూడా గట్టి పర్వతాన్ని తాకినప్పుడు బలహీనపడుతుందని, బలహీనమైన చిన్న మొక్కలు పర్వతాన్ని ఆశ్రయించడం వల్ల రక్షించబడతాయని చెప్పడం ద్వారా లోకంలో గొప్పవారి ఆశ్రయం వల్ల లభించే రక్షణను కాళిదాసు కవిత్వ రూపంలో అందించారు.

ఈ పన్నెండవ తరంగం జలానికి మూలమైన యజ్ఞధూమ ప్రాధాన్యతను చెబుతూనే, కదలిక లేని జలాశయం (హ్రదం) ద్వారా మానసిక ప్రశాంతతను, పర్వత-వృక్షాల దృష్టాంతం ద్వారా పర్యావరణ రక్షణ మరియు ఆశ్రయ బలాన్ని కాళిదాసు కవిత్వ వైభవంతో ఎంతో రమణీయంగా ఆవిష్కరించింది.

### పదమూడవ తరంగము

ఈ పదమూడవ తరంగం వేదవాఙ్మయమైన శతపథ బ్రాహ్మణం, మహాభారతం మరియు మత్స్య పురాణాదులలో ప్రసిద్ధి గాంచిన "జలప్లావన కథ" ద్వారా సృష్టి వినాశనాన్ని, జీవజాతుల పునరుత్పత్తిని మరియు ఒక అద్భుతమైన నైతిక సందేశాన్ని ఆవిష్కరిస్తుంది.

శతపథ బ్రాహ్మణం, మహాభారతం మరియు మత్స్య పురాణాలలో ప్రసిద్ధి గాంచిన జలప్లావన కథ (The Great Flood) సృష్టి పరిణామాన్ని అద్భుతంగా వివరిస్తుంది. వైవస్వత మనువు నదిలో జలశుద్ధి చేసుకుంటున్న సమయంలో చేతిలోకి వచ్చిన ఒక చిన్న చేప పిల్లను దయతో కాపాడాడు. ఆ చేప చెప్పినట్లే కాలక్రమేణా భూమిపై మహా ప్రళయం వచ్చి సమస్త సృష్టి జలమయమైపోయింది.

మత్స్యమూర్తి ఆదేశం ప్రకారం మనువు ఒక పెద్ద నావను సిద్ధం చేసుకుని, అందులో సమస్త జీవుల మరియు వృక్షాల విత్తనాలను (బీజాలను) భద్రపరిచాడు. ఆ మహా మత్స్యం నావను హిమాలయాలలోని 'మనోరవ సర్పణము' అనే శిఖరానికి చేర్చి మనువును రక్షించింది. ఆ మనువు ద్వారానే మళ్ళీ నూతన జీవసృష్టి ప్రారంభమైంది కాబట్టే మనకు "మానవులు" అనే పేరు వచ్చింది. ఎదుటి ప్రాణి చిన్నదైనా తక్కువ చేసి చూడకూడదని, మనం రక్షించిన ఆ చిన్న జీవే భవిష్యత్తులో మన ప్రాణాలను రక్షించే మహాశక్తిగా మారుతుందనే గొప్ప నైతిక సందేశాన్ని ఈ కథ అందిస్తోంది.

ఈ విధంగా జలం అనేది శారీరకంగా మానవునికి ఆరోగ్యాన్ని ఇస్తుందని చెబుతూ ఈ తరంగం జలానికి సంబంధించిన ఇలాంటి పవిత్ర కథలు మానవ మనస్సుకు ఎంతో ఉన్నతమైన ధర్మోపదేశాన్ని అందించింది.

ఇలాజలానికి సంబంధించిన ఎనిమిది (8) చక్కని కథలు ఇందులో ఉన్నాయి.

### పద్నాలుగవ తరంగము

ఈ పద్నాలుగవ తరంగం (చతుర్దశః తరంగః - జలౌకా చికిత్స) ఆయుర్వేద శల్యచికిత్సా పితామహుడు సుశ్రుత మహర్షి

అందించిన అత్యంత విలక్షణమైన "జలౌకా చికిత్స" (Leech Therapy / జలగల ద్వారా వైద్యం) గురించిన ప్రాచీన మరియు ఆధునిక వైద్య శాస్త్ర సమన్వయాన్ని అద్భుతంగా వివరిస్తుంది.

ఆయుర్వేద శల్యచికిత్సా పితామహుడు సుశ్రుత మహర్షి అందించిన జలౌకా చికిత్స (Leech Therapy) అత్యంత విలక్షణమైనది. నీటిని ఆశ్రయించి ఉండే ఈ జలగలను సంస్కృతంలో రక్తపాతా, జలయుక్తా వంటి అనేక పేర్లతో పిలుస్తారు. సుశ్రుత సంహిత ప్రకారం వీటిలో విషమున్నవి, విషము లేనివి అని రెండు రకాలు ఉండగా, వైద్యంలో కేవలం విషము లేని జలగలను మాత్రమే ఉపయోగిస్తారు.

సుమారు పద్దెనిమిది వందల సంవత్సరాల క్రితమే గ్రీక్ వైద్యుడు గాలెన్ కూడా కలుషిత రక్తాన్ని తొలగించడానికి జలగలను ఉపయోగించారు. ఆధునిక కాలంలో ప్లాస్టిక్ సర్జరీ చేసినప్పుడు రక్తప్రసరణ సరిగ్గా జరగడానికి, అలాగే గుండె జబ్బుల చికిత్సలో రక్తం గడ్డకట్టకుండా చేయడానికి జలగల లాలాజలం నుండి లభించే "హిరుడిన్" అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. రాజులు, ధనికులు, బాలురు, వృద్ధులు, స్త్రీలు మరియు సుకుమారమైన శరీరం కలవారికి ఎటువంటి నొప్పి తెలియకుండా కలుషిత రక్తాన్ని బయటకు తీయడానికి జలౌకా చికిత్సను మించిన మార్గం లేదని సుశ్రుతుడు నిరూపించారు.

శరీరంలో దాగి ఉన్న దోషాలను, రక్తాశ్రిత వ్యాధులను నయం చేయడానికి దుష్టరక్త శోధన (కలుషిత రక్తాన్ని తీసివేయడం) చాలా అవసరం. తీవ్రమైన, విషపూరితమైన వ్యాధి అవస్థల్లో ఈ రక్తమోక్షణ ప్రక్రియ ప్రాణరక్షణగా నిలుస్తుంది. అందువల్లే ప్రాచీన, ఆధునిక వైద్య శిఖామణులు (భిషగ్వరులు) ఈ జలౌకా చికిత్సను ఎంతో ఉత్తమమైనదిగా కొనియాడారు.

ఈ తరంగంతో జలసంబంధిత చికిత్సా విజ్ఞానం మరింత సుసంపన్నమైంది. నీటిని కేవలం త్రాగడానికే కాక, నీటిలో పెరిగే జీవుల ద్వారా మానవుని ప్రాణాంతక వ్యాధులను సైతం నయం చేయవచ్చనే 'జల-వైద్య మహత్యం' ఈ అధ్యాయంలో ఎంతో శాస్త్రీయంగా ఆవిష్కృతం చేయబడింది.

**అనుబంధము** (చివరి భాగం)

దోనయామాత్య కవి తెలుగుభాషలో రాసిన ''సస్యా నందము'' అనే కావ్య పరిచయం అనుబంధంగా రచయిత వ్రాసారు.

"జలవిజ్ఞానమనే నదిలో నా బుద్ధి మేర మునిగి, పవిత్రమైన ఆలోచనలతో ఈ భూమిపై నేను ధన్యుడినయ్యాను. ఖమ్మం పట్టణ నివాసి అయిన కోదండరామాచార్యుడిచే రాయబడిన ఈ గ్రంథం అందరికీ ఆనందాన్ని కలిగించుగాక!"అని ఈ గ్రంథం చివర ముగింపు పలుకుతూ జలం యొక్క వైశిష్ట్యాన్ని, మానవాళికి ఉండవలసిన బాధ్యతను హెచ్చరిస్తూ, చివరగా భగవత్ కృతజ్ఞతలతో గ్రంథాన్ని మంగళప్రదంగా ముగించారు.

కోదండ రామాచార్యులుగారు ఈ గ్రంథంలో సూచించిన ఈ అంశాలు మానవులమయిన మనమందరికి ఆలోచనీయాలు. శిరోధార్యాలు.

1. ఈ సృష్టి యొక్క పుట్టుకకు, అంతానికి జలమే కారణం. 'జ' అంటే జన్మ (పుట్టుక), 'ల' అంటే లయము (ముగింపు). ఈ రెండింటి కలయికే "జలమ్".

2. శ్రీహర్షుడి నైషధీయచరిత కావ్యంలో కటి (నడుము) ఉందా లేదా అనే సంశయం గురించిన ప్రస్తావన ఉంది. కానీ, నేడు ప్రతి మనిషి హృదయంలో జలం యొక్క శుద్ధి, సమృద్ధి, పవిత్రత ఇంకా మిగిలి ఉన్నాయా లేదా అనే తీవ్రమైన ఆరాటం, ఆలోచన కలగాల్సిన సమయం ఆసన్నమైంది. జలమనే సృష్టి మూలాన్ని సమూలంగా నాశనం చేయాలని చూసే వారిని మనం అడ్డుకోవాలి.

ఉపనిషత్ వాక్యమైన "లేవండి, మేల్కొనండి, జ్ఞానాన్ని పొందండి'' అనే పిలుపుతో జలాభిమానులందరినీ మేల్కొలుపుతూ, రచయిత తన కృతజ్ఞతా వందనాలను సమర్పించారు. ఈపిలుపు అందరి హృదయాలలో ఎప్పటికప్పుడు ప్రతిధ్వనించాలి. నీటిని కాపాడు కోవాలి. అదే ఈ పుస్తకజలతరంగిణి నాదం. ఈ మధురమయిన జలతరంగిణి నాదాన్ని అక్షరాలలో వినిపించిన శ్రీ కోదండ రామాచార్యులు గారు ధన్యులు.

మొదటి తరంగం నుండి చివరి వరకు వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఆయుర్వేదం (సుశ్రుత, చరక సంహితలు), జ్యోతిష-భూగర్భ శాస్త్రాలు (బృహత్సంహిత), కావ్యాలు (కాళిదాసు రఘువంశం) మరియు ఆధునిక పర్యావరణ విజ్ఞానాల మేళవింపుతో సాగిన ఈ పుస్తకం సంస్కృత భాషాభిమానులకి ఒక విందు భోజనం. సంస్కృత భాషాభిమానులు తప్పనిసరిగా ఈ పుస్తకం చదవండి. వికాసాన్ని పొంది నలుగురికి పంచమని విద్యాభిమానిగా కోరుతున్నాను. స్వస్తి.

**జలవిజ్ఞాన తరంగిణి**

**డా. కె. కోదండ రామాచార్యులు**

పేజీలు : 236

రచయిత పేర, ఇంటి నెం. 1-10-814,

రాపర్తి నగర్, ఖమ్మం - 507 001, ఫోన్: 9849392474

**- ఆచార్య తాడేపల్లి పతంజలి**

# క్షయ సంవత్సరం బార్హస్పత్యమానం

(గత సంచిక తరువాయి)

కలియుగ గత సౌర సంవత్సరాలు: కలియుగం ఆరంభం: క్రీ.పూ 3102. ప్రస్తుతఆంగ్ల సంవత్సరం: 2026 (ఉగాది నాటికి).

1. గతించిన మొత్తం సౌర సంవత్సరాలు

2. గతించిన గురు సంవత్సరాలు

సూత్రం: దీనిని పూర్ణాంకంగా తీసుకుంటే: 5187 గురు సంవత్సరాలు గడిచాయి.

3. విజయ నుండి గణన:సూర్య సిద్ధాంతం ప్రకారం కలియుగాదికి 'విజయ' (వరుస సంఖ్య 27) ఉంది. కాబట్టి వచ్చిన మొత్తానికి 27 కలపాలి.

4. షష్టి వర్ష చక్రంలో స్థానం (60)మొత్తం సంఖ్యను 60 తో భాగించగా వచ్చిన శేషం ప్రస్తుత సంవత్సరాన్ని సూచిస్తుంది.భాగఫలం: 86 (చక్రాలు పూర్తయ్యాయి)శేషం: 54

5. సంవత్సర నామ నిర్ధారణ:వరుస క్రమంలో 54వ సంవత్సరం ఏది?

1. ప్రభవ ... 27. విజయ ... 40. పరాభవ ... 53. సిద్ధార్థి ... 54. రౌద్రి.

గణితం ప్రకారం 54వ సంఖ్య వచ్చింది కాబట్టి, అది "రౌద్రి" నామ సంవత్సరం."సిద్ధార్థి" లుప్తం ఎలా అయ్యింది?

ఇక్కడ మనం గణితంలో గమనించవలసినఅంశం:

◆ మన దక్షిణ దేశ (చాంద్ర) పద్ధతిలో 2026కి "పరాభవ" (40) వస్తుంది.

◆ పైన చేసిన బార్హస్పత్య గణితంలో "రౌద్రి" (54) వచ్చింది.

◆ తేడా: (ఇప్పటి వరకు కలియుగంలో 86 లుప్త సంవత్సరాలు జరిగాయి. 60 తీసివేయగా మిగిలిన తేడా 26? కాదు, చక్రం తిరిగింది కాబట్టి ప్రస్తుతం 14 సంవత్సరాల "ముందు" ఉంది).

లుప్త వివరణ: 2025 (క్రితం సంవత్సరం) లెక్క వేసి ఉంటే, గణితం 53 (సిద్ధార్థి) ని సూచించేది. కానీ గురువు యొక్క అతిచార గతి వల్ల, ఒకే సౌర సంవత్సరంలో గురువు సిద్ధార్థికి సంబంధించిన రాశిని దాటి రౌద్రిలోకి ప్రవేశించడం జరిగింది.''యస్మిన్ రాశౌ గురుః సౌర వర్షే నైవ ప్రపద్యతే స లుప్తః'' అనగాఒక సౌర సంవత్సర కాలంలో గురువు ఏ రాశిలోనూ స్థిరంగాఉండక ఆ రాశిని పూర్తిగా దాటితే, అది లుప్త సంవత్సరం అవుతుంది.



కలియుగం నుండి ఏ ఏ సంవత్సరాలలో లుప్త సంవత్సరాలు వచ్చినాయి? విజయాదిగా వాటి పేర్లు.

కలియుగం ప్రారంభమై ఇప్పటికి 5127 సంవత్సరాలు గడిచాయి. సూర్య సిద్ధాంత గణితం ప్రకారం సుమారు ప్రతి 85.47 సౌర సంవత్సరాలకు ఒక బార్హస్పత్య సంవత్సరం లుప్తమవుతుంది (క్షయం అవుతుంది).దీని ప్రకారం ఇప్పటి వరకు కలియుగంలో సుమారు 60 సంవత్సరాలు లుప్తమయ్యాయి. మొదటి లుప్త సంవత్సరం మరియు జరుగుతున్న లుప్త సంవత్సరాల వివరాలు.

లుప్త సంవత్సరాల గణితం (విజయాదిగా)కలియుగం "విజయ" (సంఖ్య 27) తో మొదలైంది.

1. కలియుగంలో మొదటి లుప్త సంవత్సరంకలిశకం9వ సంవత్సరం(3093 ఃఅఇ)లో శార్వరి లుప్తమై దాని స్థానంలో ప్లవ సంవత్సరం వచ్చింది. గణితం ప్రకారం మొదటి 85-86 సంవత్సరాల మధ్యలో ఒక సంవత్సరం లుప్తమైపోతుంది. ఇవి సుమారు 85 ఏళ్ల వ్యవధితో వస్తాయి.

బార్హస్పత్య మానం ప్రకారం వచ్చినవి. మన దక్షిణ దేశం ప్రభవాది వరుసతో వీటిని పోల్చకూడదు,

2. వర్తమానం, భవిష్యత్తులో రాబోయే లుప్త సంవత్సరాలు

సూర్య సిద్ధాంత సూత్రం (85 ఏళ్ల చక్రం) ప్రకారం భవిష్యత్తు: ప్రస్తుతం: 2026 నాటికి సిద్ధార్థి క్షయం. తర్వాత: 2026 + 85 = 2111 క్రీ.శ. ప్రాంతంలో.

**కలియుగ ఆరంభం నుండి నేటి వరకుల**
**భవిష్యత్తులో రాబోయే క్షయ సంవత్సరాల పట్టిక**

| కలియుగ సంవత్సరం | ఇంగ్లీష్ సంవత్సరం | లుప్త సంవత్సరం | దాని స్థానంలో వచ్చిన సంవత్సరం |
|---|---|---|---|
| 9 | 3093 BCE | శార్వరి | ప్లవ |
| 95 | 3007 BCE | ప్రభవ | విభవ |
| 180 | 2922 BCE | విజయ | జయ |
| 265 | 2837 BCE | సిద్ధార్థి | రౌద్రి |
| 351 | 2751 BCE | వ్యయ | సర్వజిత్తు |
| 436 | 2666 BCE | పరీధావి | ప్రమాదీచ |
| 521 | 2581 BCE | బహుధాన్య | ప్రమాది |
| 607 | 2495 BCE | విశ్వావసు | పరాభవ |
| 692 | 2410 BCE | ప్రజోత్పత్తి | అంగీరస |
| 777 | 2325 BCE | హేవిళంబి | విళంబి |
| 863 | 2239 BCE | రక్తాక్షి | క్రోధన |
| 948 | 2154 BCE | వికృతి | ఖర |
| 1033 | 2069 BCE | నల | పింగళ |
| 1118 | 1984 BCE | చిత్రభాను | స్వభాను |
| 1204 | 1898 BCE | సౌమ్య | సాధారణ |
| 1289 | 1813 BCE | యువ | ధాత |
| 1374 | 1728 BCE | ప్లవ | శుభకృత్ |
| 1460 | 1642 BCE | విభవ | శుక్ల |
| 1545 | 1557 BCE | జయ | మన్మథ |
| 1630 | 1472 BCE | రౌద్రి | దుర్మతి |
| 1716 | 1386 BCE | సర్వజిత్తు | సర్వధారి |
| 1801 | 1301 BCE | ప్రమాదీచ | ఆనంద |
| 1886 | 1216 BCE | ప్రమాది | విక్రమ |
| 1972 | 1130 BCE | పరాభవ | ప్లవంగ |
| 2057 | 1045 BCE | అంగీరస | శ్రీముఖ |
| 2142 | 960 BCE | విళంబి | వికారి |
| 2227 | 875 BCE | రక్తాక్షి | క్రోధన |
| 2313 | 789 BCE | ఖర | నందన |
| 2398 | 704 BCE | పింగళ | కాళయుక్తి |
| 2483 | 619 BCE | స్వభాను | తారణ |
| 2569 | 533 BCE | సాధారణ | విరోధికృత్ |
| 2654 | 448 BCE | ధాత | ఈశ్వర |
| 2739 | 363 BCE | శుభకృత్ | శోభకృత్ |
| 2825 | 277 BCE | శుక్ల | ప్రమోదూత |
| 2910 | 192 BCE | మన్మథ | దుర్ముఖి |
| 2995 | 107 BCE | దుర్మతి | దుందుభి |
| 3081 | 21 BCE | సర్వధారి | విరోధి |
| 3166 | 64 AD | ఆనంద | రాక్షస |
| 3251 | 149 AD | విక్రమ | వృష |
| 3336 | 234 AD | పరాభవ | ప్లవంగ |
| 3422 | 320 AD | శ్రీముఖ | భావ |
| 3507 | 405 AD | వికారి | శార్వరి |
| 3592 | 490 AD | క్రోధన | అక్షయ |
| 3678 | 576 AD | నందన | విజయ |
| 3763 | 661 AD | కాళయుక్తి | సిద్ధార్థి |
| 3848 | 746 AD | తారణ | పార్థివ |
| 3934 | 832 AD | విరోధికృత్ | పరీధావి |
| 4019 | 917 AD | ఈశ్వర | బహుధాన్య |
| 4104 | 1002 AD | శోభకృత్ | క్రోధి |
| 4190 | 1088 AD | ప్రమోదూత | ప్రజోత్పత్తి |
| 4275 | 1173 AD | దుర్ముఖి | హేవిళంబి |
| 4360 | 1258 AD | దుందుభి | రుధిరోద్గారి |
| 4445 | 1343 AD | సర్వధారి | విరోధి |
| 4531 | 1429 AD | రాక్షస | నల |
| 4616 | 1514 AD | వృష | చిత్రభాను |
| 4701 | 1599 AD | ప్లవంగ | కీలక |
| 4787 | 1685 AD | భావ | యువ |
| 4872 | 1770 AD | శార్వరి | ప్లవ |
| 4957 | 1855 AD | అక్షయ | ప్రభవ |
| 5043 | 1941 AD | విజయ | జయ |
| 5128 | 2026 AD | సిద్ధార్థి | రౌద్రి |

నిర్ధారణ: 2026 AD లో 'సిద్ధార్థి' లుప్తమై 'రౌద్రి' వచ్చింది.
మొత్తం లుప్త సంవత్సరాలు (కలియుగాది ఇప్పటివరకు): 61

| | | | |
|---|---|---|---|
| 5213 | 2111 AD | పార్థివ | వ్యయ |
| 5299 | 2197 AD | పరీధావి | ప్రమాదీచ |
| 5384 | 2282 AD | బహుధాన్య | ప్రమాది |
| 5469 | 2367 AD | క్రోధి | విశ్వావసు |
| 5554 | 2452 AD | ప్రమోదూత | ప్రజోత్పత్తి |

మొత్తం లుప్త సంవత్సరాలు (కలియుగాది వరకు): 66
స్వస్తి

**- డా. శంకరమంచి రామకృష్ణ శాస్త్రి**
**శంకరమంచి శివ**




(గత సంచిక తరువాయి)

ఉపనయనం అనేది విద్యార్థి దశ జీవితానికి నాంది. ఈ సమయంలో బ్రహ్మచర్యం (గురుకులంలో వేదాధ్యయనం చేసే దీక్షాకాలం). పాటిస్తూ శ్రద్ధతో చదువుకోవడం కుర్రవాడి కర్తవ్యం. ఈ దశ అధికారికంగా ఇంటికి తిరిగి రావడం ద్వారా పూర్తవుతుంది. ఉపనయనం తరువాత జరిగే సంస్కారాన్ని సమావర్తనమంటారు. వేదాధ్యయనం ముగించుకొని, గృహస్థాశ్రమ స్వీకారం కోసం తిరిగి వెళ్లేటప్పుడు గురువు సమక్షంలో జరిపే వేడుక లేదా క్రతువును సమావర్తనమంటారు. సమావర్తనము తరువాత జీవితంలోని రెండవ దశలో అయిన గృహస్థాశ్రమంలో ప్రవేశించడానికి, గృహస్థుడు కావటానికి అర్హత కలిగి ఉంటాడు.

పదవ సంస్కారము వివాహం. అతను వ్యవహారదశలోనికి ప్రవేశించడాన్ని మరియు దాని బాధ్యతలను ఈ వివాహ దశ సూచిస్తుంది. ఆధునిక భారతదేశంలో, ఉపనయనం మరియు వివాహ సంస్కారాలు వేడుకలుగా నిర్వహించబడుతున్నప్పటికీ, ఆరోగ్యకరమైన నియమాలు వాడుకలో లేవు. విద్యార్థి జీవితం మధ్యలో వివాహం అసంబద్ధంగా అతని జీవితంలోకి నెట్టబడుతున్నది. యౌవనం మరియు బాల్యం యొక్క విధులు మిశ్రమమయి జీవితాన్ని గాయాలపాలు చేస్తున్నాయి. అందు వలన విద్యార్జన, గృహస్థాశ్రమం విడివిడిగా ఉన్న సనాతన విధి త్వరగా పునరుద్ధరించబడాలి.

◆◆◆

ఏకః శబ్దః సు ప్రయుక్త: స్వర్గే లోకే కామ ధుగ్భవతి.1

ఒక సుశబ్దాన్ని చక్కగా ప్రయోగిస్తే అది కామ ధేనువు వలె స్వర్గ లోకము నందును భూలోకము నందును అన్ని కోరికలను ఇస్తుంది. (అపశబ్ద ప్రయోగ నిషేధము యజ్ఞ సంబంధి అయినది. వ్యవహార విషయము కాదు).

**"మంత్రో హీనః స్వరతో వర్ణతో వా మిథ్యా ప్రయుక్తో న తమర్థ మాహ,**
**సవాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్ర శత్రుః స్వరతో-పరాధాత్." 2**

మంత్రంలో స్వర దోషమూ వర్ణ దోషమూ కలిస్తే అనుకొన్న దానికి విరుద్ధంగా ఫలితాన్ని కలిగిస్తుంది. అటువంటి నొక్కు వజ్రమై పలుకుతున్న వాడిని హింసిస్తుంది. ఇంద్రశత్రుః శబ్దాన్ని స్వరదోషంతో పలకడం వల్ల ఒకటనుకొంటే మరొకటి జరిగింది. మంత్రములో ఉన్న స్వరాపరాధం వల్ల అది అగ్ని జ్వాల అయిపోయింది.

విశ్వకర్మ కొడుకు త్వష్టృప్రజాపతి రాక్షసుడై ఇంద్రునిపట్ల శత్రుత్వం వహించి ఒక యజ్ఞం చేసాడు. అందులో ''ఇంద్రుడనే శత్రువు హతమారుగాక'' అనే అర్థంలో ''ఇంద్రశత్రుర్వర్ధస్వ'' అని పలికాడు (ఇంద్ర శత్రుః అనగా ఇంద్రునకు శత్రువు, శత్రువైన ఇంద్రుడు అను రెండు అర్థాలు).

ఇంద్రశత్రుః అన్నప్పుడు చివర ఉదాత్తస్వరం పలకాలి. కాని పొరబాటున యజమానుడు (యజ్ఞం చేసేవాడు, చేస్తున్నవాడు). ఆ స్వరాన్ని మొదట్లో పలికాడు. చివర ఉదాత్తస్వరం పలికితే

"ఇంద్రునికి శత్రువయిన నువ్వు (త్వష్టృప్రజాపతి) వర్ధిల్లుగాక !" అని తత్పురుష సమాసములో అర్థం వస్తుంది.

అదే ఉదాత్త స్వరాన్ని యజమానుడు మొదట పలుకుట వలన "ఇంద్రుని యొక్క శత్రువయిన త్వష్టృప్రజాపతి హతమారు గాక!" అని బహువ్రీహి సమాసములో అర్థం వచ్చి స్వరాపరాధం కలిగింది.

(1.ఉదాత్తము, 2. ఉదాత్తతరము, 3. అనుదాత్తము, 4. అనుదాత్తతరము, 5. స్వరితము, 6. స్వరితోదాత్తము, 7. ఏకశ్రుతి. అని ఏడురకాల స్వరభేదాలున్నాయని పతంజలి మహాభాష్యములో చెప్పారు. వీటిని గురు ముఖతః నేర్చుకోవాలి).

**వైదికైః కర్మభిః పుణ్యైర్ని షేకాదిః ద్విజన్మనామ్ ।**
**కార్యః శరీరసంస్కారః పావనః ప్రేత్య చేహచ॥ 3**

ద్విజాతులైన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు గర్భాధానం (శోభనము) మొదలైన శరీర సంస్కారాలన్నిటిని వేదమంత్రాలచే చెప్పబడిన వైదిక కార్యాలచే చేయవలెను. దానివలన అతడు ఇహపరలోకములలో పవిత్రుడౌతాడు.

**చిత్రకర్మ యథా-నేకైరాగైరున్మీల్యతే శనైః ।**
**బ్రాహ్మణ్యమపి తద్వత్స్యాత్సంస్కారైర్విధిపూర్వకైః ॥ 4**

ఒక చిత్రం యొక్క రూపురేఖలు అనేక రంగులతో (పూర్తిగా) మెల్లగా ప్రకాశింపబడినట్లుగా, బ్రాహ్మణుల ధర్మము కూడా అనేక గ్రంథ సంస్కారాలతో ఉంటుంది."




**గర్భాధానం పుంసవనం సీమంతో జాతకర్మ చ ।**
**నామక్రియా నిష్క్రమో-న్నప్రాశనం వపనక్రియా ।**
**కర్ణవేధో వ్రతాదేశో వేదారమ్భక్రియావిధిః ।**
**కేశాంతః స్నానముద్వాహో వివాహాగ్నిపరిగ్రహః ।**
**త్రేతాగ్నిసంగ్రహశ్చైవ సంస్కారాః షోడశ స్మృతాః ॥5**

షోడశ (పదహారు) సంస్కారములు ప్రతి హిందువు యొక్క జీవిత పర్యంతమూ వివిధ దశలలో జరుపబడతాయి.

**1. గర్భాధానం :-** చక్కటి సంతానాన్ని ఆశించి జరిపే దంపతులైన స్త్రీ పురుషుల యొక్క మొదటి కలయికకు సంబంధించిన సంస్కారం.

**2. పుంసవనం :-** స్త్రీ గర్భం ధరించినట్లు తెలిసిన తర్వాత ఆమెకు కొడుకు పుట్టాలని, చంద్రుడు పురుషరాశిలో ఉన్నప్పుడు జరిపే సంస్కారం.

**3. సీమంతం :-** తల్లి యొక్క సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ యొక్క ఆయుష్షును కోరుతూ చేసే సంస్కారం. సీమంత మనగా పాపిడి తీయడమని అర్థం. భర్త తన భార్యకు ఆప్యాయంగా సేవలుచేస్తూ సంరక్షించాలని ఈ సంస్కారములోని అంతరార్థం.



తాడేపల్లి పతంజలి

**4. జాతకర్మ :-** పుట్టినపుడు చేయు క్రియను జాతకర్మమంటారు. బొడ్డు త్రాడు కోసి, శిశువును శుభ్రము చేసి, చనుబాలు పట్టించుట ఈ జాతకర్మలో చేస్తారు.

**5. నామకరణం :-** నామకరణ మనగా బిడ్డలకు పేరుపెట్టుట.

**6. నిష్క్రమణ :-** బిడ్డను మొదటిసారిగా ఇంటి నుంచి బయటికి తీసుకువచ్చుట.

**7. అన్నప్రాశన :-** శిశువుకు ఆఱవనెలలోగాని, ఎనిమిదవ నెలలోగాని బిడ్డలకు మొదట అన్నము తినిపించెడి సంస్కారము

**8. చూడాకరణము :-** శిశువుకు పుట్టువెంట్రుకలు తీయించడం.


**9. కర్ణవేధ :-** మంత్రోచ్చారణ జరుగుతుండగా చెవి కుట్టడమనే ఒక ఉపనయన సమయ వేడుక. ఒక చిన్న పరికరంతో చెవి కమ్మకు రంధ్రం వేయడం ఇందులో ముఖ్య ఘట్టం.

**10. అక్షరాభ్యాసం :-** తొలిసారిగా అక్షరములను నేర్చుకొనుట, బాలబాలికలకు బాల్యమున విద్యారం భము చేయు ఒక తంతు.

**11. ఉపనయనం :-** బాలుని గురుసమీపమును పొందించి వేదాధికారము గలుగుటకై చేయు సంస్కారవిశేషము.

**12.వేదారంభం :-** వేదాలను అధ్యయనం చేసే సంస్కారం. రెండు వేదాలను అధ్యయనం చేసినవారు ద్వివేది.మూడు వేదాలను అధ్యయనం చేసినవారు త్రివేది. నాలుగు వేదాలను అధ్యయనం చేసినవారు చతుర్వేదిగా పిలుస్తారు.

(సశేషం)






**ఆధ్యాత్మికతను అక్షరార్చనగా, ధర్మాన్ని జీవనసాధనగా, భక్తిని సాహిత్య సౌరభంగా మలచిన మహనీయ విద్వత్కవి బ్రహ్మశ్రీ అప్పాల విశ్వనాథ శర్మ. సరళ సుందరమైన తెలుగు నుడికారంలో వేదాంత గాంభీర్యాన్ని, భక్తి మాధుర్యాన్ని, అద్వైత తత్త్వసారాన్ని సమన్వయించిన ఆయన రచనలు ఆధ్యాత్మిక సాహిత్యలోకంలో అమూల్య రత్నాలు. ముఖ్యంగా 'పాండురంగ శతకము'లో శ్రీమద్భాగవతాన్ని తలపించే మృదుమధుర శైలి, పదలాలిత్యం, వైరాగ్య భావన, గురు-దేవతాభేద తత్త్వం, లోకకల్యాణ కాంక్ష అపూర్వంగా ప్రకాశిస్తాయి. కవిత్వమే సాధనగా, భగవన్నామమే శ్వాసగా, సమాజహితమే సంకల్పంగా జీవించిన విశ్వనాథ శర్మ వ్యక్తిత్వం సాహిత్య-ఆధ్యాత్మిక రంగాలకు ఒక స్ఫూర్తిదాయక దీపస్తంభం. శ్రీ పాండురంగాశ్రమం సర్వాధ్యక్షులుగా ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలకు దిశానిర్దేశం చేస్తూ వారు అందించిన అపారమైన ధర్మసేవ స్మరణీయమైనది. నామసంకీర్తన, అన్నదానం, భగవత్‌సేవ వంటి పవిత్ర ఆదర్శాలను ప్రజాజీవితంలో ప్రవహింపజేసిన వారి సేవాతత్పరత, రచనా తపస్సుకు సమానంగా మహోన్నతమైనది. అటువంటి మహాత్ముని 'శతజయంతి మహోత్సవాల' పుణ్యసందర్భంలో ఆయన బహుముఖ రచనా వైదుష్యాన్ని నేటి తరాలకు సమగ్రంగా పరిచయం చేయడం ఒక సాహిత్య నీరాజనం. ఈ మహత్తర సంకల్పంతో విశ్వనాథ శర్మగారి రచనలను విఖ్యాత విద్వన్మూర్తి ఆచార్య తాడేపల్లి పతంజలి ఒక్కొక్కటిగా విశ్లేషిస్తూ అందిస్తున్న ప్రత్యేక వ్యాసమాలికే "విద్వత్కవి మహాత్మా అప్పాల విశ్వనాథ శర్మ - రచనా వైదుష్య వైభవం." ఈ వ్యాసపరంపరలో తొలి సాహిత్య సుమంగా మన ముందుకు వస్తున్నది భక్తి, వైరాగ్య, అద్వైతానుభూతుల త్రివేణీ సంగమమైన అపూర్వ కృతి - 'శ్రీ పాండురంగ శతకము.'**

తెలుగు సాహిత్య వికాసంలో శతక ప్రక్రియది అత్యంత విశిష్టమైన మరియు ప్రాచీనమైన స్థానము. వైరాగ్యము, నీతి, భక్తి, తత్త్వచింతనలను నూరు లేదా నూటెనిమిది పద్యాలలో క్రోడీకరించి పండిత పామరులందరికీ భగవదనుభవాన్ని సులభంగా అందించడానికి శతక ప్రక్రియ అత్యుత్తమ సాధనంగా నిలిచింది. ఇరవైయవ శతాబ్దపు ద్వితీయార్ధంలో వెలువడిన భక్తి శతకాలలో తెలంగాణ ప్రాంతానికి చెందిన పూజ్యశ్రీ అప్పాల విశ్వనాథ శర్మ రచించిన 'పాండురంగ శతకము' అగ్రశ్రేణికి చెందిన అరుదైన సాహిత్య రస గుళికగా భాసిల్లుతోంది. శ్రీమద్భాగవత శైలిని తలపించే మృదు మధుర శైలి, పదలాలిత్యము, ఆత్మానుసంధానాన్ని కలిగించే వైరాగ్య భావన, అద్వైత సిద్ధాంత సారం ఈ శతకంలోని ప్రతి సీస పద్యంలోనూ విలసిల్లుతున్నాయి. భక్తి మార్గంలో జీవుడు పరమాత్మతో పొందే తాదాత్మ్యాన్ని, గురు-దేవతా అభేద సంబంధాన్ని, లోకకల్యాణ కాంక్షను అత్యంత నిరూపణాత్మకంగా ఆవిష్కరించిన ఈ శతక గ్రంథం నిత్య పారాయణ గ్రంథంగా ఆధ్యాత్మిక లోకంలో ఖ్యాతి పొందింది.

### కవి పరిచయం, శతక ఆవిర్భావం


శ్రీ పాండురంగ శతక కర్త బ్రహ్మశ్రీ అప్పాల విశ్వనాథ శర్మ తెలంగాణ ఆధ్యాత్మిక సాంస్కృతిక రంగానికి దిశానిర్దేశం చేసిన పవిత్ర దివ్య భూమిలో జన్మించారు. నేటి సిద్దిపేట జిల్లా (పూర్వపు మెదక్ జిల్లా) గజ్వేల్ తాలూకాలోని మరుకూకు గ్రామంలో 'శ్రీ పాండురంగాశ్రమము'ను స్థాపించిన పరమహంస పరివ్రాజకాచార్యులు, యతివర్యులు శ్రీశ్రీశ్రీ భావానంద భారతీ స్వాములవారి పూర్వాశ్రమ పుత్రులే శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ. ఏ గురువు వద్దగానీ, ఏ పాఠశాలలోగానీ అధికారిక విద్యనభ్యసించకపోయినప్పటికీ, గురుదేవులైన భావానంద భారతీ స్వాముల వారి దివ్యకటాక్ష వీక్షణాల వల్ల శర్మ గారికి సాహిత్యం, సంగీతం, వేదాంత శాస్త్ర విజ్ఞానాలు సహజంగానే వెన్నతో పెట్టిన విద్యలుగా సిద్ధించాయి.






ఈ శతకరచనా నేపథ్యం ఆధ్యాత్మిక రహస్యాలతో నిండి ఉంది. స్వాములవారు ఆశ్రమంలో విరాజిల్లుతున్న రోజులలో ఈశ్వర ప్రేరణతో "పరమ కరుణాంతరంగ! శ్రీ పాండురంగ!!" అను మకుటంతో కవి విశ్వనాథ శర్మ పదునాలు సీసపద్యాలను రచించి గురువులకు వినిపించారు. ఆ పద్యాలలోని భక్తి మాధుర్యానికి, శబ్దసౌందర్యానికి ప్రసన్నులైన శ్రీ భావానంద భారతీ స్వామివారు దీనిని సంపూర్ణ శతకంగా తీర్చిదిద్దమని ఆదేశించారు. ఈ తొలి పదునాలు పద్యాలు కవి మాతృమూర్తి యశోద మాత పరమపదించిన వేళ 'శ్రీయశోదమాత' అనే పుస్తకం రూపంలో మాతృకట్నంగా వెలువడ్డాయి. తదనంతరం ప్రమాదీచ నామ సంవత్సర కార్తీక పౌర్ణమి (1973) నాటికి సహజ కవితాస్రవంతి వెల్లువలా ఉప్పొంగి, ఈ శతకం నూరు సీస పద్యాలతో సంపూర్ణరూపం దాల్చింది.

మరుకూకు ఆశ్రమంలో నిరంతర నామ సంకీర్తన (నాదం), ఉచిత అన్నదానం (ప్రసాదం) అనే ద్వివిధ సంకల్పాలతో సాగిన ఆధ్యాత్మిక వాతావరణం ఈ శతకంలో ప్రతిఫలిస్తుంది. విశ్వనాథ శర్మ తదనంతర కాలంలో 'భగవత్ సేవా సమాజం' ద్వారా నామ సంకీర్తన ఉద్యమాన్ని ప్రచారం చేసి సనాతన భక్తి రసాన్ని తెలంగాణ సమాజంలో ప్రవహింపజేశారు.




**పాండురంగని స్వరూప స్వభావాలు, పురాణ క్షేత్ర నేపథ్యం**

పాండురంగడు అనగా సాక్షాత్ శ్రీమహావిష్ణువు లేదా ద్వాపరయుగ అవతారమూర్తియైన శ్రీకృష్ణుడే రూపాంతరం చెందిన దివ్య మూర్తి. మహారాష్ట్రలోని భీమా (భీమరథి లేదా చంద్రభాగా) నదీ తీరాన వెలసిన పండరీపురం (పండరీక్షేత్రం) ఈ స్వామివారి ముఖ్య లీలాస్థలి.

పురాణాల ప్రకారం, పండరీపురంలో నివసించే పుండరీకుడు అనే భక్తుడు తన తల్లిదండ్రుల సేవయే పరమ ధర్మంగా భావించి అహరహం మాతాపితృ సేవలో నిమగ్నుడై ఉండేవాడు. పుండరీకుని అనన్య పితృభక్తికి ప్రసన్నుడైన శ్రీకృష్ణభగవానుడు రుక్మిణీదేవితో కలిసి అతనికి ప్రత్యక్షమయ్యాడు. ఆ సమయంలో పుండరీకుడు తన తల్లిదండ్రుల పాద సంవాహనం చేస్తూ, స్వామికి నిలబడటానికి అనువుగా ఒక ఇటుకను (మరాఠీలో 'విట్') విసిరి, తన సేవ పూర్తయ్యే వరకు ఆ ఇటుకపైనే వేచి ఉండమని కోరాడు. భక్తపరాధీనుడైన పరమాత్మ నడుముపై చేతులు ఉంచుకుని (కటితటమున కేలు ఘటియించి) ఆ ఇటుకపై నిలబడి భక్తుని సేవ ముగిసే వరకు వేచి ఉన్నాడు. భక్తుని కోరిక మేరకు అదే రూపంలో అక్కడ నిత్యం నిలిచిపోవడంతో స్వామికి 'విఠల' (ఇటుకపై నిలిచినవాడు), 'పాండురంగడు' అనే పేరు స్థిరపడింది.

శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ ఈ పురాణ ఘట్టాన్ని, పండరీక్షేత్ర ప్రాశస్త్యాన్ని తమ శతకంలో అద్భుతంగా ఆవిష్కరించారు. శతకంలోని ఇరవై ఎనిమిదవ పద్యంలో కవి స్వామి దివ్య స్వరూపాన్ని ఇలా వర్ణించారు:

సీ. ఈ రేడుజోడుల గారడి కలిలోనజీవుల దయతోడ బ్రోవదలచి/భీమరథీ ప్రాంత సీమలోనన్ భక్తపుండరీకుని కోర్కె పూర్తి సేయ/కటితటంబున కేలు ఘటియించి యిటుకపై/నిలచి వెల్గొందు నీ నిత్యశోభ/పదియు నెన్మిది వేయి పన్నెండు నిరువేల/కన్నుల వేల్పులకైన జూడ/ అబ్బురముగొల్ప నీ రూపమరయ నాకు/యుగ్మనయనాలు చాలక యుండు టెరిగి/వాని ముకుళించి హృదయములోన గొలుతుపరమ కరుణాంతరంగ ! శ్రీ పాండురంగ!!

ఈ పద్యంలో కవి భీమరథీ తీరాన ఇటుకపై కటితటమున కేలు ఘటించి నిలిచిన నిత్యశోభను, ఆ రూపాన్ని చూడటానికి వేలాది దేవతల కన్నులు సైతం చాలవని, అందుకే మనోనేత్రంతో స్వామిని హృదయంలో కొలుస్తున్నానని వర్ణించిన తీరు కవి భక్తి ప్రపత్తులకు నిదర్శనం. (సశేషం)



## పరిఢవిల్లుతున్న సనాతనధర్మ ప్రాభవం

# దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠ వైభవం

(గత సంచిక తరువాయి)

"ఆ నిమిత్తమై అప్పుడు సహస్ర చండీయాగం చేశారు. విజయ నామ సంవత్సరంలో- 1953లో. అప్పుడే శృంగేరిలో మొదటిసారిగా సహస్రచండి చేసినది. ఆ సంవత్సరమే ప్రారంభమైనది."

"ఆ తర్వాత మా గురువులు షష్టిపూర్తిని 1977లో మద్రాసు నగరంలో విశిష్టమైన రీతిలో మద్రాసులోని శిష్యులు జరిపారు. 34 ఏళ్ళ క్రితం అప్పటికి అది చాలా వైభవంగా జరిగింది. అందరు శిష్యులూ వచ్చి పాల్గొన్నారు. 34 ఏళ్ళ క్రితం అందుకు రమారమి ఏడెనిమిది లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమానికి- నాకు సరిగ్గా తెలియదు- దాదాపు నాలుగైదు కోట్లు ఖర్చవుతుండవచ్చు. అయితే ఇవన్నీ ఎందుకు ఖర్చు చేస్తున్నారు అంటే- ఏవిధమైన వ్యర్థమైన ఖర్చులూ కావు. దేవతార్చన కోసం.. ఈ అయుత చండీ మహా యాగం చేయాలి- దీని ద్వారా జగన్మాతను సంతృప్తిపరచి అట్లా మనదేశానికి క్షేమం కలగాలి... మన న్యాయమూర్తి శ్రీకృష్ణ చెప్పినట్లు మన దేశానికి మంచి జరగాలి. జనులకు సద్బుద్ధి కలగాలి. జనులకు ధర్మ మార్గంలో వెళ్లాలనే ప్రేరణ రావాలి."

"మేము చేసే ప్రతి పనికీ సంకల్పం చేసేది అట్లాగే... 'ఏతద్దేశ పరిపాలకానాం ధర్మే శ్రద్ధాభివృద్ధ్యర్థం'- ఇప్పుడు మైక్‌లో అంటున్నట్టు నాటి నుంచి సంకల్పం చేస్తున్నాము. ఏతద్దేశ పరిపాలకానాం ధర్మే శ్రద్ధాభివృద్ధ్యర్థం- ధర్మం పట్ల శ్రద్ధ పెరగనీ... అందరూ ధార్మికులు కానీ... అధర్మం నుంచి దూరంగా ఉండనీ... అని. అధర్మం ఆచరిస్తే ఆరంభంలో మంచి జరుగుతున్నట్టు అనిపించవచ్చు. చివరకు దానివల్ల అత్యంత చెడు జరుగుతుంది. అశ్రేయస్సు కలుగుతుంది అనే భావన మన జనుల మనసుల్లో కలగాలి."

"రావణుడికి సీతాపహరణం చేస్తున్నప్పుడు తానేదో గొప్ప సాధన చేశాననిపించింది. చివరకు దాని పరిణామం ఏమవు తుందో అతనాలోచించలేదు. ఆలోచించి ఉంటే సీతాపహరణం చేసేవాడు కాదేమో! దుర్యోధనుడు పంచపాండవులను అధర్మంగా గెలిచి వాళ్ళను అడవికి పంపుతున్నప్పుడు దాని పరిణామం ఏమవుతుందో ఆలోచించలేదు. ఆలోచిస్తే అతను ఆ పని చేసి ఉండేవాడు కాదేమో తెలియదు. ఇట్లా అనుభ వించడానికి వీలుకాని ఫలాన్ని ఇచ్చే అధర్మాన్ని కేవలం తాత్కాలికమైన- అశాశ్వతమైన సుఖం కోసం చేస్తే 'నేను యోగ్యుడనయిన మనుష్యుడనవుతానా?' అనే దాన్ని కొంచె మైనా ఆలోచించాలి. అప్పుడు అనిపిస్తుంది- అధర్మం జోలికి పోకూడదని."

"అట్లా మేము ఈ దేవతార్చన చెయ్యడం- జనులకు ధర్మ మార్గంలో ప్రవృత్తి ఎక్కువ కానీ... అధర్మమార్గం నుంచి జనులకు నివృత్తి ఎక్కువకానీ... పరస్పర ద్వేషం పరస్పర నింద పరస్పర హింస అనే ప్రవృత్తి దూరం కానీ... అని ఇంత సంకల్పంలో ఉంది. మేము సంకల్పం చేస్తున్నప్పుడు వస్తే- మీరు చూడవచ్చు- 'పరస్పర ద్వేష పరస్పర నిందా పరస్పర హింసా నివృత్యర్థం' అనడాన్ని... ముందు మనస్సులో ద్వేషం- దాని ఫలితంగా నోటి నుంచి నింద- దాని ఫలితంగా శారీరకంగా హింస వస్తాయి. అందువల్ల ఈ అన్నిటికీ మూలంగా ఉన్న ద్వేష

భావన అనేది తొలగనీ అని మేము సంకల్పం చేస్తుంటాం. ఈవిధంగా మనదేశంలో ధర్మజాగృతి పెరగనీ, ధర్మం పట్ల అభిరుచి పెరగనీ! అధర్మం దూరం కానీ అనే దృష్టితో ఈ దేవతార్చన జరుగుతున్నది. అట్లా చేస్తున్నప్పుడు ఇంకా ఎక్కువగా దేవతార్చన చేయాలనే దృష్టితో అయుత చండీ మహాయాగాన్ని చేయాలనే సంకల్పం మనసుకు వచ్చింది. అది సామాన్యులకు సాధ్యమయ్యే విషయం కాదు. ఒక వేయిమంది జనులను- అఖండ పారాయణం చేయగల అభ్యాసం ఉన్న వైదిక పండితులను ఒకచోటికి చేర్చాలి- ఆ వేయిమంది ద్వారా ఏకస్వరంలో చండీపారాయణ జరపాలి. అది అత్యంత క్లిష్టమైనది. తోచినట్టు చేసేది కాదు. సామాన్యంగా పదిమంది పారాయణం చేసేటప్పుడే ఒకరు రెండవ అధ్యాయంలో ఉండీ మరొకరు మూడవ అధ్యాయంలో ఉండడం, ఇంకొకరు నాల్గవ అధ్యాయంలో ఉండడం- ఒకరు ఒకటవ అధ్యాయంలోనే ఉండడం జరుగుతుంటుంది. పదిమంచి చేస్తేనే ఇట్లా ఉంటే వేయి మంది చేస్తే? అందరూ ఒకే క్రమంలో చేయాలంటే అది శృంగేరిలో మాత్రమే సాధ్యమవుతుంది.. అన్యత్ర ఎక్కడా సాధ్యం కాదు. మన వైదికులందరికీ తెలుసు. శృంగేరిలో జరుగుతున్నది అంటే అందరూ ఉత్సాహంగా వచ్చి పాల్గొంటున్నారు. ఆ అయుత చండీశాలలో ప్రవేశించగానే మనస్సుకు ఒక అనిర్వచ నీయమైన ఆనందం కలుగుతున్నది- అనిర్వచనీయమైన ఆనందం- అది ఏమిటో చెప్పడానికి వీలుకానిది. ఆ అయుత చండీశాలలో ప్రవేశించగానే అటువంటి ఒక అభూతపూర్వమైన కార్యక్రమం ఈ సందర్భంలో జరుగుతుండడం మాకు చాలా సంతోషం కలిగించింది. మాకు షష్టిపూర్తి వైభవంగా జరగాలన్న ఇచ్ఛలేదు. మాకున్న ఇచ్ఛ ఒకటే- ఈ నెపంతో ఇంకా పెద్ద



దేవతారాధన సాగుతుంది అంటే అంత మటుకు సాగనీ అని చెప్పాము మా షష్టిపూర్తిని వైభవీకరించమని ఎన్నడూ చెప్పలేదు. అటువంటి స్వభావం మాకు లేనూలేదు. ఆ దేవతారాధన సాగనీ అనేదే మా అభిప్రాయమై ఉండినది. అందుకే అయుత చండీ మహాయాగం, అతిరుద్ర మహాయాగం అట్లాగే ఋక్సంహితా యాగం యజుస్సంహితాయాగం, సామసంహితాయాగం అన్నిటినీ జరిపి ఏతన్మూలకంగా దేవతా ప్రార్థన చేసి ఆ దైవాను గ్రహానికి పాత్రులు కావలెననే దృష్టితో ఈ కార్యక్రమాలను ఈ సందర్భంలో ఏర్పాటు చేయడం. ఇందులో మన మఠం శిష్యులు ఎందరో పాల్గొన్నారు.''

(సశేషం)





**నెల నెలా అష్టావధానం.. అవధాన దర్శనమ్ పరంపరలో శ్రీరామ సిద్ధాంతిభవనం..దర్శనమ్ కార్యాలయం, శ్రీ భారతీతీర్థ గ్రంథాలయంలో కుమారి అయ్యల సోమయాజుల లక్ష్మీ అహల 8వ అష్టావధానం చిత్రాలు.**

# కంచిస్వామి దివ్య చరిత్ర 'గిని - అద్వైత గని'

## దక్షిణామూర్తిత్వం

(గత సంచిక తరువాయి)



తూములూరి
మోహన్ కుమార్

నేను మీకు ఒక సందర్భం చెప్పాలంటే, తిరువణ్ణామలై అంటుంటారు కదూ!... అరుణాచలక్షేత్రం. తిరువణ్ణామలైలో ఒక యోగి ఉంటుండేవారు. ఆయన ''రామసురత్ బాబుగారు'' ఆయనపేరు. మంచి యోగి. ఎవరైనా కాంచిపురం నుంచి వచ్చారు అంటే, మహాస్వామి దర్శనం చేసొచ్చావా!...నీ కనుగుడ్లలో నాకు మహాస్వామి కనపడుతున్నారని కాళ్ళమీదపడి నమస్కారం చేస్తూండేవారాయన. ఒక రోజున అకస్మాత్తుగా చన్ద్రశేఖరేంద్రసరస్వతి స్వామివారు ఒకర్ని పిలిచారు కంచిలో. నీకు తిరువణ్ణామలైలో రామసురత్ బాబుగారు తెలుసుకదూ! అని అడిగారు. అయ్యో తెలుసండి...అన్నారు. వెంటనే వెళ్ళి ఆయన్ని నేను పిలుస్తున్నాని తీసుకురా! అన్నారు. ఈయన కారేసుకుని వెళ్ళి ఆయన్ని (రామసురత్ బాబుగారిని) తీసుకొచ్చారు.

ఆయన ఎదురుకుండా కూర్చున్నారు. ఈయనా (మహాస్వామివారు) ఇలా కూర్చున్నారు. ఈయన ఆయన్ని చూస్తున్నారు. ఆయన ఈయన్ని చూస్తున్నారు. ఆయన ఈయనతో మాట్లాడలేదు. ఈయన ఆయనతో మాట్లాడలేదు. దగ్గర దగ్గరగా ఓ గంట అయ్యింది. ఆయన లేచి నమస్కారం చేసారు. ఈయన నమస్కారం చేసారు. ఆయన (రామసురత్ బాబుగారు) కారెక్కారు. తీసుకొచ్చినవాడికి మతిపోయింది. ఎందుకు తీసుకు రమ్మన్నట్టు? ఎందుకంత త్వరగా చూసినట్టు? ఇద్దరేం మాట్టాడుకున్నారు? ఏమిటి మాట్టాడుకున్నారు ఇద్దరూ! ఆ తీసుకొచ్చినవాడికి మతిపోయింది. ఈ వెడుతున్నప్పుడు ఈ యోగి అన్నారూ!... మేమిద్దరం ఏం మాట్లాడుకున్నామను కుంటున్నావా? అన్నారు. అదే మతిపోతోంది... ఎందుకు పిలిచినట్టు మిమ్మల్ని? ఏం మాట్లాడుకున్నారు అని అడిగాడు అతను. అంటే ఆయన సుదీర్ఘ సంభాషణ చెప్పారు. ఇప్పుడు నేనవన్నీ ఇక్కడ చెప్పలేనుగా ఈ పుస్తకంలో. కానీ మీకు సింహావలోకనంగా, విహంగ వీక్షణంగా దాని సారం అందిస్తాను.

గోవిందపురం అని ఒక ఊరు. ఆ గోవిందపురంలో జీవ సమాధిలోకి వెళ్ళిపోయారు ఒకప్పుడు కంచి కామకోటి పీఠాన్ని అధివసించారాయన ''ఆత్మభోదేంద్రస్వామి''వారని. ఆయన ఎక్కడ జీవసమాధిలోకెళ్ళారో అక్కడ నుంచి రాత్రుళ్ళు రామ నామం వినపడుతుందిట. దాన్నిబట్టే పట్టుకున్నారు ఆయన జీవసమాధిని. కాంచీపుర మహాత్ములయొక్క అధిష్టానాలన్నీ ఒక్కచోట లేవు. వారు పర్యటనలో ఎక్కడెక్కడెక్కడో విడిచిపెట్టారు. తర్వాత మహాత్ములు కనిపెట్టారు ఇక్కడున్నారని. ఆయన గోవిందపురమన్న ప్రదేశంలో జీవసమాధిలోకి వెళ్ళిపోయారు. ఆయన ఎంత భగవన్నామాన్ని బోధించారంటే ఇప్పటికీ భూమిలోంచి రామ నామం వినపడుతుందిట ఆ స్థాయి కలిగినవారికి.

ఈ వచ్చినటువంటి యోగి గారితో మాట్లాడుతూ... మహాస్వామి ఒక మాటన్నారు. నీకు రామనామం అంటే చాలా ఇష్టం కదా! నువ్వు గోవిందపురం వెళ్ళు. అక్కడ ఈ భగవన్నామ యోగీంద్రులవారున్నారు. వారి జీవసమాధి ఉంది. నీ శేషజీవితమంతా నువ్వక్కడ గడుపు ఇంకా అన్నారు. ఆయనన్నారూ... కాదు. నాకు తిరువణ్ణామలైలోనే ఉందామని ఉంది. తప్పకుండ... నీకలా ఉండాలని ఉంటే తిరువణ్ణామలైలోనే ఉండు అన్నారు మహాస్వామివారు.

ఒకవేళ నువ్వు తిరువణ్ణామలై కాకుండా ఎక్కడ కన్నా వెడదామనుకుంటే మాత్రం గోవిందపురం వెళ్ళి ఉండిపో. అలాగే స్వామి తప్పకుండ. కానీ ఇప్పటికీ తిరువణ్ణామలైలోనే ఉండాలనుకుంటున్నాను. అలాగే ఉండు. స్వామీ అయితే వెళ్ళిరానా. శుభం భూయాత్ వెళ్ళిరా! అది మేం మాట్టాడుకున్నాం. హ్రస్వంగా, చాలా సరళంగా నేను కుదించి సారం మీకు చెబితే. ఇవన్నీ వాళ్ళిద్దరూ నోటితో మాట్లాడుకోలేదు. ఎదురెదురుకుండా కుర్చున్నారంతే. మౌన సంభాషణ. కానీ వారిమాటలు వారికర్థమయ్యేవి, వారు చెప్పిన జవాబులు వీరికర్థమయ్యేవి. ఏ స్థాయి అంటారు అప్పుడు దాన్నిమీరు?

''యస్య రసజ్ఞచ... తాత్వికర్థజ్ఞా''... వారి మాటలు అలా ఉంటాయి. వారు మౌనంతో మాట్లాడగలరు. వారు ఎక్కడో ఉండి, ఎక్కడో ఉన్నటువంటి వాటియొక్క ప్రమాదాన్ని పసిగట్టి ఉద్ధరించగలరు. ఎన్ని సందర్భాలండీ!... ఇంకా ఎట్టి పరిస్థితులలో బ్రతకరు అన్నవారికి ఔషధంగా మహాస్వామివారు ఆయన ఒంటికి రాసుకున్న విభూతి కింద పడేటట్టుగా అరిటాకులో నుంచుని గెంతారు స్వామీ. గెంతితే ఆయన ఒంటి విభూతి అరిటాకులో పడింది. ఇది పట్టుకెళ్ళి మీ అమ్మ నోట్లోవెయ్యి అన్నారు ఒక సందర్భంలో. విమానం వెళ్ళిపోయింది స్వామీ అన్నాడు. ఉంటుందిలే అన్నారు. అప్పటికి కొన్ని గంటలు ఆలస్యమయింది విమానాశ్రయానికి వెళ్ళేటప్పటికి...

ఉంటుందా విమానం? కానీ విచిత్రమేమిటంటే వెళ్ళలేదు విమానం, అలాగే ఉంది. విమానం ఎక్కాడు... విమానం వెళ్ళింది.

డాక్టర్లు అన్నారు... ఎప్పుడో వెళ్ళిపోయిందావిడ. ఇంకా ఇప్పుడు విభూతేమిటి అన్నారు. ఈ విభూతి తీసుకెళ్ళి నోట్లోవేసారు. తక్కున లేచికూర్చొని మాట్లాడిందావిడ. అప్పటివరకు ఏదో borrowed life (సాధారణంగా అనారోగ్యం లేదా చాలా వృద్ధాప్యం కారణంగా మృత్యువు నుండి మరికొంత సమయం తీసు కోవడం) అంటారే వెంటిలేటరు మీద పెట్టి వుంచారు. వారు ఆ బ్రహ్మము యొక్క స్థాయికి చేరిన మహాపురుషులకి ఇటువంటి సిద్ధులు పెద్ద విషయాలు కావు. దానికి వారేమి లెక్కపెట్టరు. కానీ ఆశ్రితులయినవారు కొంతమంది ఉంటారు పరమభక్తితో ఉంటారు. అప్పుడు వారు పరమేశ్వరుడుగా నిలబడి కోర్కె తీరుస్తూ ఉంటారు. కానీ ప్రధానమైన ఉద్దేశ్యం మాత్రం అవతారానికి ఏమిటంటే జ్ఞానబోధ. అది ప్రధానం. దాని కోసం ఎవరు ఆశ్రయించారో వాళ్ళని చూసుకొని పొంగిపోతారు. పాత్రుడైన శిష్యుడు ఒకడు దొరికాడురా...జ్ఞానం కోసం నన్నాశ్రయించాడు అని!

కాబట్టి అటువంటి మహా పురుషస్థాయిని పొందినటువంటి మహాపురుషులువారు. రైలు ఎంతదూరం వెళ్ళనివ్వండీ... రైలు పట్టాలని చక్రాలు మాత్రం వదిలిపెట్టకూడదు. అంతసేపే సురక్షితమైన ప్రయాణం. వారు ఎన్ని చెప్పనివ్వండి!... ఎంత మందికి చెప్పనివ్వండి!...ఎక్కడ చెప్పనివ్వండి!... ఏపరిస్థితికి చెప్ప నివ్వండి, చెప్పేది మాత్రం సనాతన ధర్మమన్న పునాదిలోంచి శంకర భగవత్పాదుల యొక్క సందేశాన్ని ఆధారం చేసుకొని సందేశం ఇస్తారు.

### మైత్రి భజతాం

ఒకప్పుడు మహాస్వామివారు యావత్ప్రపంచానికి కూడా సందేశాత్మకంగా రెండు శ్లోకాలతో ఒక పాటరాశారు. ఆ పాట ఎం. ఎస్. సుబ్బులక్ష్మిగారు ఐక్యరాజ్యసమితిలో పాడారు. ఒక పీఠాధిపతి వ్రాసినటువంటి పాట ఐక్యరాజ్యసమితిలో పాడబడితే అందరూ లేచి నిలబడి తప్పట్లు కొట్టి అంగీకరించినటువంటి అద్భుత సందర్భాన్ని సృజించినటువంటి మహాపురుషులు కామకోటి పీఠాధిపత్యం వహించిన చన్ద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామివారు మాత్రమే. ఆ పాట ఎం. ఎస్. సుబ్బులక్ష్మి గారు పాడారు. అందులో వారు ప్రారంభంచేస్తూనే ఒకమాట అన్నారు.

"మైత్రి భజతాం" అని మొదలుపెట్టారు. మైత్రితో ఉండటం నేర్చుకోండి. ఐక్యరాజ్యసమితిలో కదా పాడుతున్నారు! దేశాధినేత లందరు వింటూ వుంటారు అది యావత్ప్రపంచానికి కూడా సందేశం. అందుకే "అఖిల హృత్ జేత్రీమ్" అన్నారు.




మీరు అందరి హృదయాలను గెలవండి. రాజ్యాలను కాదు గెలవవలసింది. అందరి హృదయాలు గెలుచుకోండి. ఎలా? "మైత్రి భజతాం" మిత్రత్వంతో గెలుచుకోండి. శత్రుత్వంతో కాదు, కోపంతో కాదు. ఇదెక్కడిదో తెలుసా? మహాస్వామివారు చిన్నతనంలో భాగవతం చదువుతున్నప్పుడు ప్రహ్లాదుడు యొక్క మైత్రి భావనకి వారు పొంగిపోయారు. రాక్షసులు వచ్చి ప్రహ్లాదుణ్ని శులాలు పెట్టి పొడిచేస్తున్నాసరే...

**"తన్ను నిశాచరుల్ పొడువ దైత్యకుమార్నుఁడు మాటిమాటి "కో! పన్నగశాయి! యో! దనుజభంజన! యో! జగదీశ! యో! మహా పన్నశరణ్య! యో! నిఖిలపావన!" యంచు నుతించ్నుఁ గాని త్క్షఁ గన్నుల నీరు ద్ఙఁడు భయకంపసమేత్నుఁడు గ్ఞఁడు భూవరా!"**
అంటారు.

శులాలు పెట్టి పొడిచేస్తున్నాసరే ఎదుటివారిలో శత్రువుని చూడలేదు. విష్ణువుని చూసి రెండు చేతులెత్తి నమస్కరించి కీర్తించాడు. ప్రహ్లాదుడి మైత్రీభావన ఆ భాగవతం విన్నప్పటి నుంచి మహాస్వామివారి సప్తధాతువుల్లో జీర్ణం అయిపోయింది. ఆభావన ఏది భారతదేశపు సంస్కృతి జీవనాడియో దాన్ని ప్రతిపాదించారు. "అజాతశత్రువు" ఆ మాట ఈ దేశానికొక్క దానికే చెల్లింది. ఈ దేశంలో కూడా యుద్ధాలు జరిగాయి. కానీ ఈ దేశంలో జరిగిన యుద్ధాలకున్నపేరు ప్రపంచపటంలో ఏ దేశంలో జరిగిన యుద్ధానికి లేదు.


ఈ దేశంలో జరిగిన యుద్ధాలు ధర్మ యుద్ధాలు. ఎందుకో తెలుసా? ఎన్నాళ్ళ నుంచో ఎదురు చూస్తున్నటువంటి శత్రువు చేతచిక్కితే జుట్టుపట్టుకుని వంచి కత్తియెత్తి కంఠం మీద వేసేసే సమయానికి సూర్యాస్తమయం అయిపోయిందని నగారా మ్రోగితే, వదిలిపెట్టేసి సంధ్యావందనం చేసుకోవటానికి వెళ్ళిపోయారే తప్పా, కత్తిపెట్టి నరికి అప్పటికింకా సూర్యుడుద యించాడన్నమాట వాడలేదిక్కడ. ధర్మము ప్రధానంగా యుద్ధము చేసారే తప్ప!...యుద్ధము కూడా ధర్మమే. ధర్మాన్ని విడిచి ఏది చెయ్యని జాతి. ఆ జాతి తరపున ఒక జగద్గురువు మాట్లాడితే ఎలావుండాలి? యెంత గొప్పగా శ్లోక రచన చేశారండి! (సశేషం)

('గిని..అద్వైతగని' పుస్తకం నుంచి)

# ఆర్ష ధర్మంపై అన్యుల విషం

(గత సంచిక తరువాయి)

## భరతజాతిని మేల్కొల్పే 'అరవిందుని' కలం



అందరూ ఒకే గుడికి వెళ్ళే మనం మూర్ఖుల్లాగ వేర్వేరు బడ్జెట్ అని నినాదాలు చేస్తున్నాం. ఈ నినాదం వెనుక ఉన్నవారు విభజనవాదులు. ఈ కులం హెచ్చు, ఈ కులంతక్కువ అని చెప్పి వీరు పీడకులు, వీరు పీడితులు అని ముద్రవేసి అంతర్యుద్ధ పరిస్థితిని తేవడం అగ్రదేశాల వ్యూహం. మననాయకుల అజ్ఞానం. కులగణన వల్ల ఎవరికి లాభం? కొంద రికి రాజకీయంగా తాత్కాలిక లాభం ఉండవచ్చు. కాని దేశంలో సాంస్కృతిక మార్క్సిజం బలపడి భారతీయ సంస్కృతి మూలాలు నశించే అవకాశం ఉంది. దీనివల్ల భారతదేశాన్ని విభజించాలనే శక్తుల్ని బలపరచడమే అవుతుంది. దీర్ఘకాలిక దృష్ట్యా దేశ సమగ్రతకు హానికరం. మార్క్సిస్టులు దేశంలో విప్లవం తేవడంలో విఫల మయ్యారు. తాము సాధించలేనిది సాంస్కృతిక మార్క్సిస్టులు రాజకీయ నాయకుల ద్వారా సాధిస్తున్నట్లు కనిపిస్తోంది.

సత్యాన్ని నిరూపించడం ద్వారా అసత్య ప్రచారాన్ని ఖండించకుంటే అసత్యమే సత్యం స్థానంలో కూర్చుం టుంది. ఆధునిక సమాజంలో హిందువు లందరూ కులం అనే బరువుతో ఇబ్బంది పడుతున్నారు. కుల రాజకీయాల వల్ల కొన్ని కులాలు లాభాలు పొందుతున్న ప్పటికీ మిగతా కులాలవారు మానసికంగా న్యూనతాభావాన్ని కలిగి వున్నారు. బ్రాహ్మణులు తాము అగ్రవర్ణాలనే బిరుదును ముండ్ల కిరీటంలాగా ధరించి ఉన్నారు. కులం అన్నది సామాజిక కారణాల వల్ల ఏర్పడిందే కానీ మతం వల్ల కాదని మనం తెలుసుకోవాలి. సమాజంలోని అన్ని వర్గాలు సమాన స్థాయిలో వ్యవహరించడానికి అడ్డుగా కులం అనే గోడ ఏర్పడింది. దీని వల్ల ఎవరికి వారు తమ కులం యొక్క లాభాన్నే చూస్తూ, సనాతన ధర్మమంటే కులమే అనే భావన కలిగిస్తూ సనాతన ధర్మానికి దూరమవుతుండడం శోచనీయం.

(సమాప్తం)



# ధృతరాష్ట్రుని ఆశ్రమవాసం



డా. ఎమ్వీఎస్ సత్యనారాయణ

వైశంపాయనుడు చెపుతున్న వృత్తాంతాన్ని వింటున్న జనమేజయుడు ఇలా అడిగాడు. "మహనీయా! గొప్ప యజ్ఞాలు మొదలైన వేదవిహితాలయిన క్రియలను ఆచరించేవారూ, పెద్దలను చక్కగా గౌరవించేవారూ, పెద్దలను చక్కగా గౌరవించేవారూ, కరుణా స్వభావులూ అయిన పాండవులు తమ తండ్రి తాతల వరుసలో లభించిన ప్రభుత్వాన్ని (పాండవులకు రాజ్యం హక్కుగా వచ్చిందే గాని- బలవంతంగా లాక్కున్నది గాదని అనుకోవాలి.) ప్రజల చేత గౌరవించదగిన పద్ధతిలో స్వీకరించిన పిమ్మట ధృతరాష్ట్రుని విషయంలో ఎలా నడుచుకున్నారు? అలాగే చంపబడ్డ దుర్యోధనాదులైన కొడుకులూ, కౌరవపక్షాన నిల్చి యుద్ధం చేసి మరణించిన రాజస్నేహితులూ, మంత్రులూ, భీష్మద్రోణాదులూ- ఇలా తన వారందరినీ సార్వభౌమత్వాన్ని పోగొట్టుకున్న ధృతరాష్ట్రుడూ (అందరినీ పోగొట్టుకున్న ధృతరాష్ట్రునికి పాండవులపై సహజంగానే కోపం ఉంటుందని మనం భావించవచ్చు.) గొప్ప కీర్తి కలిగిన గాంధారీ- పాండవులతో ఎలా వ్యవహరించారు?... ఆ విషయాలన్నీ తెలియజెప్పండి."

వైశంపాయన మహర్షి ఆ రాజుతో ఈ విధంగా అన్నాడు- జనమేజయా! పాండవులు ధృతరాష్ట్రుడిని వినయంగా సేవించేవాళ్లు. ఆతని ఉన్నత స్థితికి (పూర్వం రాజుగా ఉన్నప్పటి స్థితికి) భంగం లేకుండా నడచుకొనేవారు. తమను ఆజ్ఞాపించడానికి వీలుగా అన్నివేళలా ధృతరాష్ట్రునికి ఇబ్బంది లేకుండా సమీపంలోనే ఉండేవారు. ఇక విదురుడూ (101వ కుమారుడు) యుయుత్సుడూ సంజయుడూ- ధృతరాష్ట్రుడు పిలవనవసరం లేకుండానే ప్రతిదినమూ ఆతని దగ్గరకు వచ్చి నమస్కారం చేసి కూర్చుండి సేవించేవారు. ధృతరాష్ట్రుని చిన్న, పెద్ద పనులన్నీ అడిగి సమకూర్చేవారు. ఇలా ఉండే అందరిపట్ల ధృతరాష్ట్రుడు కూడా ప్రేమతో, వాత్సల్యంతో ఉండేవాడు.

రాజా! ఇక కుంతి, ద్రౌపది, సుభద్ర- వీరంతా ధృతరాష్ట్రుడి భార్య గాంధారిని సంతోషంగా సేవించేవారు. అంతేకాదు. వారంతా త్యాగబుద్ధితో గొప్ప విలువైన కానుకలను మనః స్ఫూర్తిగా ఇస్తుండేవారు (కుంతి, ద్రౌపది, సుభద్రలను ప్రముఖంగా ప్రస్తావించడంలోని ఆంతర్యం- కుంతి తన కుమారుడైన కర్ణుని, ద్రౌపది, సుభద్రలు తమ కుమారులను కౌరవుల వంచనలతో పోగొట్టుకున్నవారే.) అర్జునుడి భార్యలైన చిత్రాంగద, నాగకన్య ఉలూపి కూడా అణకువతోనూ, సంతోషంతోనూ ద్రౌపదితో కలిసివచ్చి నిత్యమూ గాంధారిని సేవిస్తూ ఉండేవారు.

జనమేజయా! ఇక ధర్మరాజు- గాంధారీ ధృతరాష్ట్రులు సంతృప్తిపడే విధంగా తినడానికీ, ధరించడానికీ, అలంకరించుకొనడానికీ రోజులకు తగిన భక్ష్యభోజ్యాలు, శయన, మాల్య, అనులేపనాలు మొదలైన వివిధ వస్తు సమూహాలను సమకూరుస్తుండేవాడు. ధర్మరాజు సంతోషంగా అంగీకారం తెల్పుతుండగా ధృతరాష్ట్రుడు గుళ్లూ, చెరువులు ఏర్పరిచేవాడు. గ్రామాలు, బ్రాహ్మణ నివాసస్థలాలు (అగ్రహారాలూ) ఏర్పాటు చేయించేవాడు.

ఇక సార్వభౌముడైన ధర్మరాజును సేవించడానికి వచ్చిన వేర్వేరు దేశాల రాజులు అందరూ ధర్మరాజు కంటే ముందుగా ధృతరాష్ట్రుడిని సేవించి కానుకలు ఇచ్చేవారు. అందుకు ధర్మరాజు ఎంతో సంతోషించేవాడు. (తన కొడుకులందరూ వందమంది (యుయుత్సుడు తప్ప) మరణించడం- పాండవులకు రాజ్యాధిపత్యం కల్గడం వల్ల కలిగే మనోఖేదం ధృతరాష్ట్రుడికి ఈ చర్యల వల్ల ఉపశమిస్తుందని ధర్మరాజు భావించేవాడు.)



గాంధారీ ధృతరాష్ట్రులు కురువంశంలో పెద్దవాళ్లు. పైగా కొడుకులను పోగొట్టుకొని బ్రతుకుతున్నారు. ఎందుకైనా బాధపడతారేమోననే సంకోచంతో ధర్మరాజు తన తమ్ములు, మంత్రులు, సేవకులతో ప్రతిదినం ఇలా చెప్పుండేవాడు- "మీరంతా ధృతరాష్ట్రుడు ఏవిధంగా ఆజ్ఞాపిస్తే ఆ విధంగా నడుచుకుంటూ ఉండండి. అతడు సంతోషిస్తే నాకు సంతోషి. ఆయనకు ఇష్టం లేని పని చేస్తే అది నాకు బాధ కలిగిస్తుంది. అంటే మీరు నన్ను బాధపెట్టడమే."

జనమేజయునితో వైశంపాయనుడు ఇంకా ఇలా అన్నాడు. "రాజా! అందరూ కూడా ధర్మరాజు మాటలను మనసులో ఉంచుకొని ధర్మరాజు చెప్పినట్లుగానే ధృతరాష్ట్రుని సేవించేవారు. కానీ భీమసేనుడు మాత్రం మనస్సులో అమితమైన బాధను పొందుతూ- బయటకు మాత్రం అన్నగారి మాటలను అనుసరించి తన నడవడికను సాగిస్తూ ఉండేవాడు. మాయాజూదంలో దుర్యోధనుడి కారణంగా తాము అనుభవించిన కష్టాలు, రాజ్యం పోవడం, ద్రౌపదికి నిండు సభలో జరిగిన అవమానం, అరణ్యవాసం, అజ్ఞాతవాసం- ఇవన్నీ భీముని మనస్సును పీడిస్తూ ఉండేవి. అందువల్ల ధృతరాష్ట్రుడిని చూస్తే చాలు భీమునికి మండిపోయేది. కాని ధర్మరాజు మాత్రం పుత్రులు జీవించి ఉన్నప్పటి వలె, ధృతరాష్ట్రుడు సార్వభౌముడు వలె సంపదలు అనుభవించడం, ఇష్టం వచ్చిన రీతిలో దానధర్మాలు చేయడం సాగనిచ్చాడు.

ఇక గాంధారికి కూడా వ్రతాలు, నోములు, బ్రాహ్మణులకు దానాలు చేయటం సాగనిచ్చాడు. ఇలా ధర్మరాజు, సోదరులు, మంత్రులు, సేవకులు- ఏకాగ్రతతో తనను సేవిస్తూ ఉండడం వల్ల ధృతరాష్ట్రుడు కూడా పాండవులను శిష్యవాత్సల్యంతో చూచేవాడు. పాండవులకు రాజ్యాది సంపదలు, అధిక జీవితకాలం (దీర్ఘాయుష్షు), శత్రువులను జయించే సామర్థ్యం కలగాలని తన మనస్సులో నిరంతరం దీవించేవాడు. ధర్మరాజు కూడా ధృతరాష్ట్రుని పూర్వపు నడవడికనూ (దుర్యోధనాదులు జీవించి ఉన్నప్పుడు చూపిన చెడు బుద్ధిని) దుర్యోధనుడు తమకు చేసిన అపకారాన్ని ఏ సమయంలోనూ మనస్సులోకి రానిచ్చేవాడు కాడు.

ధర్మరాజు మనస్సును ఎరిగిన పరివారం అంటే అతని చుట్టూ ఉండే వారందరూ కూడా ధృతరాష్ట్రుడి పూర్వపు ప్రవర్తన గురించి, దుర్యోధనుడి దుష్టమైన పనిని పలకడానికి భయపడేవారు.

(సశేషం)

అద్భుతమైన స్తోత్ర సంపద, ఇప్పుడు మీకు అందుబాటులో ఈ వెబ్‌సైట్ లో !!

stotranidhi.com
తెలుగు | ಕನ್ನಡ | தமிழ் | देवनागरी | english

www.stotranidhi.com



- దేవ, ఋషి ప్రోక్త స్తోత్రములు
- మహా మహిమాన్వితమైన స్తోత్రములు
- అరుదుగా లభించే విశేష స్తుతులు
- పూజా విధానములు, వ్రతములు
- అష్టోత్తరములు, సహస్రనామములు
- స్వరసహిత వేద సూక్తములు
- సంధ్యావందనం, సుందరకాండ
- శ్రీమద్భగవద్గీత, దుర్గా సప్తశతీ
- కీర్తనలు, మంగళ హారతులు
- ... ఇంకా ఎన్నెన్నో !!

Scan this QR code to visit website

పూజా కార్యక్రమాలలో, పండుగ రోజులలో, ఆలయాలలో మరియు మీ దైవకార్యాలలో పఠించండి, తరించండి !!

Email: stotranidhi@gmail.com /stotranidhi App Store Google Play

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక



బ్ర॥శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి గారు, పుత్రులు బ్ర॥శ్రీ గౌరీభట్ల రామకృష్ణశర్మ సిద్ధాంతి, శ్రీ సిద్ధకుంజికా పీఠము

శ్రీ మహాకాల మందిరము, విశ్వం విహార్, మేడిపల్లి (ఔదుంబరపురి),డీమార్ట్ ఎదురుగా, హైదరాబాద్, ఫోన్ : 94403 50868, 8008513203


శ్రీ పరాభవ నం॥ దక్షిణాయనం
వర్ష ఋతువు
శ్రావణ బ.చవితి - భాద్రపద బ.చవితి

## సెప్టెంబర్ SEPTEMBER 2026

ఉ: ఉదయం, మ: మధ్యాహ్నం, సా: సాయంత్రం, రా: రాత్రి, తె: తెల్లవారుఝామున, వ: వర్జ్యము, శే.వ.: శేషవర్జ్యము, ల: నుండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>రాహు కాలం సా.4.30ల6.00<br>యమగండ కాలం మ.12.00ల1.30<br>దుర్ముహూర్తం సా.4.24ల5.12 | **పండుగలు**<br>4 సర్వేషాంశ్రీకృష్ణాష్టమి<br>5 ఉపాధ్యాయదినోత్సవం<br>7 సర్వేషాంఏకాదశి<br>9 మాసశివరాత్రి<br>11 పోల(ల)అమావాస్య<br>13 సామోపాకర్మ<br>14 వినాయకచవితి పోరుశ్రీమా.హరితాళిక వ్రతాలు, ఉత్తరకార్తె<br>15 ఋషిపంచమివ్రతం<br>17 కన్యాసంక్రమణం | **6**<br>దశమి సా.6.07<br>ఆరుద్ర రా.7.40<br>శే.వ.ఉ.6.41 | **13**<br>విదియ ఉ.6.43<br>హస్త మ.1.54<br>వ.రా.10.04ల11.43 | **20**<br>నవమి మ.3.29<br>పూర్వాషాఢ రా.3.34<br>వ.ఉ.11.36ల1.22<br>అ.రా.12.17ల2.03 | [illegible] **27**<br>బ.పాడ్యమి రా.8.48<br>ఉత్తరాభాద్రఉ.11.48<br>వ.రా.11.46ల1.22 |
| MON సోమ<br>రాహు కాలం ఉ.7.30ల9.00<br>యమగండ కాలం ఉ.10.30ల12.00<br>దుర్ముహూర్తం మ.12.24ల1.12, మ.2.48ల3.36 | | **7**<br>ఏకాదశి మ.3.46<br>పునర్వసు సా.6.04<br>వ.ఉ.6.52ల8.22<br>అ.రా.1.30ల3.02 | **14**<br>తదియ ఉ.6.40<br>చిత్త మ.2.40<br>వ.రా.8.29ల10.10 | **21**<br>దశమి సా.5.26<br>ఉత్తరాషాఢరా.తె.6.00<br>వ.ఉ.10.27ల12.12 | **28**<br>విదియ రా.7.40<br>రేవతి ఉ.11.44<br>వ.ఉ.6.55ల8.27 |
| TUE మంగ<br>రాహు కాలం మ.3.00ల4.30<br>యమగండ కాలం ఉ.9.00ల10.30<br>దుర్ముహూర్తం ఉ.8.24ల9.12, రా.10.48ల11.36 | శ్రావణం **1**<br>బ.చవితి ఉ.6.56<br>బ.పంచమిరా.తె.5.29<br>అశ్విని రా.3.06<br>వ.రా.11.09ల12.42 | **8**<br>ద్వాదశి మ.1.28<br>పుష్యమి సా.4.35<br>వ.రా.తె.4.39ల | **15**<br>చవితి ఉ.7.10<br>స్వాతి మ.3.58<br>వ.రా.9.54ల11.37 | **22**<br>ఏకాదశి రా.7.08<br>శ్రవణం పూర్తి<br>వ.మ.12.13ల1.49 | **29**<br>తదియ సా.6.08<br>అశ్విని ఉ.10.51<br>వ.రా.8.03ల9.35 |
| WED బుధ<br>రాహు కాలం మ.12.00ల1.30<br>యమగండ కాలం ఉ.7.30ల9.00<br>దుర్ముహూర్తం ఉ.11.36ల12.24 | **2**<br>షష్ఠి రా.3.32<br>భరణి రా.1.58<br>వ.మ.12.15ల1.46 | **9**<br>త్రయోదశి ఉ.11.28<br>ఆశ్లేష మ.3.21<br>శే.వ.ఉ.6.10 | **16**<br>పంచమి ఉ.8.11<br>విశాఖ సా.5.45<br>వ.రా.10.11ల11.55 | **23**<br>ద్వాదశి రా.8.26<br>శ్రవణం ఉ.8.02<br>వ.మ.12.24ల2.07 | **30**<br>చవితి సా.4.18<br>భరణి ఉ.9.52<br>వ.రా.9.12ల10.43 |
| THU గురు<br>రాహు కాలం మ.1.30ల3.00<br>యమగండ కాలం ఉ.6.00ల7.30<br>దుర్ముహూర్తం ఉ.10.00ల10.48, మ.2.48ల3.36 | **3**<br>సప్తమి రా.1.24<br>కృత్తిక రా.12.37<br>వ.మ.1.18ల2.49 | **10**<br>చతుర్దశి ఉ.9.40<br>మఖ మ.2.22<br>వ.రా.2.52ల4.24<br>అ.రా.10.05ల11.39 | **17**<br>షష్ఠి ఉ.9.35<br>అనూరాధ రా.7.52<br>వ.రా.1.57ల3.43 | **24**<br>త్రయోదశి రా.9.19<br>ధనిష్ఠ ఉ.9.44<br>వ.సా.5.17ల6.58 | 18 జ్యేష్ఠాలక్ష్మీవ్రతం<br>22 సర్వేషాంఏకాదశి<br>25 అనంతవ్రతం<br>26 ఉమామహేశ్వరవ్రతం<br>27 మహాలయపక్షారంభం<br>28 హస్తకార్తె<br>29 సంకష్టహరచతుర్థి |
| FRI శుక్ర<br>రాహు కాలం ఉ.10.30ల12.00<br>యమగండ కాలం మ.3.00ల4.30<br>దుర్ముహూర్తం ఉ.8.24ల9.12, మ.12.24ల1.12 | **4**<br>అష్టమి రా.11.03<br>రోహిణి రా.11.03<br>వ.ఉ.7.44ల10.50<br>అ.రా.తె.4.11ల5.40 | **11** ●<br>అమావాస్య ఉ.8.06<br>పుబ్బ మ.1.46<br>వ.రా.8.55ల10.30 | **18**<br>సప్తమి ఉ.7.25<br>జ్యేష్ఠ రా.10.02<br>వర్జ్యంలేదు | **25**<br>చతుర్దశి రా.9.40<br>శతభిషం ఉ.10.55<br>వ.సా.5.35ల7.14 | |
| SAT శని<br>రాహు కాలం ఉ.9.00ల10.30<br>యమగండ కాలం మ.1.30ల3.00<br>దుర్ముహూర్తం ఉ.6.00ల7.36 | **5**<br>నవమి రా.8.37<br>మృగశిర రా.9.24<br>వ.రా.తె.5.12ల | భాద్రపదం **12**<br>శు.పాడ్యమి ఉ.7.16<br>ఉత్తర మ.1.36<br>వ.రా.10.06ల11.43 | **19**<br>అష్టమి మ.1.23<br>మూల రా.12.57<br>వ.రా.11.55ల12.57 | **26** ○<br>పూర్ణిమ రా.9.28<br>పూర్వాభాద్రఉ.11.35<br>వ.రా.9.16ల10.53 | |

| తేదీ | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|
| 1 | 6.02 | 6.30 |
| 5 | 6.03 | 6.27 |
| 10 | 6.04 | 6.23 |
| 15 | 6.05 | 6.19 |
| 20 | 6.05 | 6.14 |
| 25 | 6.06 | 6.10 |
| 30 | 6.06 | 6.06 |

**మీ కోసం...**

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
16
17
18
19
20
21
22
23
24
25
26
27
28
29
30

# అభినవ శంకర విజయం

(గత సంచిక తరువాయి)

విజయయాత్ర ముగించుకొని స్వామివారు కొల్హాపురినుండి శృంగేరికి చేరుకున్నారు. దేశంలో ధార్మిక వైభవానికి పునర్వికాసం కలిగించే లక్ష్యంతో మళ్ళీ ఖరనామ సంవత్సరంలో రెండవ విజయ యాత్రకు సంకల్పించారు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీస్వామివారు.

శృంగేరికి సమీపంలో 'కిగ్గా' అనే క్షేత్రానికి చేరుకున్నారు స్వామివారు. ఋష్యశృంగ మహా ముని తపస్సు చేసి, పరమేశ్వర సాక్షాత్కారం పొందిన పవిత్ర క్షేత్రం అది. అక్కడ లింగరూపంలో ఉన్న స్వామిని దర్శించి, భక్తితో "శ్రీమదృష్యశృంగేశ్వర స్తుతి" చేశారు జగద్గురువులు. ఆ స్తోత్రాన్ని ఐదు అందమైన కందాలలో అందించారు శ్రీ లలితాదిత్యకవి.

కష్ట సమూహాన్ని నిర్మూలించి, శిష్టుల అర్చన లందుకొనే పదపద్మాలు గలిగి, తన్ను ఆశ్రయించినవారికి అప్పుడె అజ్ఞానాన్ని తొలగించే స్వామిని భక్తితో కీర్తించారు. ప్రాణాయామాది ధ్యాన యోగ మార్గాలను అనుసరించే ఆధ్యాత్మిక సాధకులు తమ హృదయంలో జ్ఞాన దృష్టితో చూడగల శాంతస్వరూపుణ్ణి దర్శించారు స్వామివారు.

ఈ సందర్భంలో శ్రీ లలితాదిత్యకవి అనువాదం చేసిన మరో రెండు అందమైన కందాలను చూద్దాం.

**"శాంతామనస హంసుని కాంతారాసక్త ముని ని**
**కాయ స్తుత్యున్ శాంతాహంకృతివేద్యుని**
**కాంతార్థుని శృంగశివునిఁ గైవల్య కరున్.**
**వేదోత్తమాంగ గేయుని నాదోపాస్త్యాది సాధన**
**జ్ఞేయాత్మున్ ఖేదోన్మూలన దక్షుని**
**ఖేదోపాధ్యాదిరహితు వేడ్క నుతింతున్"**

అని ఋష్యశృంగేశ్వరుణ్ణి సంస్తుతించారు స్వామివారు. అక్కడినుంచి మైసూరు నగరానికి చేరుకున్నారు.

మైసూరు మహారాజు స్వామివారికి స్వాగతాంజలి ఘటించి,

**"వాతూలాహత తూలమో యనగ మత్పాపంబులే తూల మా**
**యాతిథ్యంబును స్వీకరించి, నియమ వ్యాస ప్రపూజాదులన్**
**చాతుర్మాస్యము నిందె చేయరె, యతిస్వామీ! కృతార్థుండ..."**

అని ప్రార్థించారు. "దౌర్భాగ్య తూల వాతూల" అయిన పరాత్పరిని నిరంతరమూ ఉపాసించే స్వామివారి దర్శనం లభించినవారి పాపాలన్నీ దూదిపింజలే అవుతాయన్న భావాన్ని మహారాజు నోట పలికించారు కవి.





మల్లాప్రగడ
శ్రీమన్నారాయణ మూర్తి

ఆ రాజు అభ్యర్థనను మన్నించి, స్వామివారు మైసూరులోనే చాతుర్మాస్య దీక్ష పాటించటానికి తమ ఆమోదం తెలియచేశారు.

ఈ సందర్భంలో

**"కాశీ కాంచుల బోలి ప్రకాశిలి,**
**సూరులకు నెలవు**
**గ సుర సభానీకాశతఁ బేరుంగనిన మ**
**హీశూరపుర మది విద్య కిరవై యుండెన్."**

అని మైసూరు నగర ప్రశస్తిని కీర్తించారు కవి.

మూడవ కృష్ణరాజు శ్రీకృష్ణ దేవరాయలు అనదగినవాడు. సంస్కృతిప్రియుడై, పండిత ప్రకాండులతో సంస్కృత పాఠశాలను నెలకొల్పిన సంస్కృత భాషాభిమాని ఆ రాజు.

అన్నివిధాలా ఆ రాజుకు తగిన వారసుడు జయచామరాజు. అతడు విద్వజ్జన విధేయుడై, ఆ నగరాన్ని పండిత నిలయంగా తీర్చి దిద్దాడు. అక్కడ తరచుగా పండిత సదస్సులు,

సాంఖ్య, యోగ, వేదాంత, వ్యాకరణ, మీమాంసాది శాస్త్ర చర్చలు జరుగుతూ ఉండేవి. అక్కడ శాస్త్ర విద్యా వికాసం లక్ష్యంగా స్వామివారు భాద్రపద మాసంలో "గణపతివాక్యార్థ సభ"లను ప్రారంభించారు. ఆ సభలో "గణపతి"ని ప్రతిష్ఠించారు స్వామివారు.

**"ఋగ్యజుస్సామంబు లేకాక్షరత నున్న**
**ప్రణవతుండంబున పరగు నెవడు,**
**వ్యాసు డర్థింపగా వ్రాసె నెవడు భార**
**తంబును స్వ రద ఘంటంబుఁబట్టి**


**నిధియట్లు నిజకుక్షి నిక్షేప మెవడుంచె**
**నరువదియు న్నాలు గైన కళల**
**వాగర్థ మూర్తులౌ పార్వతీ భర్గులు**
**బడసిన తొల్లింటి పంట యెవడు**
**నే మహాత్ము "కవిం కవీనా" మటంచు**
**శ్రుతులు "బ్రహ్మణాం బ్రహ్మణ**
**స్పతి"యటంచు నుతులు సేయు..."**

అని ఆ గణపతి వైభవాన్ని కీర్తించారు కవి.

అన్ని దిక్కుల నుంచి దిగ్గజాల వంటి పండితులు ఈ సభలలో పాల్గొని చర్చించటానికి సమధికోత్సాహంతో

స్వామి సన్నిధికి వచ్చారు. స్వామివారి అధ్యక్షతలో శాస్త్ర సభలు జరిగాయి. ఆ సభల్లో పాల్గొన్న పండితులు సభల తీరుతెన్నులను ప్రశంసించారు. శాస్త్ర పరిచయంలేని సామాన్యులు కూడ ఎన్నో విషయాలు తెలుసుకుని ఆనందించారు. అలా ఆ చాతుర్మాస్యం గడిచింది.






స్వామివారు మైసూరు నుంచి బయలుదేరుతుంటే, ఆ దేశపు రాజు స్వామివారికి వీడ్కోలు చెప్పలేక, వారిని ఆపటం సముచితం కాదని ఆపలేక, కన్నీళ్లతో తన భావాన్ని వెల్లడించాడు. అది గమనించి, స్వామివారు ఆ రాజును అనునయించి, బయలుదేరారు.

ఈ విజయయాత్రలో స్వామివారు నంజనగూడు చేరుకున్నారు. ఆ ఊరికి గరళపురి అని ప్రాచీన నామం. ఒకప్పుడు మాతృహత్యాపాతక ప్రక్షాళన ఆశించి పుణ్యక్షేత్ర సందర్శనం చేశాడు పరశురాముడు. ఒక ప్రాంతంలో ఒక చెట్టును ఛేదించగా అతడి గొడ్డలికి నెత్తురు అంటింది. శివలింగమూర్తిని కొట్టానని పశ్చాత్తాపంతో పరశురాముడు తనకు తానే శిరచ్ఛేదం చేసుకోబోయాడు. అతణ్ణి వారిస్తూ, పరమ శివుడు ప్రత్యక్షమయ్యాడు. చిరునవ్వుల సిరివెన్నెల కురిపిస్తూ,

'నువ్వు చేసిన గాయాన్ని నేను నెలవంకగా మలచుకుంటా'నని అభయమిచ్చి, అదృశ్యమయ్యాడు. అక్కడ లింగాకృతిలో వెలసిన పరమశివుణ్ణి స్వామివారు కొంతకాలం సేవించారు.

అప్పుడు స్వామివారి నోట వెలువడిన రచనలే ''శ్రీకాలాంతకాష్టకము'', ''శ్రీకంఠేశ స్తోత్రం''. ఈ రచనల సారాన్ని సందర్భోచితంగా తెలుగులో అందించారు శ్రీ లలితాదిత్యకవి.

**"మాలవనాలయ మాయా వారాశిగిలద్ఘటోద్భ**
**వా బలమాద్య ద్వారణ చర్మాంబరధర!**
**గౌరీపతి! కావుమయ్య! కాలాంతకుడా!"**
**ప్రాకృతులకైన సదృశి ద్యాకరుడైనట్టి**
**దక్షిణాభిముఖుండై వీకన్ జ్ఞానదదీక్షన్**
**శ్రీకంఠుడు బ్రోచుగాత! శ్రిత సుర తరువై"**

....ఇత్యాదిగా ప్రౌఢగంభీరంగా సాగిన అనువాదాలు అవి.

**"ఎవ్వని నేరకుంట జగమెల్ల వియ న్మరుదాదిరూపమై**
**నివ్వటిలున్ సదర్థమటు నేత్రయుగంబుల ముందు, నాత డే**
**జవ్వనిఁగూడి జాలిగొని సత్య సుఖాద్వయ తత్త్వ బోధచేఁ**
**జివ్వన నుద్ధరించు నను శ్రీగళు డాశ్రిత కల్పవృక్షమై"**

'ఆ స్వామి తత్త్వాన్ని గుర్తించలేనివారికి ఈ ప్రపంచం కేవలం పంచభూతాల సమ్మేళనంగా కనిపిస్తుంది' అన్నది వేదాంతానికి భూమికవంటి మాట.

దారుణమైన కుష్ఠ, అపస్మారాది వ్యాధులబారి నుండి జీవులకు రక్ష ఆ స్వామి సమర్చనం అన్నారు కవి.



పాపోపార్జితమై సమస్త జనతన్ బాధించు దుర్దాంత కు
ష్ఠాపస్మారముఖోపతాపమునుఁ ద్రోయంజాలు నెవ్వాని శ్రద్ధాపూర్వంబుగ నర్చఁ జేయ...''

ఇలా సాగిన ఈ పద్యాలు స్వామివారి కవితా సౌందర్య, ప్రౌఢిమలను ప్రతిబింబిస్తున్నాయి.

శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీస్వామివారు అక్కడి నుంచి తరలి, చామరాజపురి, యెడతొరె, హుణుసూరు, యరకలగూడుల మీదుగా తలకావేరీ క్షేత్రానికి చేరుకున్నారు.

(సశేషం)

# వేదాల్లో విజ్ఞానాంశాలు

పోలిశెట్టి బ్రదర్స్

(గత సంచిక తరువాయి)

సూర్యునికి నవగ్రహ కుటుంబం ఉన్నట్లే విశ్వంలోని ప్రతి నక్షత్రానికీ, ఒక గ్రహ కుటుంబం ఉండే అవకాశం ఉంది. సూర్య కుటుంబంలో భూగ్రహంపై ప్రకృతి, జీవరాశి ఉన్నట్లే "ప్రతి నక్షత్ర కుటుంబంలోనూ ఏదొక గ్రహంపై ప్రకృతి, జీవరాశీ ఉండవచ్చు." ఒక నక్షత్ర కుటుంబంలోని గ్రహాల్లో, ఆ నక్షత్రం యొక్క ఉష్ణోగ్రత సరిపడిన గ్రహంపై ప్రకృతీ జీవరాశులు పుడతాయనేది శాస్త్రీయ సత్యం! దీనిప్రకారం చూడగా ఇతర నక్షత్ర కుటుంబాల్లో వివిధ గ్రహాలపై వివిధ రకాల జీవరాశు లుండవచ్చునని ఆధునిక ఖగోళ శాస్త్రవేత్తలు కూడా భావిస్తున్నారు.

### పురాణాలు ఇస్తున్న సాక్ష్యాలు

ఇతర నక్షత్ర కుటుంబాల్లో ప్రకృతీ జీవరాశులున్నాయనే విషయాన్ని మన పురాణాలు బలపరుస్తున్నాయి. పురాణాల్లో వివిధ సందర్భాల్లో పేర్కొనబడిన వివిధ లోకాలూ, దేవతా జాతులూ మొదలైనవన్నీ ఇతర నక్షత్ర కుటుంబాలకు చెందినవే! పురాణ కాలంలో మంత్రయుక్తంగానూ, యంత్రయుక్తంగానూ కూడా భూగోళం నుండి ఇతర నక్షత్ర కుటుంబాలకు ప్రయాణాలు సాగిన దాఖలాలు కన్పిస్తున్నాయి. రానురాను ఈనాటికి మానవజాతి శక్తిహీనం కావడంతో 'చంద్రలోక ప్రయాణమే అతి గొప్ప ప్రయాణంగా' తలచి మురిసిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఇతర నక్షత్ర కుటుంబాల్లో వివిధ చోట్ల ప్రకృతి ఉన్నట్లుగా కూర్మపురాణం ద్వారా తెలుస్తోంది. ఆ విషయాన్ని పరిశీలిద్దాం.

### బ్రహ్మదేవుని గర్వభంగం కథ

భూగోళంపై జీవసృష్టికి తానే మూలమని, తాను ఏకైక సృష్టికర్తననీ బ్రహ్మదేవుడు గర్వించాడట ఒకసారి. ఆ విషయం తెలుసుకున్న శ్రీమహావిష్ణువు బ్రహ్మను తన కూడా తీసుకువెళ్లి, విశ్వంలో అనేకచోట్ల ఉన్న చాలా మంది బ్రహ్మల్ని చూపించాడట. తనవంటి బ్రహ్మలు విశ్వమంతటా అనేకచోట్ల ఉండడంతో ఈ బ్రహ్మగారి గర్వం అణగిపోయిందట. ఇదంతా పురాణ విషయం. అయితే ఇందులో చాలా అంతరార్థం ఉంది. బ్రహ్మదేవుడు అనగా ప్రకృతి అని ఇంతకుముందే మనం తెలుసుకున్నాం. విశ్వంలో అనేకచోట్ల బ్రహ్మలు ఉండడం అంటే, విశ్వమంతటా ఇతర నక్షత్ర కుటుంబాల్లో అనేకచోట్ల 'ప్రకృతి' ఉన్నదని తెలిసిన హైందవ ఋషీశ్వరులు ఆ విషయాన్ని 'బ్రహ్మదేవుని గర్వభంగం' కథగా కూర్మపురాణంలో గ్రంథస్థం చేశారు. అదీ అసలు సంగతి! (ప్రకృతి ఉన్నచోట జీవరాశి ఎలాగూ ఉద్భవించి తీరుతుంది. ఆ విషయం మన పురాణకాలం వారికీ తెలుసు.) (ఈ సందర్భంగా మరో విషయం కూడా తెలుసుకుందాం. భూగోళాన్ని 'మహేశ్వరునిగా' ఇంతకు ముందు చెప్పుకున్నాం కదా! భూమిపై ఉండే సర్వభూతాలకూ అనగా సకల జీవరాశికీ అధినాథుడు ఆయన. అందువల్లనే ఆయన్ని 'భూతనాథుడు' అని కూడా అంటారు. సర్వభూతాలూ నివసిస్తున్న గ్రహాన్ని ఈ కారణంగా 'మహేశ్వర గ్రహం' అనవచ్చు. మన భూమి ఒక మహేశ్వర గ్రహమే! ఇటువంటి మహేశ్వర గ్రహాలు, ఇతర నక్షత్ర కుటుంబాల్లో కూడా ఉండివుంటాయి. మహేశ్వరునకు 'రుద్రుడు' అనే పేరు కూడా ఉంది. విశ్వంలో అనేకమంది రుద్రులు ఉన్నట్లుగా పురాణాలు చెప్తున్నాయి. అంటే విశ్వంలో జీవరాశిగల గ్రహాలు ఇంకా అనేక ఉన్నట్లు చెప్తున్నాయన్నమాట. ఈ విషయాన్ని కూడా మనం శ్రద్ధగా గమనించాలి.)

ఇంతవరకూ పురాణపరంగా చర్చించుకున్నాం సరే! ఈసారి ఆధునిక శాస్త్రీయ అంశాల ద్వారా పరిశీలిద్దాం. ఒక గ్రహంపై ప్రకృతి, జీవరాశులు ఉద్భవించాలంటే దానికి తగినంత 'నక్షత్ర ఉష్ణోగ్రత' అందవలసి ఉంటుందని ఆధునిక సైన్సు చెప్తోంది. సూర్యుడనే నక్షత్రపు ఉష్ణోగ్రత ప్రస్తుతం మన భూమికి సరిపోయి ఉండడంతో, మన భూగోళంపై ప్రకృతి జీవరాశులు ఉద్భవించాయి. సూర్య కుటుంబంలోని గ్రహాల్లో ప్రస్తుతం ఒక్క భూగోళానికి మాత్రమే ఈ అవకాశం లభించింది.



ఆధునిక శాస్త్రవేత్తల భావన : సూర్యునికి ఒక గ్రహకుటుంబం ఉన్నట్లుగానే విశ్వంలోని మిగిలిన నక్షత్రాలకు కూడా గ్రహకుటుంబాలు ఉంటాయని ఆధునిక ఖగోళ శాస్త్రవేత్తల భావన. ఆ గ్రహ కుటుంబాల్లో ఆయా నక్షత్రాల ఉష్ణోగ్రతలు సరిపడిన గ్రహాలు 'ప్రకృతీ జీవరాశుల్ని' కలిగివుండవచ్చునని కూడా నేటి శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఇతర నక్షత్ర కుటుంబాల్లో ప్రకృతీ జీవరాశులున్నాయని చెప్తున్న పురాణ విషయాలకు, ఆధునిక శాస్త్రవేత్తల భావనలు అనుకూలంగానే ఉన్నాయి. ఈవిధంగా పురాణమూ, ఆధునిక సైన్సూ ఒకే దిశలో ఉన్నాయి. గమనించండి.

ఇతర నక్షత్ర కుటుంబాల్లో జీవరాశి ఉండవచ్చునని ఊహిస్తున్న ఆధునిక శాస్త్రవేత్తలు, ఆ విషయాన్ని నిర్ధారణ చేసుకునేందుకు కొన్ని చర్యల్ని చేపడుతున్నారు. ఆ చర్యల్లో భాగంగా అమెరికాలోని 'నాసా పరిశోధనా సంస్థ' 1972 మార్చి 3న 'పయొనీర్×10' అనే రోదశి నౌకను అంతరిక్షంలోకి ప్రయోగించింది.

పయొనీర్-10 విశేషాలు : మన సూర్యకుటుంబాన్ని దాటుకుని ఇతరేతర నక్షత్ర కుటుంబాల్లోకి అలా దూసుకుంటూ పోయేలా ఈ రోదశినౌకను ప్రయోగించారు. ఇతర నక్షత్ర కుటుంబాల్లో ఎక్కడైనా బుద్ధి జీవులుంటే, వారికి మన గురించి తెలిపేందుకు ఆ నౌకలో ఒక ఫలకాన్ని ఉంచారు. 'విశ్వంలో ఫలానాచోట ఉన్న భూగోళం నుంచి, ఫలానా రూపంలో ఉన్న మానవుల నుంచి ఆ రోదశి నౌక వచ్చినట్లుగా తెలియజేసే బొమ్మలతో, సంకేతాలతో నిండివుంది ఆ ఫలకం. (బ్రహ్మాండం విచ్చిన్నం కావడం, సూర్య కుటుంబం ఏర్పడి ఉన్న విధానం, భూగ్రహం నుండి ఆ రోదశినౌక వచ్చినట్లు తెలియజేయడం... మొదలైన విషయాలు బొమ్మల రూపంలో ఆ ఫలకంపై చిత్రించబడి ఉన్నాయి. ఫలకంపై ఒక ప్రక్కగా స్త్రీ పురుష నగ్నచిత్రాల్ని కూడా వేశారు.) ఇతర నక్షత్ర కుటుంబాల వారు ఎవరైనా 'విజ్ఞానవంతులయితే పయొనీర్-10ని దింపకోగలిగి, మన ఫలకాన్ని చూస్తారు. లేదా పయొనీర్-10 మాత్రం వారి దృష్టిలో పడితే, మనతో సంబంధాలను ఏర్పరచుకునేందుకు 'వారు' (అనగా అన్యలోకాల వారు) ఏవిధంగానైనా సరే తప్పక ప్రయత్నిస్తారని మన ఆశ!

◆◆◆

ఎంతైనా ఆధునిక విజ్ఞానం కంటే, పురాణ విజ్ఞానం మెరుగైనదని చెప్పవచ్చు. ఎందువల్లనంటే ఆధునిక విజ్ఞానం ఒక విధంగా సుఖాలను అందిస్తూనే, మరో విధంగా కాలుష్యం వైపూ, వినాశనం వైపూ లాక్కుపోతోంది. పురాణ విజ్ఞానం మాత్రం చాలావరకు అభివృద్ధి పథం వైపే సాగేది. నాటి సైన్సును నేటి సైన్సుతో పోల్చి చూస్తూ కొన్ని యథార్థాలను తెలుసుకునేందుకు ముందు పేజీల్లోకి వెడదాం.

## నాటి సైన్సు - నేటి సైన్సు


చివరిగా "నాటి సైన్సు - నేటి సైన్సు" అనే అంశాన్ని విశ్లేషించి చూద్దాం. సైన్సును కేవలం ఆధునిక కాలానికి చెందిన అంశంగా చాలామంది భావిస్తుంటారు. అయితే ఇంతవరకూ చర్చించబడిన విషయాలను చదివిన తర్వాత, ఆ భావం పొరబాటని వారంతా గ్రహించే ఉంటారు. కొన్ని విషయాల్లో ఇప్పటికంటే హెచ్చు పరిజ్ఞానం మన పూర్వీకుల్లో కన్పిస్తుంది.

సైన్సు అనగా 'విజ్ఞానం' అని వ్యవహారిక భావన. ఈ విజ్ఞానం రెండు దారుల్లో పయనించగలదు. 1. సంక్షేమం వైపు, 2. వినాశనం వైపు.

పూర్వకాలపు విజ్ఞానం చాలావరకూ సంక్షేమం వైపు కొనసాగేది. మన ఆధునిక విజ్ఞానం మాత్రం హెచ్చు శాతం వినాశనం వైపునకే మొగ్గు చూపుతోంది. ఇది చాలా దురదృష్టకర పరిణామం. సైన్సు అభివృద్ధి పేరుతో మానవుని సంక్షేమం కోసం నేడు చేపడుతున్న చాలా కార్యక్రమాల వెనుక వినాశనం, కాలుష్యం ఉంటున్నాయి. ఇది అక్షర సత్యం. నేటి మానవుడికి తక్షణ సుఖాల ఆరాటమే తప్ప, అనంతరం వచ్చే కష్టనష్టాల సంగతి అక్కర్లేదు. ఉదాహరణకి చూడండి. (సశేషం)



# మీ రాశి




**మేషం** (అశ్వని 4 పాదాలు, భరణి 4 పాదాలు, కృత్తిక 1వ పాదం)

నూతన వస్తు, వస్త్ర, వాహన, ఆభరణ, లాభాలను పొందుతారు. ఆకస్మిక ధనలాభ యోగ ముంటుంది. శుభవార్తలు వింటారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తి అవుతుంది. నూతన కార్యాలకు చక్కని రూపకల్పన చేస్తారు. ఆకస్మిక ధనలాభముంటుంది. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు.




**వృషభం** (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి 4 పాదాలు, మృగశిర 1,2 పాదాలు)

కుటుంబ విషయాలపై అనాసక్తితో ఉంటారు. గృహంలో మార్పులు జరిగే అవకాశాలున్నాయి. తలచిన కార్యాలు ఆలస్యంగా నెరవేరతాయి. కొన్నికార్యాలు విధిగా రేపటికి వాయిదా వేసుకుంటారు. స్త్రీలతో జాగ్రత్తగా నుండుట మంచిది. బంధు, మిత్రులతో విరోధమేర్పడ కుండా జాగ్రత్త పడుట మంచిది. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటారు. స్వల్ప అనా రోగ్యబాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసికాందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేక పోతారు.




**మిథునం**(మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర 4 పాదాలు, పునర్వసు 1,2,3 పాదాలు)

ఒక ముఖ్యమైన సమాచారాన్ని అందుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగ ముంటుంది. ప్రయత్నకార్యాల్లో విజయం సాధిస్తారు. బందు, మిత్రులతో కలుస్తారు. క్రీడాకారులు, రాజకీయరంగాల్లో వారు ఉత్సాహంగా ఉంటారు. స్త్రీలు సంతోషంగా కాలక్షేపం చేస్తాం. తోటివారితో విరోధ మేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలున్నాయి. వృథా ప్రయాణాలెక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో వుంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం. నూతన కార్యాలు ప్రారంభించరాదు.




**కర్కాటకం** (పునర్వసు 4వ పాదం, పుష్యమి 4 పాదాలు, ఆశ్లేష 4 పాదాలు)

తలచిన కార్యాలన్నియు విజయ వంతంగా పూర్తి చేసుకోగలుగుతారు. బంధు, మిత్రుల మర్యాద మన్ననలను పొందుతారు. అనారోగ్యబాధలుండవు. సహ ఉద్యోగులకు సహకరించే అవకాశం లభిస్తుంది. మీ ఆలోచనలు ప్రణాళికా బద్ధంగా ఉంటాయి. అనుకూల పరిస్థితులేర్పడతాయి. మానసి కాందోళనతో కాలం గడుస్తుంది. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించక తప్పదు. ప్రయత్నకార్యాలు ఆలస్యంగా సఫలమవు తాయి. చెడుపనులకు దూరంగా నుండుట మంచిది.



**సింహం** (మఖ 4 పాదాలు, పుబ్బ 4 పాదాలు, ఉత్తర 1వ పాదం)


సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. కుటుంబంలో సుఖసంతోషాలు అనుభవిస్తారు. నూతన వస్తు, ఆభరణాలను పొందు తారు. ప్రయత్నకార్యాలన్నింటిలో విజయం సాధిస్తారు. శుభవార్తలు వింటారు. ధైర్యసాహసాలు ప్రదర్శిస్తారు. ఆకస్మిక ధనలాభయోగముంటుంది. ప్రయత్నం మేరకు స్వల్పలాభముం టుంది. వృథా ప్రయాణాలెక్కువ చేస్తారు. వ్యాపార రంగంలో లాభాయింటాయి. ఋణ ప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.



**కన్య** (ఉత్తర 2,3,4 పాదాలు, హస్త 4 పాదాలు, చిత్త 1,2 పాదాలు)


స్త్రీల మూలకంగా లాభాలుంటాయి. ప్రయత్నకార్యాలన్నింటిలో విజయం పొందు తారు. శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభ ముంటుంది. కుటుంబం అంతా సౌఖ్యంగా ఉంటారు. అత్యంత సన్నిహితులను కలుస్తారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణాల్లో వ్యయ ప్రయాసలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టమేర్పడ కుండా జాగ్రత్త వహించుట మంచిది. అనారోగ్య బాధలు తొలగుటకు డబ్బు ఎక్కువ ఖర్చుచేస్తారు. తీర్థయాత్రకు

ప్రయత్నిస్తారు. దైవదర్శనం ఉంటుంది. స్త్రీలు మనోల్లాసాన్ని పొందుతారు. ఆకస్మిక ధనలాభమున్నుంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు.




**తుల** (చిత్త 3,4 పాదాలు, స్వాతి 4 పాదాలు, విశాఖ 1,2,3 పాదాలు)

బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో, ఋణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యముంటుంది. శతృబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆకస్మిక ధనలాభముంది. రాజకీయ రంగంలోనివారికి, క్రీడా కారులకు అద్భుతమైన అవకాశాలు లభించును. అన్నింటా విజ యాన్నే సాధిస్తారు. బంధు, మిత్రులు కలుస్తారు. శుభవార్తలు వింటారు. వృత్తి, ఉద్యోగ రంగాల్లోని వారికి అభివృద్ధి ఉం టుంది. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.



**వృశ్చికం** (విశాఖ 4వ పాదం, అనూరాధ 4 పాదాలు, జ్యేష్ఠ 4 పాదాలు)

చంచలం అధికమవుతుంది. గృహంలో మార్పులు కోరుకుంటారు. స్వల్ప అనారోగ్య కారణంతో నిరుత్సాహంగా ఉంటారు. స్త్రీలతో తగాదాలేర్పడే అవకాశాలుంటాయి. ప్రయత్న కార్యాలు ఫలిస్తాయి. కొన్ని పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. ప్రయాణాలుంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా నుండుట మంచిది. చేసేపనులలో ఇబ్బందులుంటాయి. క్రొత్త పనులను ప్రారంభించుట మంచిదికాదు. గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు.



**ధనుస్సు** (మూల 4 పాదాలు, పూర్వాషాఢ 4 పాదాలు, ఉత్తరాషాఢ 1వ పాదం)

స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా నుండుట మంచిది. ఒక అద్భుత అవకా శాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయ మేర్పడుతుంది. ప్రయాణాలవల్ల లాభాన్ని పొందుతారు. తలచిన కార్యాలకు ఆటంకాలెదురవుతాయి. నూతనకార్యాలు వాయిదా వేసుకోక తప్పదు. ఆకస్మిక ధనలాభముంటుంది. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కీర్తి, ప్రతిష్ఠలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ఇతరు లకు ఉపకారం చేయుటకు వెనుకాడరు. ఋణబాధలు తొలగిపోతాయి. శత్రుబాధలుండవు.




**మకరం** (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం 4 పాదాలు, ధనిష్ఠ 1,2 పాదాలు)

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా వుండును. ఆరోగ్యం గూర్చి శ్రద్ధ వహించాలి. ఆర్థిక ఇబ్బంది లతో సతమతమవుతారు. నూతనకార్యాలు ప్రారంభించకుండా నుండుట మంచిది. ఆత్మీయుల సహాయసహకారాలకై సమయం వెచ్చించాల్సి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరతాయి. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నుంటారు. ఇతరులకు ఉపక రించు పనులు చేపడతారు. గౌరవమర్యాదలు లభిస్తాయి. శు భవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభయోగముంటుంది.



**కుంభం** (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం 4 పాదాలు, పూర్వాభాద్ర 3 పాదాలు)

ఆర్థిక ఇబ్బందులుండవు. నూతన వస్తు, ఆభరణాలను ఖరీదు చేస్తారు. స్నేహితు లను కలుస్తారు. ఇతరులకు మంచి సల హాలు, సూచనలిస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ధైర్యసాహసాలతో కొన్ని పనులు పూర్తిచేస్తారు. శుభవార్తలు వింటారు. కోపాన్ని అదుపులో నుంచుకొనుట మంచిది. మానసికాందోళనను తొలగించుటకు దైవధ్యానం అవసరం. శారీరిక అనా రోగ్యంతో బాధపడతారు. కుటుంబ విషయాలు సంతృప్తికరంగా నుండవు. వృథా ప్రయాణాలెక్కువవుతాయి. ధనవ్యయం తప్పదు. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. నూతన కార్యా లకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు.



**మీనం** (పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 4 పాదాలు, రేవతి 4 పాదాలు)

బంధు, మిత్రులతో మనస్పర్థలు రాకుండా జాగ్రత్త వహించుట మంచిది. అనుకోకుండా డబ్బుచేజారే అవకాశాలు న్నాయి. ఆరోగ్య విషయంలో మిక్కిలి శ్రద్ధ అవసరం. శారీరక శ్రమతో పాటు, మానసికాందోళన తప్పదు. చిన్న విషయాలకై ఎక్కువ శ్రమిస్తారు. బంధు, మిత్ర విరోధ మేర్పడకుండా జాగ్రత్త వహించుట మంచిది. మానసి కాందోళన అధికమగును. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతన కార్యాలకు ప్రణాళికలు వేస్తారు. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి.

**- గౌరీభట్ల రామకృష్ణ శర్మ**

## పదసంపద-259

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | 3 | ✡ | 4 | 5 | | 6 |
| | ✡ | 7 | | ✡ | 8 | | ✡ | |
| 9 | 10 | ✡ | 11 | 12 | | ✡ | 13 | |
| 14 | | 15 | ✡ | | ✡ | 16 | | |
| ✡ | 17 | | | ✡ | 18 | | | ✡ |
| 19 | | | ✡ | 20 | ✡ | 21 | | 22 |
| 23 | | ✡ | 24 | | 25 | ✡ | 26 | |
| | ✡ | 27 | | | | 28 | ✡ | |
| ✡ | 29 | | | ✡ | 30 | | | ✡ |

పదసంపన్నులు

పేరు ____________________

విలాసం ____________________

____________________

పిన్ __________ ఫోన్ __________

పద సంపద సమాధానాలను ఈ నెల 15 తేదీలోగా మా చిరునామాకు పంపాలి.

**దర్శనమ్** ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇం.నెం. 29-105/4/1, న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
మీ అభిప్రాయాలను baludarshanam@gmail.comకు పంపగలరు.

### పదసంపద-258 సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 తు | 2 కా | 3 రా | ము | ✡ | 4 ఉ | 5 ప | 6 న | 7 ది |
| 8 హి | 9 మ | జ | ✡ | 10 శం | ✡ | 11 ది | వ | న |
| 12 నా | న | ✡ | 13 శో | క | ము | ✡ | 14 క | చ |
| ద్రి | ✡ | 15 స | ✡ | రా | ✡ | 16 క్షీ | ✡ | ర్య |
| ✡ | 17 భ | ర | న | భ | 18 భ | ర | వ | ✡ |
| 19 ము | ర | ళి | ✡ | 20 ర | వ | ము | ✡ | 21 అ |
| 22 న | త | ✡ | 23 క | ణ | ము | ✡ | 24 నా | భి |
| 25 స | మా | 26 న | ✡ | ము | ✡ | 27 క | ర | నే |
| 28 శా | త | క | ర్ణి | ✡ | 29 ధ | న | దా | త్రి |

### ఆగస్టు నెల విజేతలు

**కాశీభట్ట మంజులాదత్తా**
ఆదోని

**కీసర కృష్ణప్రియ**
మిల్టన్, కెనడా

**గుళ్లపల్లి ఉదయ కుమార్**
సత్యనారాయణపురం, విజయవాడ

**భండారు శ్రీనివాసరావు**
ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్

**గుడి చంద్రశేఖర్**
పెద్దశంకరంపేట్, మెదక్ జిల్లా

**రంగి సత్యనారాయణ**
చైతన్యపురి, హైదరాబాద్

# ఆధారాలు

### అడ్డం

1. రెండు స్వప్నాలతో బాధను వ్యక్తీకరించడం (4)
4. హరిదాసులు చెప్పేది (4)
7. ప్రాణం లేని దేహం (2)
8. ఉప్పులో కొంత, చిన్న (2)
9. ఉర్దూలో కోర్టు కేసు (2)
11. గానము చేయబడునది (3)
13. మోపు, సమూహం (2)
14. అటునిటు - క - లతో కంటివ్యాధి (3)
16. అమ్మ చేతివీణ (3)
17. దున్ననిది, చెడినది, అఖిలముకానిది (3)
18. తదుపరి (3)
19. కర్ణరథ సారథి (3)
21. అట్నుంచి వస్తున్న జమున (3)
23. చరణం, నిప్పును తాకితే (2)
24. రాక్షసా చెదిరిపోయావా! (3)
26. వాలిపోవు అట్నుంచి (2)
27. ఏఐకి తెలుగు (5)
29 మూడవ (3)
30. జ్యోతిషంలో సూర్యుడు భరణి నక్షత్రం మూడో పాదం నుండి రోహిణి నక్షత్రం మొదటి పాదం దాటే వరకు సంచరించే కాలం (3)

### నిలువు

1. చివరివరకు (4)
2. కొరడా (2)
3. లవంగంతో బాలమురళీకృష్ణ గారు సృష్టించిన ఒక రాగం (3)
4. కలము కాదు పాలము దున్నేది (3)
5. తలకిందులుగా బియ్యం వచ్చే పంట (2)
6. తలకిందులుగా చెప్పే చిన్న కథ (4)
10. అమృతం తేవడానికి వెళ్తున్న గరుత్మంతునికి ఒక చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ కనపడిన అంగుష్ఠమాత్ర ఋషులు (5)
12. పాడి కానిది (2)
13. తాబేళ్లు (5)
15. ఉన్నాడు మరోలా (3)
16. యుద్ధ (3)
19. రకారం, వకారం తర్వాతది (3)
20. రామతో ముగిసే విశ్రాంతి (3)
22. పచ్చకర్పూరం, పునుగుతైలం, లాగే ఇదొక సుగంధ ద్రవ్యం (3)
24. రాజవంశాలు కలజాతి (3)
25. సమీర సుతుడు, హనుమ (3)
27. కృతిని పిలుద్దామా! (2)
28. భరించేవాడు భర్త మరి ధరించేవాడు ..?(2)

**పద సంపాదకులు : ఎం. దత్తాత్రేయశర్మ**

Edited Printed, Published and Owned by Marumamula Rukmini, Printed at Capital Graphics, 118 Chenoy Trade Centre, Parklane, Secunderabad-500003, Published at 601, Chenoy Trade Centre, Parklane, Secunderabad-500003, Editor: Marumamula Rukmini.






సిద్ధాంత,జ్యోతిష
విద్వత్సమ్మేళనం
రాబోయె





# తెలంగాణ విద్వత్సభ దశాబ్ది మహోత్సవాల్లో గ్రంథావిష్కరణలు





"విద్వత్సభ సంహిత.. దశాబ్ది దీపిక " దశాబ్ది విశిష్ట సంచిక ఆవిష్కరణ




ఉపద్రష్ట సూర్యనారాయణ మూర్తి గారి రచన "సర్వతోభద్ర చక్రం " గ్రంథావిష్కరణ




వి.వి.రమణశర్మ సిద్ధాంతి రచన "మనోన్మన:" గ్రంథావిష్కరణ



డా.శంకరమంచి రామకృష్ణ శాస్త్రిగారి రచన "సూర్యసిద్ధాంతం " గ్రంథావిష్కరణ




శ్రీ మదనానంద ధార్మిక సేవా పరిషత్తు వారి ప్రచురణ "త్రిభాషా యజుర్వేద సంధ్యావందనం " గ్రంథావిష్కరణ




దశాబ్ది మహోత్సవాలు
వేద,ధర్మ ఆగమ, సిద్ధాంత, జ్యోతిష శాస్త్ర
వరిష్ఠ విద్వన్మూర్తులకు విశిష్ట సేవా పురస్కారంతో సత్కారం


దశాబ్ది మహోత్సవాలు
వేద,ధర్మ ఆగమ, సిద్ధాంత, జ్యోతిష శాస్త్ర
వరిష్ఠ విద్వన్మూర్తులకు విశిష్ట సేవా పురస్కారంతో సత్కారం
దశాబ్ది మహోత్సవాలు




దశాబ్ది మహోత్సవాలు



తెలంగాణ విద్వత్సభ దశాబ్ది మహోత్సవాల్లో గేయవాల్మీకి రుక్మాభట్ల నరసింహస్వామివారికి జీవన సాఫల్య పురస్కారం, ద్వాదశ విద్వన్మూర్తులకు విశిష్టసేవా ప్రతిభా పురస్కారాలతో సత్కారం






తెలంగాణ విద్వత్సభ
దశాబ్ది మహోత్సవాలు


తెలంగాణ విద్వత్సభ
దశాబ్ది మహోత్సవాలు

RNI Regd No. APTEL/2005/16209
Date of Publication : 25th of Every Month
Date of Posting : 28th & 29th of Every Month

DARSHANAM
SEPTEMBER - 2026

Postal Regd.No. HQ/SD/508/2025-2027
WPP NO:PMG/TS/HQR/SC-01/WPP/2025-2027
Licensed to Post Without Prepayment
Posting at B.P.C - IV Patrika Channel,Nampally,Hyderabad-01




PM Hoist Double Cage, Hyderabad




PM Hoist with 12mts Horizontal rebar carrier, Vijayawada



Curved Hoist Bangladesh



Multi Functional Hoist, Nagpur

# CMAC

*Mechanisation & Automation in Construction*

ISO 9001:2015 CERTIFIED COMPANY
AND
CE CERTIFIED COMPANY

## Equipments & Solutions for Infrastructure fraternity. Residential, Commercial Infrastructure, Power, Steel, Cement & Industrial Infra


Innovation with safety & Sustainability
Export them as Made in India



MFH - CMAC Rambo with Rebar Carrier, Delhi



Chimney SRP, Mumbai




Pre Cast Panel Movement SRP, Hyd.



Anji Khad Cable Stayed Bridge Project, Dist.: Reasi, Jammu




PMH at Pump House, Kaleshwaram



Bridge Special SRP at Durgam Cheruvu, Cable Stayed Bridge, Hyd.

**ConMechAuto Consultants India Pvt Ltd.,**
**Head Office :** # 1-3-183/40/19, 2nd Floor, SBI Colony, Gandhi Nagar, Hyderabad - 500 080, India.
Tel. No.: + 91- 40 - 2754 1464

**Factories :**
Phase 2, Phase 5, IDA Cherlapally, Hyderabad - 500 051

For Further Details:
**CONTACT : 9393 111 464**
**Email : sales@cmac.co.in**
**www.cmac.co.in**

*If Undedelivered please return to:*
**DARSHANAM Devotional Magazine, Srirama Siddhanthi Bhavanam, H.No.29-105/4/1 Rythu Bazar Road, New Vidyanagar Colony, Neredmet, Secunderabad, 500056**
**Mobile 7013093123, 9441015469** *e mail: darshanameditordesk@gmail.com*